మేనమామ
జగన్ చెంత..
పేద పిల్లల
చదువులకు
ఉండదు చింత
ఫ్యాన్ గుర్తుకే
మన ఓటు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

మేనమామ
జగన్ చెంత..
పేద పిల్లల
చదువులకు
ఉండదు చింత
ఫ్యాన్ గుర్తుకే
మన ఓటు

విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00


## వాలంటీర్లు

దేశంలోనే తొలిసారిగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి పాలన సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన చరిత్ర జగనన్నది.

## గ్రామ, వార్డు సచివాలయాలు

15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఊరిలో సగటున రెండు వేల జనాభాకు 10 ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించి, పాలనను వికేంద్రీకరించిన ఘన చరిత్ర జగనన్న సొంతం.

## విద్య

నాడు–నేడుతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం లిఖించి, 38వేలకుపైగా పాఠశాలలను ఆధునికీకరించి, పేద పిల్లలకు ఇంగ్లీషు చదువులు అందించి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐబీ సిలబస్‌ను వారికి చేరువ చేసి, డిజిటల్ విద్యకు బాటలు పరచి, కార్పొరేట్లకు దీటుగా పేద విద్యార్థులకు యూనిఫాం మొదలు పుస్తకాల వరకు విద్యాకానుక ద్వారా అందించిన దార్శనికుడు జగనన్న.

## వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రులను, మెడికల్ కాలేజీలను తీర్చిదిద్ది 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంతో ఇంటింటికీ వైద్యాన్ని చేరువ చేసిన సంస్కరణ శీలి జగనన్న.

## నేరుగా నగదు బదిలీ (డీబీటీ)

దేశానికే దిక్సూచిగా అయిదేళ్ల కాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా రూ.2.74 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర జగనన్నది.

## పింఛన్లు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 66.34 లక్షలకుపైగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి, వాలంటీర్ల ద్వారా పింఛను అందించిన ఆదర్శ చరిత్ర జగనన్నది.

## సామాజిక న్యాయం

కేబినెట్‌లోనూ, పార్టీ పదవుల్లోనూ, అసెంబ్లీ పార్లమెంటు సీట్లలోనూ సగానికిపైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన సామ్యవాది జగన్.

## మహిళా సాధికారత

కోటి మందికిపైగా మహిళలకు ఆసరాగా, చేయూతగా-t కాపు నేస్తం, ఈబీసీ నేస్తంగా మారి, అమ్మ ఒడి పట్టి వారి వికాస అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పురోగమనవాది జగనన్న.

## ఇళ్ల స్థలాలు

ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరుతో ఇచ్చి, వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించి వారి సొంతింటి కల నెరవేర్చిన మానవీయ మూర్తి మన జగనన్న.


## పోర్టులు/ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యానంతరం మరెవరూ చేయలేని స్థాయిలో ఏకంగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా నిలిచిన చరిత్ర జగనన్నది.

## 17 మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చాక ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తూ... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబాటు చాటిన ఆధునిక చరకుడు మన జగనన్న.

# జగన్...
# సంస్కరణల
# సునామీ!



ADVT ISSUED BY YSR CONGRESS PARTY

సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

## మన జగనన్నను గెలిపించుకుందాం...



# ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

No.1712/Elec. A/A2/2024-76

12-5pg-I-2exHMNWJQE.qxd:12-5pg-I-2exHMNWJQE.qxd 01/01/01 8:06 AM Page 1





శనివారం కైకలూరు లో జరిగిన ఎన్నికల ప్రచారభేరీలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

## పథకాలన్నీ కొనసాగాలంటే
# ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి
## కొల్లేరు సమస్య పరిష్కరిస్తా
### కైకలూరు ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్

**కైకలూరు, మే11, ప్రభాతవార్త:** కొల్లేరు సమస్య తీరాలన్నా,పరిష్కారం కావాలన్నా మీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలని,చెప్పిన మాట ప్రకారం జయమంగళ వెంకట రమణను ఎమ్మెల్సీగా చేశానని, కొల్లేరు రీసర్వే జరుగుతుందని రిపోర్టు పూర్తికాగానే అదనపు భూమిని పంచుతామని,అది మీ బిడ్డ జగన్ చేతుల మీదగా పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం తాలూకా సెంటర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారభేరిలో సిఎం జగన్ ప్రసంగిస్తూ కైకలూరు సిద్ధమా ఇంతటి ఎండను ఏమాత్రం కాకుండా లెక్క చేయకుండా ఎండ తీక్షణంగా ఉందని,అయినా కూడా చక్కటి చిరునవ్వు కనిపిస్తుందన్నారు.మీ అందరి ప్రేమాభిమానాలు అప్యాయతలు నడుమ ఇక్కడికి వచ్చిన నా ప్రతి అక్క,చెల్లి. అవ్వా, తాత, సోదరుడు,స్నేహితుడులకు జగన్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేశారు.చంద్రబాబు ప్రలోభాలకు గురికావద్దని మళ్లీ మోసపోవద్దని కైకలూరు ఓటర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కైకలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేవ ంపథకాలు కొనసాగాలన్నా ఇంటింటా అభివృద్ధి జరగాలన్నా మీ బిడ్డ జగన్‌ను మళ్లీ అశీర్వదించాలని జగన్ కోరారు. మరో 36 గంటలలో జరగనున్న కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోయే ఎన్నికలు కేవలం ఎమ్మెల్యే,ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు రాబోయే 5 ఏళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటేస్తె పథకాలు అన్ని కొనసాగింపు అవుతాయన్నారు.

అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్ని ముగింపేనని తెలియపరిచారు. మళ్లీ మోసపోవడం ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని అయన మ్యానిపోస్టులకు అర్ధం. పొరపాటున చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే అని పేర్కొన్నారు. దేవుడు దయతో మీ అందరి చల్లని దీవెనెలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడు చూడని మార్పులు తీసుకు వచ్చానని, వైఎస్సార్సీ తరుపున ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ ప్రజలను కోరుతూ ప్రసంగం ముగించారు. ప్రధమంగా హెలిప్యాడ్ ప్రాంఘణం నందు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్ధి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణ, కోటగిరి శ్రీధర్, పోసిన చెంచు రామారావులు ఘనస్వాగతం పలికారు.

# మీ తీర్పుకు 'సిద్ధం'

>> జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి జగన్ రాక ముందు గీత ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2009లో పిఠాపురం ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేని చేశారన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని వంగా గీత పిఠాపురంలో పుట్టలేదని పిఠాపురం వాస్తవ వివరాలు కాదని ప్రచారాలు చేస్తున్నార న్నారు. అదృష్టవశాత్తు 2009లో నియోజకవర్గాల విభజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న దొంతమూరు గ్రామం పిఠాపురం నియోజకవర్గానికి వచ్చిందని అప్పటివరకు వర్మ కూడా స్థానికేతరులే అన్నారు. పిఠాపురం నియోజకవర్గం ఐటిఐ, హోటల్ మేనేజ్మెంట్, పాలిటెక్నికల్, ప్రభుత్వ కళాశాలలు తెచ్చింది ఒక వంగా గీత మాత్రమే అన్నారు. పిఠాపురం అంటే వంగా గీతా , వంగా గీత అంటే పిఠాపురమని పిఠాపురం ప్రజలకు తనకి ఉన్న బంధాన్ని ఏ ఒక్కరూ తెంచలేరన్నారు. ఒక్కసారి పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిపించాలని, గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెంగిచాచి అడుగు తున్న అని గీత ప్రజలను అభ్యర్థించారు. అనంతరం సభా వేదికపైనున్న ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, పిఠాపురం నుండి గీతమ్మను గెలిపించడానికి పిఠాపురం ప్రజలు సిద్ధమా అన్నారు. జగన్‌కు ఓటుస్తే పథకాలన్నీ కొనసాగిస్తారని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమం అందించడం జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడికి, కూటమికి ఓటేస్తే ప్రభుత్వం అందిసు_న్న పథకాలు అన్నీ ముగించేందుకేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా ఏ విధమైన సంక్షేమ పథకాలను అభివృద్ధి పాలనను అందించామని ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా వివిధ పథకాల కోసం సంక్షేమ నిధులు విడుదల చేసేందుకు 130 సార్లు బటన్ నొక్కి లబ్ధిదారులకు చేయూతనిచ్చామన్నారు. అంతేకాకుండా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలో భాగంగా నేరుగా వారికి అందాల్సిన సంక్షేమాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. అలాగే వైసిపి పాలన రాకముందు రాష్ట్రంలో కేవలం 4లక్షల ఉద్యోగాలు ఉంటే ప్రభుత్వం వచ్చాక 2లక్షల 31,000 ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్సీ పాలనలో నాడునేడుతో ప్రభుత్వ పాఠశాల రూపకల్పన, ఆంగ్ల మాధ్యమంలో విద్యా విధానం, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లను ఇచ్చి కొత్త విద్యా విధానానికి నాంది పలికిందన్నారు. అవ్వ తాతలున్న ప్రతీ ఇంటికి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేసి వారి సంక్షేమాన్ని కోరుకున్నామన్నారు. అలాగే రైతులకు అండగా రైతు భరోసా,పంట రుణం, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ఆర్బికే వ్యవస్థల ఏర్పాటు చేసి విశ్వసనీయత పాలనందించిందన్నారు. ఇక పిఠాపురం నియోజకవర్గం కోసం మాట్లాడాల్సి వస్తే దత్తపుత్రుడు పవన్‌కు పిఠాపరం ప్రజలు ఎందుకు ఓటు వేయకూడదంటే ఒక వ్యక్తి హత్య కేసులో నిందితుడైనప్పుడు ఆ నేరానికి సంబంధించి ఆయుధాన్ని అందించిన వాడు కూడా నేరస్తుడు అవుతాడని, 2014లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడుతో చేయి కలపడంతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబుతో పాటు ఆ నేరంలో భాగం పవన్ కల్యాణ్‌కు ఉంటుందన్నారు. ఈసారి మళ్లీ మోసగించడానికి కూటమిగా ఏర్పడి చంద్రబాబుతో చేయి కలిపిన పవన్ కల్యాణ్‌కు ఖచ్చితంగా ఓటు వేయకూడదన్నారు. ఒకసారి మోసం చేశారని తెలిసి కూడా దత్తపుత్రుని ఎమ్మెల్యేగా చేస్తే ఎవరికి మేలు జరుగుతుందే అనేది ఆలోచించుకోవాలన్నారు. పిఠాపురంలో ఉండగా జలుబు చేస్తే వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే దత్తపుత్రుడు పిఠాపురం ప్రజలకు అవసరమా అన్నారు. గాజువాక, భీమవరంలు అయిపోయాయని ఇప్పుడు పిఠాపురంలో పోటీ చేసి ఎమ్మెల్యే అవ్వాలని ప్రయత్నిసు_న్నారని అటువంటి వ్యక్తులకు ఓటు వేస్తే న్యాయం జరుగుతుందా అని జగన్ ప్రజలను అడిగారు. పిఠాపురం నియోజకవర్గానికి అండగా నిలబడతానని, మరింత అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తానని తల్లి గీతమ్మను గెలిపించి ఆశీర్వదించాలన్నారు. గీతమ్మను గెలిపిస్తే అందరి మంచి కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి పదవినిచ్చి పిఠాపురం నియోజకవర్గానికి మరింత మంచి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు లోనై మోసపోకూడదని ఇంటింటికి వాలంటీర్లు రావాలన్న, అవ్వ తాతలకు పెన్షన్లు అందాలన్నా, పేదవాడు సంక్షేమం పొందాలన్నా 175కి 175 ఎమ్మెల్యేలను 25 ఎంపిలకు 25 గెలిపించాలని బహిరంగ సభలో జగన్ ప్రజలను కోరారు. సభలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలింగ్‌కు గట్టి భద్రత

>> **ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ**

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9వ తేదీన పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయన్నారు.

# పోలవరానికి నిధులు

>> హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు పరిశ్రమ కూడా నిర్మిస్తామని హామి ఇచ్చారు. దీంతో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. దేశంలో ఉండే పేదవారికి గుర్తించి పేద మహిళ అకౌంట్‌లో లక్ష రూపాయలు జమచేస్తామని హామి ఇచ్చారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల వేతనాలు రెట్టింపు చేసి ఉపాధి హామి ద్వారా కూలీలకు రూ 4 వందలు ఇస్తామన్నారు. కడప ఎంపిగా షర్మిలను గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని ఈమె ఎంపిగా పార్లమెంట్‌లో అడుగుపెడితే ఇక్కడి సమస్యలను రాజశేఖరరెడ్డి ఎత్తి చూపినట్లుగానే షర్మిల కూడా ఎకరువు పెడతారని తెలిపారు. ఈ సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్, ఎఐసిసి నాయకులు వేణుగోపాల్, కెవిపి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారానికి తెర

>> మారుతున్నారని, ప్రజల ఆదరణ కరువై మానసికంగా పట్టు కోల్పోతున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక పక్క తమకు అపార ప్రజాబలం ఉందని చెప్పుకుంటూనే సిఎం జగన్ సభలకు వస్తున్న జనాదరణ చూసి తట్టుకోలేక పోయారన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసి భంగపడ్డారన్నారు. పేద ప్రజల అహరహం శ్రమించిన సిఎం జగన్‌కు తిరిగి అధికారం రావడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్‌కు ఏటిఎంలా తెలంగాణ

>> ఆరోపించారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బిజెపి మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం న ుంచి తరిమే శక్తి బిఆర్ఎస్‌కు లేదని, కేవలం బిజెపికే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని, సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల ను ఏరిపారేశామని స్పష్టంచేశారు. పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే న ు పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్రవాదులన ు కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో ప్రజలు తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు. మాల సామజిక వర్గానికి అన్యాయం కాకుండా మాదిగ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రిగా కొండా వెంకటరంగా రెడ్డి వారసుడు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి లేదని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒక్కో నాయకుడు ఒక్కో సంవత్సరం ప్రధానిగా పని చేస్తారని ఏద్దేవా చేశారు.

# యమునోత్రికి పోటెత్తిన భక్తులు

**డెహ్రాడూన్, మే 11:** చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తారు. శనివారం ఉదయంనుంచే కొండ ప్రాంతంమొత్తం భక్తులతోక్రిక్కిరిసి పోయింది. కిలో మీటర్లమేర క్యూలు కనిపించాయి. గంటలకొద్ది జనాలు కొండప్రాంతంలో వేచిఉన్నారు. చార్‌ధామ్ యాత్రలోభాగంగా పరమశివుడి పవిత్ర ఆలయాల యిన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల తలుపులు శుక్రవారమే తెరుచుకున్నాయి. శీతాకాలంలో మూసివేసిన ఈ ఆలయాలను అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తెరిచారు. దీనితోభక్తులు ఈజ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పోటెత్తుతున్నారు. శుక్రవారం ఉదయమే యమునోత్రి, కేదార్‌నాథ్ దేవాలయాలు తెరుచుకున్నాయి. మధ్యాహ్నం 12.25 గంటలకు యమునోత్రి దేవాలయ తలుపులు తెరుచుకోవడంతో వేలాదిగాభక్తులు ఆలయానికిచేరుకున్నారు. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఏటా వేసవిలోమొదలయి శీతాకాలం ప్రారంభం అయ్యేవరకూ నిర్వహించే ఈయాత్రలోప్రతి సంవత్సరం లక్షలమంది భక్తులు పాల్గొని ఆలయాలను సందర్శిస్తారు. అయితే యాత్రీకులకు నిర్వహణ అధికారులు ఏర్పాట్లు సక్రమంగా లేవని, ఇరుకైన లైన్లలోగంటల తరబడి నిలుచుంటున్నామని భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించామని, అయితే సజీవంగా తిరిగి వెళ్తామోలేదో తెలియడంలేదని భక్తులువాపోతున్నారు. భద్రత ఏర్పాట్లు కూడా సక్రమంగా లేవని భక్తులు ఆరోపించారు.

## యువరాణి కేట్ ఆరోగ్యంపై
# ప్రిన్స్ విలియమ్ కీలక ప్రకటన

**లండన్, మే 11:** బ్రిటన్ యువరాణి కేట్ మిడిల్టన్ కొన్ని నెలల పాటు బయట ప్రపంచానికి కనిపించక పోవడంతో అనేక వదంతులు వినిపించాయి. చివరకు మార్చిలో తాను కేన్సర్ బారినపడ్డానని, ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని స్వయంగా కేట్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో యువరాజు విలియమ్ తొలిసారిగా తన భార్య ఆరోగ్యంపై స్పందించారు. కేట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఉందని, ఆమె చాలా బాగున్నారని విలియమ్స్ వ్యాఖ్యానించారు. ఇక ఈ యేడాది జనవరిలో కేట్‌కు సర్జరీ జరిగిన తర్వాత కోమాలోకి వెళ్లారనే పుకార్లు వినిపించాయి. సర్జరీ సమయంలో ఆమె బాగానే ఉన్నారని, తర్వాత నుంచి తమకు ఆమె ఆరోగ్యం గురించి ఎలాంటి సమాచారం రాలేదని విలియమ్ దంపతుల కార్యాలయం తెలిపింది. పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు చెప్పేవరకు కేట్ తన విధులకు తిరిగి రాదని చెప్పారు. అయితే, ఆసుపత్రికి వెళ్లినప్పుడు కేట్ పరిస్థితి ఎలా ఉంది? అని మీడియా ప్రశ్నించగా ఆమె బాగానే ఉంది. ధన్యవాదాలు అని విలియమ్స్ బదులిచ్చారు. ఐస్ ఆఫ్ స్కిల్లీలో రెండు రోజుల పర్యటన కోసం ఒంటరిగా వచ్చిన యువరాజు అక్కడి నిరాశ్రయుల సమస్య పరిష్కారం కోసం కొత్త ప్రాజెక్టను చేపట్టారు.

మరోవైపు, కేన్సర్ నుంచి కోలుకున్న ఆయన తండ్రి కింగ్ ఛార్లెస్ 3 కూడా విధులకు హాజరవుతున్నారు. సైనిక శిక్షణ కాలేజీని సందర్శించిన ఛార్లెస్ అక్కడ అధికారులతో కాసేపు గడిపారు. గత డిసెంబర్ నుంచి కేట్ కనిపించకపోవడంతో పొత్తి కడుపులో శస్త్రచికిత్స తర్వాత కోమాలోకి వెళ్లినట్లు సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.

## వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సో చట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికా వివాహనిరోధక చట్టంకింద కేసులు నమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు. అయితే అప్పుడు కూడా ప్రకాష్‌కే ఇచ్చిచేయాలనినిర్ణయించారు. అయితే తర్వాతరోజు ఉదయం 5.30 గంటలకు ప్రకాష్ మీనా ఇంట్లోకి ప్రవేశించి ఆమె తల్లితండ్రులపై దాడిచేసి గాయపరిచాడు. పదునైన కత్తిని తీసుకుని బాలిక మీనాను బయటికి లాగి వందమీటర్లవరకూ ఈడ్చుకెళ్లాడు. ఆ తర్వాత ఆమె తలను నరికివేసి తనవెంటతీసుకెళ్లి పోయాడని కొడగు ఎస్పీ రామరాజన్ తెలిపారు. హతురాలి తల్లితండ్రులను ఆసుపత్రిలోచేర్చామని, తల్లికితీవ్రగాయాలు అయ్యాయని, తండ్రికి కనిపించే గాయాలేమీ లేవని అన్నారు. నిందితుడిని పట్టివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హత్యాయత్నం, హత్యనేరాలకింద కేసు నమోదుచేసామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 12-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.2.04, ఆరుద్ర ఉ.10.26
వర్జ్యం రా.10.54-12.34
దు.సా.4.51-5.43
శుభసమయం ఉ.4.09-4.53,
మ.2.13-3.04
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మిథునం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు లభిస్తాయి

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మకరం :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన వస్తులాభం పొందుతారు.

**కుంభం :** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర
## బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:**జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు.

# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

>> చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయాలని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైదరాబాద్ లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాము అమాయకులమని చెప్పడంతో పాటు ఈ కేసులో విచారణాధికారులకు సహకరిస్తామని తమ అరెస్టుపై వారెంట్లను ఆపాలని వారు కోర్టును అభ్యర్థించారు. అయితే ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పిందచేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వివరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. దీంతో అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు షాక్ తగిలిందని చెప్పాలి. వీరి అరె స్టుకు కోర్టు వారెంట్ జారీ చేయడంతో తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్ర పోలీసులు సిఐడికి ఈ కేసుకు సంబంధించి సమాచారం అందించి అక్కడి నుంచి సిబిఐకి వివరాలు తెలియచేసేందుకు కసరత్తులు చేబట్టారు. అనంతరం దీనిపై సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లో వున్న ఇంటర్‌పోల్ కార్యాలయానికి తెలంగాణలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల పాత్ర గురించి, ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు వెల్లడించి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూస్తారు. ఇద ంతా జరిగేందుకు కొన్ని రోజుల గడువు పట్టే అవకాశం వున్నా ఒకసారి కోర్టు నుంచి అరెస్టు వారెంట్ జారీ అయ్యాక ఆగే సమస్యే వుండదని చెప్పాలి. ఇదే సమయం లో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యాక ఇంటర్‌పోల్ వేగంగా స్పందించి అమెరికాలో వున్న భారత రాయబార కార్యాలయానికి దీని పై సమాచారం అందజేస్తుంది. దీని తరువాత అమెరికా అధికా రులు తమ దేశంలో వుంటున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు వీలైనంత త్వరగా పంపించి వేస్తారు. దీనిని పోలీసు పరిభాషలో డిపోర్టెజేషన్ అంటారు. ఒక రకంగా చెప్పాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమానాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు.

ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తామే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం. తమ లొంగుబాటుపై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. అయితే వీరిద్దరు ఎన్ని రోజుల్లో లొంగిపోతున్నారనేది తెలియరావడం లేదు. దీనిపై పోలీసు అధికారులు కూడా మౌనం వహిస్తుండడం గమనార్హం.

# 2731 ఆర్టీసీ బస్సులు

>> ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రోజువారీ నడిచే 1683 సర్వీసులతో పాటు 1048 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2731 బస్సులను వివిధ ప్రాంతాలకు ఏపిఎస్ఆర్‌టిసి ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లోని బిహెచ్ఇఎల్, జీడిమెట్ల, ఈసిఐఎల్, మహాత్మాగాంధీ బస్ స్టేషన్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంబిఎక్స్ఆర్ పాయింట్ నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతున్నాయన్నారు. 11వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 158 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 9 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 13, ఎంబిఎక్స్ఆర్ నుండి 61, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 59, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 302 బస్సులు ఏర్పాటు చేశారన్నారు. అలాగే 12వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 112 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 8 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 11, ఎంబిఎక్స్ఆర్ నుండి 40, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 27, రాజీవ్ గాధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 205 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయశామన్నారు. ఇప్పటికే హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుండి వచ్చే వారు ముందస్తు రిజర్వేషన్ చేయించుకోవడం వలన అన్ని బస్సులలో సీట్లు పూర్తిగా నిండి పోయినారన్నారు. బెంగుళూరు నుండి రాష్ట్రంలోని వివిధ నగరాలకు 11వ తేదీన మొత్తం 323 బస్సులు, 12వ తేదీన రెగ్యులర్‌గా నడిచే బస్సులతో పాటు అదనంగా 269 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. బెంగుళూరు నుండి కడపకు 11వ తేదీన మొత్తం 56 బస్సులు, 12వ తేదీన 43, తిరుపతికి 11వ తేదిన 40, 12 వ తేదీన 36, కర్నూలుకు 11వ తేదీన 31, 12వ తేదీన 25, అనంతపురంకు 11వ తేదీన 55, 12వ తేదీన 47 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విశాఖపట్నం, బాపట్ల, ఏలూరు, గుంటూరు, కాకినాడ, విజయవాడ తదితర ప్రాంతాలకు కూడా అదనపు బస్సులను ఏర్పాటుచేశామన్నారు. ప్రయాణీకుల రద్దీ బట్టీ మరికొన్ని బస్సులుకూడా ఏర్పాటు చేసేం దుకు ఆర్టీసీ అన్ని ప్రణాళికలు సిద్దం చేసింద న్నారు.

11-5Pg-I-3exHMNWJQE.qxd:11-5Pg-I-3exHMNWJQE.qxd 01/01/01 8:08 AM Page 1

ఆదివారం వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00

అఫ్ఘాన్‌లో ముంచెత్తిన వరదలు, 300 మంది మృతి 5లో

బిజెపి నేతలపై లైంగిక వేధింపుల కేసు



శనివారం పిఠాపురంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనసందోహం

## ఇక కొన్ని గంటల్లోనే
# మీ తీర్పుకు 'సిద్ధం'

### చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి
### పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తా
### బహిరంగసభలో సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** ఎన్నికల వేళ పిఠాపురంలో రాజకీయం రసవత్తరంగా మారింది, ఒకవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇక నుండి పోటీ చేయడం దానికి తగ్గట్టుగా అధికార పార్టీ వైఎస్సార్సీ రాజకీయ చతురతను చూపుతున్నాయి. 2024 ఎన్నికల ప్రచారాలు ముగుస్తుండంతో చివరి రోజైన శనివారం పిఠాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బహిరంగ సభను పార్టీ నిర్వహించింది. స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్ల ఏర్పాటు చేసిన సభ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థిని వంగా గీత ఆధ్వర్యంలో >>2

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా
## పోలవరానికి
# నిధులు

### అధికారంలోకి వస్తే ఇస్తామన్న రాహుల్
### అవినీతివల్లే బిజెపికి భయపడుతున్న జగన్
### కడప న్యాయసభలో కాంగ్రెస్ అగ్రనేత



శనివారం కడపలో జరిగిన కాంగ్రెస్ న్యాయ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ , షర్మిల

**కడప, మే 11, ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిబిఐ దాఖలు చేసిన చార్జ్‌సీట్‌లో మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చేర్చలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు కడపలో జరిగిన న్యాయ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ తాము చేసిన జోడో యాత్రకి రాజశేఖర రెడ్డి పాదయాత్ర స్ఫూర్తి అని కొనియాడారు. తన తండ్రి రాజీవ్‌గాంధీకి, రాజశేఖరరెడ్డికి మధ్య రాజకీయ సంబంధం కాకుండా సోదర భావం ఉండేదన్నారు. వైఎస్ఆర్ రాష్ట్రానికే కాదు దేశానికి కూడా మార్గదర్శి అన్నారు. తన తండ్రి నిష్క్రమణ తర్వాత రాజశేఖరరెడ్డి అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండేవారన్నారు. అంతేకాక వైఎస్ఆర్ ఎప్పుడు కాంగ్రెస్ సిద్ధాంతానికి కట్టుబడి ఉండేవారని, బిజెపిని పూర్తిగా వ్యతిరేఖించేవారని అయితే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం బీజేపీ నేతల వద్ద మోకరిల్లాడాని విమర్శించారు. దీనికి కారణం ఆయన మీద ఉన్న అవినీతి ఆరోపణలే అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగాఇచ్చిన హామిలు అమలు కాలేదన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చారా,పోలవరం పూర్తీ చేశారా, కడప స్టీల్‌ప్లాంట్ నిరి ్మంచారా అని ప్రశ్నించారు. జగన్, చంద్రబాబు, పవన్‌లు బీజేపీ బి టీమ్‌గా మారి రాష్ట్ర ప్రయోజనాలను ప్రధాన మంత్రికి తాకట్టు పెట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే సిబిఐ, ఇడిలు ప్రయోగిస్తారని బయపడుతున్నారని ఎద్దేవ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించే అన్ని వసతులు రాజ్యంగం ద్వారానే సంక్రమి స్తాయని అలాంటి రాజ్యంగాన్ని నాశనం చేయాలని మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదే జరిగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ కోట్లాది మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని ప్రయత్నిస్తుంటే నరేంద్రమోదీ మాత్రం సంపన్నులకు దోచిపెడుతు న్నారని విమరి ్శంచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతథ్యంఅని తాము అధికారం లోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక >>2



### కాంగ్రెస్‌కు ఎటిఎంలా
# తెలంగాణ
### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శ

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి ఎటిఎం లా మారిందని, రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తుందని, ఆర్‌ఆర్ అంటే రాహుల్, రేవంత్ రెడ్డి టాక్స్ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి జనసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరై ప్రసంగించారు. అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన ్చతూ ఏమీ చేయలేక పోయిందని అమిత్ షా విమర్శించారు.

ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్‌మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయం లోన ా కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తు చేశారు. ఓటు బ్యాంకుకు భయపడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాలేదని >>2

# పోలింగ్‌కు గట్టి భద్రత

### • సిఇఒ ముఖేష్ కుమార్ మీనా • ఆ ఆరు నియోజకవర్గాల్లో ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 4 వరకే పోలింగ్

**విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంల వరకు నిర్వహిస్తామని ఎసి ఎన్నికల సంఘం ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న అరకు, పద్రో. కురుపాం,. సరూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అయితే పోలింగ్ సమయం ముగిసే సమయానికి క్యూలైనులో ఉన్నవారికి మాత్రం ఓటు వేసేంతవరకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రోజు ఎన్నికల యంత్రాంగం చేయాల్సి న ఏర్పాట్లను ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వివరిస్తూ పోలింగ్ జరిగే ప్రతి చోట మెడికల్ అటెండెంట్‌తో పాటు తగిన సంఖ్యలో మెడికల్/ ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

పోలింగ్ పార్టీలు, ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకై ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలన్నారు. వడదెబ్బ విషయంలో చేయవలసినవి మరియే చేయకూడని వాటిపై హ్యాండ్ బిల్ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సరఫరా చేయాలన్నారు. బీఎల్‌ఓతో ఓటింగ్ అసిస్టెంట్ బూత్‌లు, అల్ఫాబెటికల్ క్రమంలో ఓటర్ల జాబితా, పీడబ్ల్యూడీ, వృద్ధాప్య ఓటర్లకు సహాయం అందించాలన్నారు. మీడియా కంట్రోల్ రూమ్, కమ్యూనిటీ కంట్రోల్ రూమ్ మరియు వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లతో కూడిన జిల్లా కంట్రోల్ రూమ్ తప్పకుండా పని చేస్తుండాలన్నరు. ఇవిఎమ్ మెషీన్ల ట్రబులూటింగ్ కోసం సమర్థవంతమైన పోలింగ్ రోజున ఇవిఎమ్ మోషీన్లపై ఫిర్యాదులు అందిన 15-20 నిమిషాలలోపే మెషీన్ల మరమ్మత్తుకు/రిప్లేస్ మెంట్కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ నుండి లేదా పొరుగున ఉన్న పొలింగ్ స్టేషన్‌కు చెందిన వ్యక్తి అయి ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేకుంట్లే అదే అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓటరు అయ్యేలా చూడాలన్నారు.

ప్రతి అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ ప్రతి పిఎస్ వద్ద ఒక పోలింగ్ ఏజెంట్‌ను మరియే ఇద్దరు రిలీఫ్ ఏజెంట్‌లను నియమించేకోవచ్చని, అయితే పిఎస్ లోపల ఒక సమయంలో, ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు. పోల్ ఫిర్యాదు నిర్వహణ మరియు సమాచార నిర్వహణ కోసం సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వెబ్‌కాస్టింగ్ కెమెరాలు ఓటు వేసే కంపార్టుమెంట్లు మినహా గరిష్ఠంగా కనిపించే విధంగా ఉంచాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ప్రసారం డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ మరియు సిఇఒ కంట్రోల్ రూముకే పరిమితం చేయయాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లేదా యూట్యూబ్‌లో లేదా వేరే వ్యక్తికి ప్రసారం



చేయకూడదు అన్నారు. పోలింగ్ రోజున పిఎస్ చుట్టూ 200మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్లకు పైబడిన దూరంలో అభ్యర్థి ఎన్నికల బూత్‌ను ఒక టేబుల్, కుర్చీలతో ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. అబ్జర్వర్ మరియు అధీకృత ఎన్నికల /పోలీస్ అధికారులు మినహా ఏ వ్యక్తి కూడా పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో (పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో) మొబైల్/వైర్‌లెస్ సెట్‌లను తీసుకెళ్లడానికి లేదా ఉపయోగించడానికి అనుమతించకూడదన్నారు. >>2



## విపక్షాల విష ప్రచారానికి
# తెర

### వైఎస్సార్సీకే తిరిగి పట్టం: సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో సారి ప్రజలు తమ పార్టీకి అధికారాన్ని అప్పగించనున్నారని వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఇక విపక్షాల విష్ప్రచారానికి తెరపడినట్టేనని అన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను99 శాతం అమలు చేసారన్నారు. ఇప్పుడు అమలు చేయగలిగిన వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చారన్నారు. మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ రాజకీయాల కోసం వాగ్దానాలు, జిమ్మిక్కులు చేయడం రాదన్నారు. ప్రజలకు అబద్ధపు వాగ్దానాలు చేయరన్నారు. చేయగలిగిన వాగ్దానాలను మాత్రమే చేస్తానంటారన్నారు. గత ఎన్నికల ప్రణాళికలో 99శాతం వాగ్దానాలను అమలు చేసారన్నారు. అందుకే అన్ని వర్గాలు ఆయనను తమ అక్కున చేర్చుకున్నాయన్నారు.

కాపు నేస్తం ద్వారా ఆ సామాజిక వర్గీయులకు, ఇబిసి నేస్తం అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. ఈ వర్గాలన్ని ఆయనన్ను తమ సొంత ఇంటి మనిషిగా భావించి ఆదరిస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను చంద్రబాబు రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక జనసేన, బిజెపిని కలుపుకుని కూటమిగా వస్తున్నారన్నారు. ఆయన సిక్స్ పాయిట్స్ నో, ఇంకా ఎన్నో వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. జగన్ చేయగలిగిందే చేస్తానని ప్రజలకు ధైర్యంగా చెప్పేసారన్నారు. ఆయన ఇప్పటికే చేసిన వాగ్దానాలను అమలు చేసి, మళ్ళీ ప్రజల తీర్పు కోరుతున్నారన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు, బిజెపి భాగస్వామ్య ప్రభుత్వ, వారి మద్దతుదారు జనసేన పార్టీలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. అందుకే జగన్ తమకు ఇచ్చిన మాటమీద ఉంటారనే నమ్మకంతో ఓటు వేసారన్నారు. దేవుని దయవలన, ప్రజల ఆదరణతో వారికిచ్చిన వాగ్దానాలు జగన్ అమలు చేసారన్నారు.

మళ్లీ గతంలో ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ. లబ్ధి రెట్టింపు చేస్తూ కొత్తగా 9హామీలు ఇచ్చారన్నారు. ఆయనకు, తమ పార్టీకి కీలక క్యాంపెయినర్లు ప్రజలే అన్నారు. చంద్రబాబు అండ్‌కో ఒక మేనిఫెస్టోతో ముందుకు వచ్చిందన్నారు. ప్రజలు ఎవ్వరి పక్షాన నిలుస్తారనేది, వారి ఇష్టానికే జగన్ వదిలేసారన్నారు. తాను మంచి చేస్తేనే ఓటు వేయమని ప్రజలను సిఎం జగన్ అడుగుతున్నారన్నారు. టిడిపి అధినేత రాజకీయ ఉన్మాదిగా >>2



### ఎన్నికల నేపథ్యంలో
# 2731 ఆర్టీసీ బస్సులు
### ఓట్లు వేయడానికి వచ్చే ప్రజలను తిరిగి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేక సర్వీసులు
### ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. మే 11. ప్రభాతవార్త:** మే 13వ తేదీన సార్వత్రికఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఓటు వేసేందుకు వచ్చే ప్రయాణిలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏపిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు సంస్థ ఎండి సిహెచ్. ద్వారకా తిరుమలరావు తెలిపారు. మే 8 నుండి 12 తేది వరకు హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాలకు రెగ్యులర్‌గా నడిచే 339 సర్వీసులతో పాటు అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ ప్రత్యేక బస్సు లు కూడా సాధారణ చార్జీలతోనే నడపబడతాయన్నారు. హైదరాబాదు నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రోజూ నడిచే 339 సర్వీసులతో పాటు 11వ తేదీన 302 మరియు 12న 205 ప్రత్యేక బస్సు లు >>2

### లొంగుబాటలో
# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు
### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావు పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దీనిపై వారిద్దరు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మం డల పోలీసులకు సమాచారం అందించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు (ఎ1)గా వుండగా శ్రవణ్ రావు ఎ6 నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిద్దరిని ఆలస్యంగా గత ఏప్రిల్ 29వ తేదీన నిందితుల జాబితాలో చేర్చిన పోలీసులు మొదట లుకవుట్ నోటీసు జారీచేసి వారిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టు నుంచి శుక్రవారం నాడు అరెస్టు వారెంట్ పొందడం తెలిసిందే. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు పోలీసులు మొదట ఎల్ఓసి జారీ చేసి దీనిపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, వారిచేత నేరగాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. గతంలో భారత్‌లో నేరాలు చేసి విదేశాల్లో తలదాచుకున్న అనేక మంది నేరగాళ్ల విషయంలో పోలీసులు ఇదే అస్త్రాన్ని ప్రయోగించి విజయం సాధించడంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇదే ఎత్తుగడను ఎంచుకున్నా రెండు నెలలు కావస్తున్నా పెద్దగా ప్రయోజనం కలగలేదు. ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులతో పోలీసులు పలు దఫాలు మాట్లాడి, ఒత్తిడి తెచ్చినా అమెరికాలోని ఇల్లినాయిస్‌లో వున్న ప్రభాకర్‌రావు, మియామిలో వున్న శ్రవణ్ రావు స్పందించలేదు. దీంతో పోలీసులు తప్పనిసరిగా చివరి అస్త్రం కింద ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కా ర్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టులో మొదట ఒక మెమో దాఖలు చేశారు. ఇందులో ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరిని నిందితులుగా చేర్చిన విషయాన్ని, అమెరికాలో వున్న వీరిని విచారించాల్సి న అవసరాన్ని తెలిపారు. దీని తరువాత రెడ్ కార్నర్ నోటీసు జారీ >>2

సాధారణ ఎన్నికలు - 2024
లోక్‌సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు -2024
సాధారణ ఎన్నికలు
పోలింగ్ తేది: 13.05.2024

మీ పోలింగ్ స్టేషన్ లొకేషన్ మరియు బిఎల్ఓ వివరాలు తెలుసుకోండి
voter Helpline App or electoralsearch.eci.gov.in
కాల్ 1950 టోల్ ఫ్రీ
QR కోడ్‌ను స్కాన్ చేయండి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# కాంగ్రెస్‌కు విపక్ష హోదా కూడా దక్కదు

## ప్రధాని మోడీ జోస్యం

**భువనేశ్వర్, మే 11:** భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ నెల 13న ఒడిశాలో కీలకమైన లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లల్లో ఎన్డీయే గెలువనుందని,విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు.

**కాంగ్రెస్‌కు 50 సీట్ల కంటే తక్కువే:** జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్ కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడారావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోడీ అన్నారు.



ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 ఏళ్ల క్రితం ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్తాన్ దగ్గర కూడా అణుబాంబు ఉంటుందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోడీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాతకూడా కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించ లేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజలు ఓటువాలా ముఖ్యమంత్రి, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి విజయానికి సహకరించాలని మోడీ పిలుపునిచ్చారు.

**ఒడిశాలో ఎన్ని జిల్లాలు ఉన్నాయో పేపర్ చూడకుండా చెప్పండి?: సిఎం నవీన్‌కు మోడీ సవాల్**

ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటి. ఒడిశాలో మాత్రం అధికార బిజెడి, విపక్ష బిజెపి మధ్య మాత్రం పెద్దగా విమర్శలు చోటుచేసుకోవు. ఆసక్తికరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కాంధమాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి, బిజెడి నేత నవీన్‌పట్నాయక్‌కు సవాల్ విసిరారు.ఒడిశాను సుదీర్ఘకాలంగా పాలించిన పట్నాయక్ పేపరు చూడకుండా అన్ని జిల్లాల పేర్లు చెప్పాలని ఛాలెంజ్ చేశారు. జిల్లాల పేర్లే ఆయన చెప్పలేకపోతే మీ బాధ ఆయనకు ఎలా తెలుస్తుంది?' అని ప్రధాని నిలదీశారు. రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ప్రభుత్వానికి నమ్మిక లేదని తాను అనుకుంటున్నానని, ఒడిశా గణనీయంగా అభివృద్ధి చెందడానికి ఈ అపనమ్మకమే అవరోధంగా నిలుస్తోందని అన్నారు. పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మోడీ అన్నారు.

# అఫ్ఘాన్‌ను ముంచెత్తిన వరదలు: 300మంది మృతి



**కాబూల్,మే 11:** తాలిబన్ పాలిత దేశమైన అఫ్ఘానిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. ఉత్తర అఫ్ఘానిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది.దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి,ప్రాణ నష్టం సంభవించింది.ఉత్తర అఫ్ఘానిస్తాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 వందలమంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికి పైగా గాయ పడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్‌లోని ఐదు జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్టు తెలిపారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలూ ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటు వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకు పోయిన పరిస్థితి రంగంలోకి దిగి అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు.ప్రజలు ఎటువెళ్లలేక ఇళ్లలోన చిక్కుకుపోయిన పరిస్థితి. వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. కాబూల్‌కు ఉత్తర అఫ్ఘానిస్థాన్‌ను కలిపే రహదారి మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదుల, పాఠశాలలు దెబ్బతిన్నట్టు తెలిపారు.

# రష్యాప్రధాన మంత్రి మిఖైల్ మిషుస్తిన్ పునర్నియామకం

**మాస్కో, మే 11:** రష్యా ప్రధాన మంత్రిగా మిఖైల్ మిషుస్తిన్‌ను దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పునర్నించారు. 58 ఏళ్ల మిషస్తిన్ నాలుగేళ్లుగా ప్రధానిగా ఉన్నారు. ఇటీవల పుతిన్ రష్యా అధ్యక్షుడి అయిదోసారి ఎన్నికవడంతో



మంత్రి మండలిలాంఛన ప్రాయంగా రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో మిషస్తిన్‌కు పుతిన్ తిరిగి ప్రధాని పీఠాన్ని అప్పగించారు. ఆయన కేబినెట్ ఇటీవలి వరకు కొనసాగిన వారిలో చాలా మంది తిరిగి పాత విధుల్లో యథాతథంగా చేరే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రి సెర్చీ షోయిగు భవిష్యంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ఉక్రెయిన్‌లోని ఖర్కివ్ ప్రాంతంలో దాడుల ఉధృతిని రష్యా మరింతగా పెంచింది. ఆ ప్రాంతంలోని వొవ్‌చాన్స్కపై భారీగా ఫిరంగి గుళ్ల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృత్యువాత పడగా, మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యాతో సరిహద్దు కేవలం 5కిలోమీటర్ల దూరంలో వొవ్‌ఛాన్స్క ఉంది. అక్కడి నుంచి ప్రజలను తరలించేందుకు ఉక్రెయిన్ శ్రమిస్తోంది. అదే సమయంలో రష్యా బలగాలు ఎదుర్కొనేందుకు మరింత మంది సైనికులను ఆ ప్రాంతానికి పంపించింది.

# బాలుడి మృతదేహాన్ని వదలి..బాధలో ఉన్న పేరెంట్స్‌ను తీసుకెళ్లిన విమానం

**ఇస్లామాబాద్, మే 11:** ఆరేళ్ల కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్న పేరెంట్స్‌కు ఆ విమానయాన సంస్థ మరింత దుఃఖాన్ని మిగిల్చింది. బాలుడి మృతదేహాన్ని వదిలి కేవలం తల్లిదండ్రులను తీసుకెళ్లింది. ఎయిర్‌పోర్టుకు చేరిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ ఆ విమానయాన సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఈ సంఘటన జరిగింది. పివోకేలోని స్కర్దులో కత్షి గ్రామానికి చెందిన ఆరేళ్ల ముజ్తబా శరీరంలో కణితి ఏర్పడడంతో అనారోగ్యానికి గురయ్యాడు. రావల్పిండిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ బాలుడు మరణించాడు. కాగా, కుమారుడి



మృతదేహాన్ని సొంత గ్రామానికి రోడ్డు మార్గంలో తరలించేందుకు ఒకరోజు సమయం పట్టడంతో విమానంలో తరలించాలని తల్లిదండ్రులు భావించారు. బాలుడి మృతదేహాన్ని ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టుకు చేర్చారు. అయితే తీవ్ర విషాదంలో మునిగిన ఆ పేరెంట్స్‌కు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది షాక్ ఇచ్చారు. మంత్రి కోసం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఆ విమానం ఉద్దేశపూర్వకంగా బాలుడి మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో వదిలేసినట్లు ఆ దేశ మీడియా ఆరోపించింది. మరోవైపు స్కర్దు ఎయిర్‌పోర్ట్‌లో ఆ విమానం ల్యాండైన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఆ విమానయాన సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొరపాటు జరిగిందని, దీనిని సరిదిద్దుతామని పిఐఎ వివరణ ఇచ్చింది.

# బహిరంగ చర్చకు సిద్ధమైన రాహుల్ గాంధీ..బిజెపి నేత సెటైర్లు

**న్యూఢిల్లీ,మే 11:** లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చలో పాల్గొనాలని కోరుతూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో సహా కొంతమంది ప్రముఖులు ఇటీవల మోడీ, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. ఆ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రధాని అందుకు అంగీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి మోడీతో చర్చకు సిద్ధమైన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై ఆయనకున్న అవగాహనను, ఆయన స్థితిగతులను త్రివేది ప్రశ్నించారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుధాన్షు త్రివేది విరుచుకు పడ్డారు. అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేయలేని వ్యక్తి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 'మీ పేరు రాహుల్ గాంధీ' అని ఎగతాలి అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్ గాంధీ ఈ సారి రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో



ఉన్నారు. అయితే అమేథీ నుంచి రాహుల్ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిషోర్ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు.

# మోడీకి 75 యేళ్లు వచ్చినా ప్రధాని అవుతారు

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 11:** నరేంద్రమోడీ మళ్లీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయన మూడోసారి పాలనను పూర్తి చేస్తారని చెప్పారు. వచ్చే ఏడాది ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని, అప్పుడు ఆయన పదవీ విరమణ చేస్తారని ఢిల్లీ



సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను సిఎం పదవి నుంచి దించుతారని, అమిత్ షాను ప్రధానిని చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. మోడీజీకి 75 ఏళ్లు నిండినందుకు సంతోషించాల్సిన అవసరం లేదని అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇండియా బ్లాక్‌కు నేను చెప్పాలనుకుంటున్నా. మోడిజీ ప్రధాని కాలేరని బిజెపి రాజ్యాంగంలో లేదు. మళ్లీ ఆయనే ప్రధాని అవుతారు. పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు అని అన్నారు.

# గవర్నర్ విడియోల పెన్‌డ్రైవ్ ఉంది..మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



**కొల్‌కతా,మే 11:** రాజ్‌భవన్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారంలో గవర్నర్ చూపించిన వీడియో ఎడిటెడ్ అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తన వద్ద ఫుల్ వీడియో పెన్‌డ్రైవ్ ఉందన్నారు.పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ పై ఓ మహిళ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆ ఆరోపణలను ఖండించిన గవర్నర్.. ఘటన జరిగినట్లు చెబుతున్న మే 2వ తేదీకి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీని సాధారణ పౌరులకు చూపించారు.దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆ వీడియోలు ఎడిటెడ్ అని ఆరోపించారు. గవర్నర్ ఇంకా తన పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.'ఎడిట్ చేసిన వీడియోను గవర్నర్ విడుదల చేశారు. నేను మొత్తం ఫుటేజీ చూశారు. అందులో దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలున్నాయి.దీంతో పాటు మరికొన్ని వీడియోల పెన్‌డ్రైవ్ నా దగ్గర ఉంది. ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరంగా ఉంది' అని దీదీ దుయ్యబట్టారు.'దీదీగిరి సహించబోమని గవర్నర్ అంటున్నారు. కానీ ఆయన దాదాగిరి ఇక పని చేయదు. మహిళలపై వేధింపులకు పాల్పడిన ఆయన పదవి నుంచి దిగిపోవాలి. ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదో కారణాలు చెప్పాలి. ఆయన గవర్నర్‌గా ఉన్నంతకాలం నేను రాజ్‌భవన్‌కు వెళ్లను'అని మమత అన్నారు. గత నెల 24న, ఈనెల 2న గవర్నర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్టు మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగ విషయమై తనను గవర్నర్ రెండుసార్లు పిలిపించారని, ఆ రెండు సందర్భాల్లో వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఆరోపించారు. అయితే వీటిని ఆనంద్‌బోస్ కొట్టిపారేసారు. ఈ క్రమంలో నాటి సీసీ టీవీ దృశ్యాలను గవర్నర్ సాధారణ పౌరులకు చూపించారు. అయితే, దీనిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.తన ముఖాన్ని బ్లర్ చేయకుండా వాటిని బయటపెట్టారని ఆవేదన చెందారు. దీనిపై రాష్ట్రపతికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

## జునాగఢ్‌జిల్లా బిజెపిలో లుకలుకలు

# బిజెపి అభ్యర్థి ఓటమికి పార్టీనేతల కుట్రలు

**అహ్మదాబాద్, మే 11:** మూడో దశ సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్ స్థానాలకు ఎన్నికలు ముగిసినా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌మాజీ సభ్యుడు బిజెపిలో ఇటీవలే చేరిన అరవింద్ లాదాని పార్టీఅధ్యక్షుడు సిఆర్‌పాటిల్, ప్రధానకార్యదర్శి రత్నాకర్‌కు లేఖరాస్తూ తన ఓటమికి మాజీ మంత్రి జవహర్ చావ్డా కుటుంబం పనిచేసిందని ఆరోపించారు. మనవదార్‌ఉప ఎన్నికలో జవహర్ కావాలనే తన ఓటమికి కృషిచేసారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికలతోపాటే ఐదు అసెంబ్లీ స్థానాలకు గుజరాత్‌లో ఈనెల 7వ తేదీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. లాదాని మనవదర్ స్థానంనుంచి పోటీచేసారు. ఈస్థానం జునాగఢ్ జిల్లాలో ఉంది. మనవదర్ ఎమ్మెల్యే జవహర్ చావ్‌డా ఆయన కుమారుడు కూడా తన ఓటమికి ప్రచారంచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ చావ్‌డా, జవహర్ కుమారుడు సుమారు వెయ్యిమంది బిజెపికార్యకర్తలతో తన ఫ్యాక్టరీలో రహస్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసభలోనే చావ్డాకుమారుడు కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారని, తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందామని పిలుపు ఇచ్చాడని లాద్వాని తన ఫిర్యాదులో వివరించారు. జవహర్‌చావ్డా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంనుంచి లాదాని చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఇపుడు అదే కక్షతో తన ఓటమికి తండ్రీకొడుకులు పనిచేసారని లాదాని రాష్ట్ర బిజెపి హైకమాండ్‌కు ఫిర్యాదు చేసారు.



# బిజెపి నేతపై లైంగిక వేధింపుల కేసు



**బెంగళూరు, మే 11:** కర్ణాటకలో ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులతో జెడిఎస్ సతమతం అవుతుంటే ఇపుడు బిజెపికి కూడా అదే సమస్య వచ్చిపడింది. బిజెపి నాయకుడు దేవరాజె గౌడ ఒకదళిత మహిళపై గడచిన పదినెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆ మహిళ ఫిర్యాదుచేయడంతో దేవరాజును కూడా పోలీసులు అదుపులోకితీసుకున్నారు. హసన్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏప్రిల్1వ తేదీనే పోలీసులు కేసునమోదుచేసారు. ప్రజ్వల్‌రేవణ్ణ సెక్స్‌కుంభకోణాలు వెలుగులోకి రావడంతో ఇపుడు దేవరాజ్‌గౌడ కేసు కూడా వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా దళిత మహిళ గౌడపై ఎస్సీఎస్టీ కేసు కూడా నమోదుచేసారు. చిత్రదుర్గలో అదుపులోనికి తీసుకున్న పోలీసులు హసన్‌కు తీసుకువచ్చి కేసు విచారణచేస్తున్నారు. గతంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల గురించి ఇదే దేవరాజ్ బిజెపి నాయకత్వానికి ఫిర్యాదులుచేస్తూ హసన్ టికెట్‌మళ్లీ ఆతడికే ఇవ్వవద్దని కూడా పార్టీ హైకమాండ్‌ను హెచ్చరించారు. తన ఆస్తుల అమ్మకానికి సంబంధించి సాయం చేస్తానని నమ్మబలుకుతూ దేవరాజ్ గడచిన పదినెలలుగా తనపైలైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమహిళ ఆరోపించింది. ఆమహిళ భర్తకూడా గౌడపై ఫిర్యాదుచేస్తూ తన ఇంట్లోకిచొరబడి దూషిస్తూ తనను బెదిరించారని వేరొక ఫిర్యాదుచేసాడు. రహస్యప్రాంతాలకు తీసుకువెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడేవాడని, ధిక్కరించిన వారిని చంపేస్తానని, కుటుంబాన్ని హతమారుస్తానని బెదిరించేవాడని ఈ దళిత భార్యాభర్తలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# 'పోల్' పదనిసలు



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాది పార్టీఅధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేనివారితో పొత్తు పెట్టుకోను

## ఎన్డీయేలో చేరాలన్న మోడీకి పవార్ స్పందన..



**ముంబై, మే 11:**నకిలీ ఎన్సీపీ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై ఎన్సీసీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్‌పవార్ స్పందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారితో(బీజేపీ) తాను ఎప్పటికీ పొత్తుపెట్టుకోనని స్పష్టం చేశారు. మహారాష్ట్రంలోని సందూర్ బార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో విలీనమై ఉనికి కోల్పోవడంకన్నా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరాలని తెలిపారు.'గత 40-50 ఏళ్లుగా మహారాష్ట్రకు చెందిన ఓ ప్రముఖ నాయకుడు (శరద్ పవార్) రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. బారామతి లోక్‌సభ స్థానంలో పోలింగ్ తర్వాత ఏమవుతుందో అని ఆయన ఆందోళన చెందుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. జూన్ 4 అనంతరం చిన్నపార్టీలు మనుగడ కోసం కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆయన అంటున్నారు' అని మోడీ తెలిపారు. నకిలీ ఎన్సీపీ,నకిలీ శివసేన ఇదే ఆలోచనతో ఉన్నట్లు శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రేల పార్టీల గురించి ఎద్దువా చేశారు.దీనిపై శరద్ పవార్ మాట్లాడుతూ మోడీ ఆఫర్‌ను తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. తాను గాంధీ-నెహ్రూ భావజాలాన్ని ఎన్నడూ వదులుకోనని, ముస్లిం వ్యతిరేక విధానాలు అవలంభించే వారితో చేతులు కలపనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతల్లో ఓటమి తాలుకు భయం కన్పిస్తోందని, అందుకే తన ప్రసంగాన్ని మత పరమైన వ్యాఖ్యలు చేస్తూ తమపై వస్తున్న ప్రతికూలతను మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఇందుకు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, హేమంత్‌సొరెన్‌లను అరెస్టు చేసిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. 'కేజ్రీవాల్, సొరెన్‌లను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పాత్ర లేకుండా ఇదిసాధ్యం కాదు. ప్రజాస్వామ్యం వ్యవస్థపై వారికి ఎంత విశ్వాసం ఉందో ఇది తెలియజేస్తోంది. ప్రధానమంత్రి మోడీ ఇటీవలి ప్రసంగాలు వర్గాల మధ్య చీలికలు సృష్టించేలా ఉన్నాయి. మోడీ ప్రసంగాలు ప్రధాని పదవికి తగినవి కావు. ఇది దేశానికి ప్రమాదకరం. శివసేన(యూబీటీ), ఎన్సీపీలను నకిలీ అని విమర్శించడం సరి కాదు. డూప్లికేట్ అని పిలిచే హక్కు ఆయనకు ఎవరిచ్చారు? అని శరద్ మండిపడ్డారు.

# వరుణ్ సమర్థుడైన నాయకుడు: మేనకా గాంధీ

**న్యూఢిల్లీ, మే 11:**తన కుమారుడు వరుణ్ గాంధీ సమర్థుడైననాయకుడని ఆయన తల్లి మేనకా గాంధీ స్పష్టం చేశారు.అతడిపై తనకు విశ్వాసం ఉందన్నారు. కొందరు ఎంపీలు అయి రాజకీయ నాయకులవుతారు.మరి కొందరు ఎంపీ అవకుండానే రాజకీయ నాయకులవుతారన్నారు. అందుకు మాజీ ప్రధాని చంద్రశేఖర్ అంశాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో పిలిబిత్ లోక్ సభస్థానాన్ని వరుణ్ గాంధీకి బీజేపీ అగ్రనాయకత్వం కేటాయించలేదు. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్ ఏమిటంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకాగాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు. అయితే పార్టీ నిర్ణయాన్ని తాను వ్యతిరేకించనని గౌరవిస్తానని ఆమె తెలిపారు.ఎన్నికల బరిలో ఎవరిని అభ్యర్థులుగా నిలపాలనేది పార్టీ నిర్ణయిమన్నారు. సుల్తాన్‌పూర్ నుంచి మరోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం పట్ల మేనకా గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవచేసుకునే అవకాశం తనకు కలిగిందన్నారు. ఇక సుల్తాన్‌పూర్ పొరుగున



ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలో దిగిన రాహుల్‌గాంధీ స్పందించేందుకు ఆమె నిరాకరించారు.అలాగే రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రో ఇటీవల చేసిన వారసత్వ పన్ను వ్యాఖ్యలపై మేనకాగాంధీ స్పందించారు.ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో వరుణ్ గాంధీ పిలిబిత్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికల్లో ఆ లోక్‌సభ స్థానాన్ని మరొకరికి బీజేపీ కేటాయించిన సంగతి తెలిసిందే.ఆ క్రమంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకా గాంధీ పైవిధంగా స్పందించారు.

## ఇండోర్‌లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ 'నోటా' ప్రచారం

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోర్ లోక్‌సభ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత బిజెపిలో చేరడం వంటి గాయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ బిజెపి, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పేందుకు కసరత్తులుచేస్తోంది. అధికార పార్టీకి గట్టిషాక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇపుడు నోటాపై ఫోకస్ పెట్టింది. 1989 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇండోర్ నియోజకవర్గం గెలుచుకున్న సందర్భంలేదు. ఓటర్లపరంగా భారీ సంఖ్యలో ఉంది. వైశాల్యం కూడా ఎక్కువే. ఈసారి కనీసం అభ్యర్థిని దించే పరిస్థితుల్లో కూడా పార్టీ లేదు. బిజెపి నామిని సిట్టింగ్ ఎంపి శంకర్ లాల్వానీ పోటీకి దిగితే కాంగ్రెస్ ఈసారి అక్షయ్‌కాంతిబామ్‌కు టికెట్ ఇచ్చింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు రోజు అనూహ్యంగా అభ్యర్థి పోటీనుంచి తప్పుకోవడంతో ఇపుడుకాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ గుర్తుపై పోటీచేసేందుకు ప్రత్యామ్నాయ అభ్యర్థికి అవకాశం లేకపోవడం, హైకోర్టు కూడా తిరస్కరించడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ నోటా ప్రచారం చేపట్టింది. ఇప్పటికీ ఇండోర్‌లో 13 మంది





అభ్యర్థులు పోటీలో ఉన్నా వారెవ్వరూ బిజెపి అభ్యర్థికి పోటీ ఇవ్వలేరని తేలడంతో కాంగ్రెస్ పార్టీప్రధానంగా నోటా ప్రచారంచేపట్టింది. నాలుగోదశ ఎన్నికల్లో అంటే సోమవారం పోలింగ్‌లో ఇండోర్‌నియోజకవర్గం కూడా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ జీతూ పట్వారి మాట్లాడుతూ పార్టీ ఇతర అభ్యర్థులు ఎవ్వరికీ మద్దతివ్వదని, అందువల్ల ప్రజలను నోటాకే వేయాలని ప్రచారంచేస్తూ బిజెపిని శిక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌వర్మ, మరో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు శోభా ఓఝూ కూడా ఇదేవిధంగా నోటాకు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికలసభలో తడబడిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**హాజీపూర్, మే 11:** సార్వత్రిక ఎన్నికల సమరంలో నాయకుల చేసే ప్రసంగాల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్‌కు మద్దతుగా జరిగిన ఎన్నికల సభ లో చిరాగ్‌జీని గెలిపించండి అనడానికి బదు లుగా దివంగత కేంద్రమంత్రి చిరాగ్‌తండ్రి రామ్‌విలాస్‌జీని గెలిపించండి అంటూపిలుపు నిచ్చారు. దీనితో అటు సభికులు, ఇటు వేదికపై ఉన్న నాయకులు కూడా అవాక్కయ్యారు. దీనితో తన పొరపాటును తెలుసుకుని సరిదిద్దుకునే యత్నం చేసిన నితీష్‌కుమార్ రామ్‌విలాస్ తదుపరి తరం యువనేత చిరాగ్‌పాశ్వాన్‌ను ఈసారి మీరు ఓటువేసి ఆశీర్వదించాలంటూ మరో సారి పిలుపునిచ్చారు. 2020సంవత్సరంలో రామ్‌విలాస్ చనిపోయిన తర్వాత ఆసీటులో ఆయన సమీ పబంధువు పశుపతి పరాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్జేపిలో చీలిక రావడం ఆపై చిరాగ్‌పాశ్వాన్ మోడీకే మద్దతు ప్రకటించి ఎన్డీయేకే విధేయునిగా మారాడు.

12-5pg-I-6exHMNWJQE.qxd:12-5pg-I-6exHMNWJQE.qxd 01/01/01 7:21 AM Page 1



# పోస్టల్ బ్యాలట్ రికార్డు 90శాతం



మీడియాతో మాట్లాడుతున్న కెఆర్ సూర్యనారాయణ

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త'** :ఎన్నికల విధులో పాల్గొని పోస్టల్ బ్యాలట్‌ను సద్వినియోగం చేసుకుని రికార్డు స్థాయిలో 90శాతం పైన పోస్టల్ బ్యాలట్ లో పాల్గొన్న ఉద్యోగులందరికి ఉద్యోగ ఐక్యవేదిక తరపున కెఆర్ సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఈ పోస్టల్ బ్యాలట్‌లో ఓటు వేయడానికి వచ్చిన ఇబ్బందుల వల్ల ఓటు వేయలేని వారికి తిరిగి అవకాశం కల్పించాలన్నారు. ఉద్యోగుల జిపిఎఫ్ ఎకౌంట్లో వారి అనుమతి లేకుండా డబ్బులు తీసుకున్న అధికా రులపైనా, సిపిఎస్ నెలవారీ మినహాయింపులను వారి ప్రాన్ ఖాతా నందు జమ చేయని అధికారులపై చట్టబద్ధమైన పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో ఐక్యవేదిక సెక్రటరీ జనరల్ బాజ్‌పఠాన్, మాగంటి శ్రీనివాస్‌రావు, కేదారేశ్వరరావు, జెడి రాజేంద్రప్రసాద్, నరసింహారావు, ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# సీమ రైల్వే ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, మే 11 ప్రభాతవార్త** రాయలసీమలోని రైల్వే ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను కాంట్రాక్టు పద్దతిలో భర్తీకి చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జనరల్ ఫిజిషియన్, సర్జన్, గైనకాలజిస్ట్‌లతో పాటు మధనపల్లె, రేణిగుంట రైల్వే స్టేషన్లలోని రైల్వే హెల్త్ యూనిట్ కేంద్రాలలో సిఎండి-జిడిఎంఒ పోస్టులను భర్తీ చేయనున్నారు. జనరల్ ఫిజిషియన్ పోస్టులకు ఎంబిబిఎస్, ఎండి/ డిఎన్‌బి ఫిజిషియన్ విద్యార్హత కాగా, సర్జన్ పోస్టుకు ఎంబిబిఎస్.ఎంఎస్/డిఎన్‌బి జనరల్ సర్జరీ చేసిన వారు అర్హులు. సిఎంఒ-జిడిఎంఒ పోస్టులకు ఎంబిబిఎస్ పూర్తి చేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన అభ్యర్థులు అర్హులు. ఫిజిషియన్, జనరల్ సర్జన్ పోస్టులకు ఎంపికైన వారికి, రైల్వే బోర్డు నిబంధనల మేరకు మొదటి సంవత్సరంలో నెలకు రూ.95వేలు, రెండో సంవత్సరం నుంచినెలకు 1,05,000 రూపాయల పారితోషికం ఉంటుంది. అలాగే సిఎంఒ-జిడిఎంఒ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.75వేల పారితోషికం ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల్లో సర్వీసులలో పని చేసి పదవీ విరమణ చేసిన వారికి, ముఖ్యంగా రైల్వేలో వైద్యులుగా పని చేసి పదవీ విరమణ గావించిన వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని రైల్వే శాఖ తమ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. అర్హులైన అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో సీనియర్ డిపిఒ, గుంతకల్లు అట్ జి.మెయిల్.కామ్‌కు తమ దరఖాస్తులను మెయిల్ ద్వారా చేసుకోవాలి.

# తిరుమల సమాచారం

## ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం మరింత ముందుకు వెళ్లాలి

### అన్ని వర్గాలకు సంక్షేమపథకాలు అమలుచేశాం

### శ్రీవాణి బ్రేక్‌లో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా



**తిరుమల,మే 11 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటికే ఆ ఫలాలు దేశంలో కనిపిస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో భారతదేశం మరింత ముందుకు వెళ్ళాలని, అందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించానని చెప్పారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధిదిశగా పయనిస్తున్న భారతదేశం ఖ్యాతి ప్రపంచ దేశాల్లో మరింతగా ఇనుమడింపజేసేందుకు మోదీ సుపరిపాలన దోహదపడుతుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో దేశప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న జెపి నడ్డా శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్ నడ్డాతో బాటు ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా తిరుమల ఆలయం దర్శనంకు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌ద్వారా టిక్కెట్లు కొనుగోలుచేశారు. మొత్తం 25మంది అనుచరులకు తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లు కొనుగోలుచేశారు.

# నేడు ఇంద్రకీలాద్రిపై జగద్గురు ఆదిశంకరుల జయంతి ఉత్సవాలు



గోవత్సాన్ని పరామర్శిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 11, ప్రభాత'వార్త'** : దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్‌రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష 116ల విరాళాన్ని విజయవాడకు చెందిన చిటమట కనకాంబరం పేరిట దాత సి ఏడుకొండలు, ఆయన కుటుంబసభ్యులు శనివారం అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.


**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు రు.1లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన బండారు విశ్వనాథ్ ఆయన కుటుంబసభ్యులు శనివారం అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- గోశాలను పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న గోశాలను ఇఓ కెఎస్ రామారావు శనివారి పరిశీలించారు.

గోమాతలను, వత్సాలను పరిశీలించారు. అనంతరం అక్కడ గోమతలకందిస్తున్న సేవలను, విరాళాల కౌంటర్‌వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు.

# అంతా మంచి జరగాలని వేడుకున్నా

## - తిరుమలేశుని దర్శనంలో చంద్రబాబు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ రాష్ట్రానికి,ప్రజలకు అంతా మంచి జరగాలని టిడిపి అధినేత ,జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. రాష్ట్రంలో సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌కు ముందు శనివారం సాయంత్రం ఆయన చిత్తూరుజిల్లా కేంద్రంలోజరిగిన బహిరంగ సభలో పాల్గొని తిరుమలకు వచ్చారు. తమ ఇష్టదైవమ్ కులదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి రాత్రి 8.40గంటలకు ఆలయంలోనికి చేరుకున్నారు. పదినిమిషాల వ్యవధిలో దేవదేవుడ్ని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. టిటిడి అధికారులు చంద్రబాబుకు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. చంద్రబాబు వెంట తెలుగుయువత రాష్ట్రనేత శ్రీధర్‌వర్మ, తిరుమల నేత రాజుయాదవ్ ఉన్నారు. ఆలయం వెలుపల భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు,అభిమానులు చంద్రబాబుకు జై అనే నినాదాలు చేయడంతో ఆయన వారిని సుతిమెత్తగా మందలించి ముందుకు కదిలారు.

# పిఠాపురంలో రామ్‌చరణ్ సందడి!

## - ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయలో ప్రత్యేక పూజలు

## - బాబాయ్ జనసేన పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ప్రచారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త** : మెగాస్టార్ చిరంజీవి తనయుడు మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కోసం విచ్చేశారు. హీరో రామ్‌చరణ్ అభిమానుల కోలాహలం మధ్య పండుగ వాతావరణంలా కాసేపు సందడి చేశారు. శనివారం ఆయన తల్లి సురేఖ, మావయ్య అల్లు అరవిందులతో హైదరాబాద్ నుండి రాజమండ్రి విమానాశ్రయంకు వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా పిఠాపురం చేరుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న పాదగయ క్షేత్రంలో అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన పురూహితీక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. రామ్‌చరణ్, కొణిదెల సురేఖ, అల్లు అరవింద్‌లు దర్శనమనంతరం అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో నివాసానికి వెళ్లారు. అక్కడ నుండి గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో నిర్వహించి తలపెట్టిన జనసేన ర్యాలీలో అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి జనసేన పార్టీకి మద్దతు పలకాలని అభిమానులను కోరనున్నారు. రామ్‌చరణ్ వెంట ప్రముఖులు, తదితరులు ఉన్నారు.

# నంద్యాల వైఎస్సార్సీకి మద్దతుగా అల్లు అర్జున్ ఎన్నికల ప్రచారం



అభిమానులకు అభివాదం చేస్తున్న అల్లు అర్జున్

**నంద్యాల క్రైం, మే 11, ప్రభాతవార్త:** శనివారం నంద్యాలో సినీనటుడు అల్లు అర్జున్‌కు పట్టణ పురవీధుల్లో అభిమానులు, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున యువత అపూర్వ స్వాగతం పలికారు. రోడ్లకిరువైపులా పుష్పా, అల్లు అర్జున్ అంటూ చేతలు ఊపుతూ స్వాగతించారు.వేలాది మంది ప్రేక్షకులు, అభిమానులు, పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అంటూ నినాదాలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీనిహీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తను నంద్యాల వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించెందుకు నంద్యాలకు వచ్చినట్లు తెలిపారు.

ఆయనతో పాటు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, నాగిని రవిసింగారెడ్డి, ధరణిరెడ్డిలు ఉన్నారు.

# శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని స్వామి వారిని వేడుకున్నట్లు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబుతెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ రవీంద్రబాబు దంపతులు ధ్వజస్తంభానికి మొక్కారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# మంగళగిరి చేనేతకు పూర్వవైభవం లోకేష్‌తోనే సాధ్యం

## - ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**మంగళగిరి,మే 11,ప్రభాతవార్త** : మంగళగిరి చేనేతకు మరలా పూర్వవైభవం తీసుకురావడం నారా లోకేష్‌కే సాధ్యమని శాసనమండలి సభ్యురాలు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ అన్నారు. బిజేపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారా లోకేష్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక 8,9,21,22వార్డులోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి కాలనీ, సుందరయ్యనగర్ ,శ్రామికనగర్, సూర్యనారాయణ నగర్, ఆంజనేయకాలనీ, వీవర్స్ కాలనీ, సాయినగర్ లో జరిగిన ప్రచార ర్యాలీలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళు రాక్షస జగన్మోహనరెడ్డి పాలనలో చేనేత చిన్నాభిన్నమైందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం వారి ఉన్నతికోసం నిరంతరం శ్రమించే తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కుమార్డుగా నారా లోకేష్ మంగళగిరిలో పోటీ చేయడం మంగళగిరి ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

కనుమరుగువుతున్న చేనేతకు ప్రాణం పోయాలని నాయకుడు నారా లోకేష్ దానికి పరిపూర్ణమైన న్యాయం చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారికి ఆదాయ వనరులు సమృద్ధిగా లభించేందుకు పరిశ్రమ మనుగడకు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.

భవిష్యత్ తరాల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్నారని ఇలాంటి నాయకుడిని తప్పనిసరిగా మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక వేల మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను అత్యధిక వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు.

# వైఎస్సార్సీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

## - దుర్గాడ రోడ్‌షోలో పవన్ - ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** వైసిపి అరాచక పాలనకు చమరగీతం పాడాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. చేబ్రోలు గ్రామంలోని తన నివాసం నుండి జాతీయ రహదారి మీదుగా దుర్గాడ చేరుకున్న పవన్‌కు దారి పొడవునా జనసేన, టిడిపి కార్యకర్తలు, జనసేన వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజల రక్తాన్ని పన్నుల రూపంలో జలగల త్రాగుతున్న జగన్ అరాచక పాలనకు చమరగీతం పాడాలన్నారు. దుర్గాడ గ్రామంలో మిరప రైతులు వర్షాలకు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వైసిపి ప్రభుత్వం వారికి ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులందరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిఠాపురం నుండి పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల భవిష్యత్తుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పవన్‌ను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. పెద్ద సంఖ్యలో యువకులు మోటార్ సైకిల్‌పై పవన్ కాన్వాయ్‌ని అనుసరిస్తూ రోడ్‌షోలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు. ఈ సందర్భంగా భూహక్కు చట్టం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. పవన్ వెంట టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ ఎంపి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాదయాత్ర చేసిన పవన్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గాడలో రోడ్‌షో నిర్వహించిన అనంతరం కార్యకర్తల కోరిక మేరకు జనసేనాని పాదయాత్ర నిర్వహించారు. చేబ్రోలు గ్రామ శివారు దుర్గాడ మూడు రోడ్ల జంక్షన్ నుండి తను నివాసం ఉంటున్న ఇంటి వరకు పవన్ పాదయాత్ర సాగింది. సుమారు రెండు కిలోమీటరు పైగా పాదయాత్ర నిర్వహించిన పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. అడుగడుగునా మహిళలు పవన్‌ను ఆపి హారతులు ఇచ్చారు.

# ఎన్‌డిఎకు ఆర్‌పిఐ మద్దతు

## : కేంద్రమంత్రి రాందాస్ అథవాలే



మీడియాతో మాట్లాడుతున్న రాందాస్ అథవాలే

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త'** : 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ ఆర్‌పిఐ పార్టీ ఎన్‌డిఏకు మద్దతుగా నిలుస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి రాందాస్ అథవాలే తెలిపారు. తమ ఆర్‌పిఐ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా) పార్టీకి మద్దతు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లందరూ ఎన్‌డియే కూటమికి ఓటు వేయాలని రాందాస్ అథవాలే అన్నారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోడిపై ఆరోపణలు చేయడంలో వున్న నిజాలు ఓటర్లందరికి తెలుసునన్నారు. ఓటు రూపంలో వారికి సమాధానం చెప్తారన్నారు. విజయవాడ పార్లమెంట్‌లో పేరం శివనాగేశ్వరరావు యాదవ్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఈ రోజు ఏపిలోని పరిస్థితుల దృష్ట్యా మేము ఎన్‌డియే కూటమికి మద్దతు తెలుపుతున్నామన్నారు. అనంతరం విజయవాడ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరం శివనాగేశ్వరరావు మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాను పోటీనుండి విరమించుకుంటునన్నారు. తమ ఎన్నికలగుర్తు బ్యాలట్‌లో వుంటుందని, కానీ తమ మద్దతు దారులందరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలన్నారు.

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర.. బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:**జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన ఈ కుట్రకు సంబంధించిన స్టేట్ గార్డ్ విభాగానికి చెందిన ఇద్దరు కర్నల్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పన్నిన హత్యా ప్రణాళిక అమలులో వారిది అనుమానాస్పదం.

# పురం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో

## - రోడ్‌షోలో బాలకృష్ణ



బహిరంగసభలో ప్రసంగిస్తున్న బాలకృష్ణ

**హిందూపురం, మే 11 ప్రభాతవార్త** హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించినట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజున శనివారం సాయంత్రం నంది సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే రోడ్డులో జెవిఎస్ ప్యారడైజ్ వద్దకు రాగానే సీనియర్ నేత జెఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, వేణుగోపాల్, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా పేల్చి జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. రోడ్‌షో అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. హిందూపురం రెవెన్యూ డివిజన్ చేస్తామని, సోమందేపల్లి నుండి తూముకుంట వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటుకు కృషి చేస్తామని, పూలకుంట హైవే నుండి తూముకుంటకు ప్రత్యేక ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. ఉర్దూ డిగ్రీ కళాశాల, లేపాక్షి నాలెడ్జ్ హబ్ ద్వారా వేలాది మందికి ఉద్యోగాల కల్పన చేస్తామని హామి ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ పాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని మరలా చంద్రబాబును సిఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. రోడ్‌షోలో బాలయ్యతో పాటు ఆయన సతీమణి వసుంధరదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, గ్రీన్‌పార్క్ నాగరాజు, మంగేష్, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొడికొండ బాలాజీ, మండలాల కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సో చట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికావివాహనిరోధక చట్టంకిందకేసులునమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు.

కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు ...** చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్యలు కలుగు తాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

**నిమ్మ, చక్కెర స్క్రబ్..** చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనేలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వారట్ మాస్క్:** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి.

# తెల్ల మచ్చల సమస్యకు..



## త్యాగమూర్తి



స్వచ్ఛమైన అనురాగానందించే అమ్మ ప్రేమ ఆకాశమంత ఎత్తు !
ఏ కల్మషం లేని అమ్మ ప్రేమ సముద్రమంత లోతు!
తన బిడ్డల భవిష్యత్తు కోసం..
నిత్యం శ్రమించే శ్రామికురాలు అమ్మ
కన్న బిడ్డల ఉన్నతి కోసం..
నిరంతరం కృసి చేసే త్యాగమూర్తి అమ్మ
దైవానికి ప్రతిరూపం..
మానవత్వానికి మరో రూపం అమ్మ !

\- కాయల నాగేంద్ర

# 'భగవంతుని ప్రతిరూపం అమ్మ ఒకటే'




**అమ్మ భాషకు అందని గొప్ప భావం కనిపించే ప్రత్యక్ష దైవం. ఆది గురువు అమ్మ మంచి నడత, నడక నేర్పేది అమ్మ తల్లిని మించిన ప్రేమా మృత మూర్తి ఈ ప్రపంచంలోనే లేదంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రపంచం ఆధునికతతో తన రూపం మార్చుకున్న అమ్మ ప్రేమ అజరామజనం, ఎన్నటికీ చెరగని మధురానుభవం. అమ్మ ఆశీస్సులు కొండంత అండ. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుండెల్లో దాచుకొని కాపాడే మనసత్తత్వం కేవలం అమ్మకి మాత్రమే ఉంటుంది. ఈ సృష్టికి మూలమైన అమృతభాండం పంచే అనురాగం, మమకారం, ఆప్యాయత వెలకట్టలేని ప్రేమ అమ్మది.**

అందుకే ఆ నింగి కూడా తలవంచుతుంది అమ్మ పంచే అనురాగానికి సముద్రం కూడా చిన్న బోతుంది అమ్మ తనలో దాచుకున్న కన్నీళ్లను చూసి వెన్నెల కూడా దాసోహం అవుతుంది తన అందమైన ఆత్మీయతకి అమృతం కూడా అవసరం ఉండదు అమ్మ చేతి గోరుముద్దలకి అందుకే అమ్మలో సహనం, క్షమాగుణం, ఓర్పు, స్నేహం లాంటి అద్భుతమైన ప్రవృతులు సజీవంగా ఉంటాయి. అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమననం లేదు, అమ్మలేకపోతే ఈ సృష్టిలేదు. దేవుడు లేడనే మనిషి ఉంటాడు కానీ అమ్మ లేదనే మనిషి ఉండదు. మనిషి జీవితాంతం వెంట ఉండేది తల్లి ప్రేమే. ఈ ప్రపంచం తల్లికిచ్చిన గౌరవం వేరే ఏ బంధానికి ఇవ్వదు. తల్లి ప్రతిక్షణం తన బిడ్డ కోసమే పరితప్పిస్తూ ఉంటుంది. 10 నెలలు మెసి పాలిచ్చి పెంచి బిడ్డకు ఎన్నో సేవలు చేస్తుంది. ఆశలన్నీ ధారపోసి పెంచుకుంటుంది. అమ్మ ప్రేమ లో ఎలాంటి స్వార్థం ఉండదు. అహర్నిశలు కష్టపడుతుంది. ఎన్ని కష్టాఎదురైనా బిడ్డ సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. అందుకే ఈ లోకంలో అన్నింటి కన్నా అమూల్యమైనది. అతి మధుర మైనది అనంతమైనది అమ్మ అనురాగం మాత్రమే. ఎన్ని బం ధాలు ఉన్నా మాతృప్రేమలో ఉన్న అనుభూతి మాటలకందనంత గొప్పగా ఉంటుంది. ఇంత గొప్ప ప్రేమామృత మూర్తిని పూజించే రోజు ఎలా వచ్చిందో తెలుసుకుందాం. 'యాన్ మేరియా జార్విస్' అనే మహిళ అమెరికన్ సివిల్ వార్ టైంలో 'వార్ స్లోజర్స్'కి చాలా సేవలుచేసింది. అంతేకాకుండా 'మదర్స్ డే వర్క్స్ క్లబ్'ని స్థాపించి పబ్లిక్ హెల్త్ కోసం పనిచేశారు. ఆమె మరణించిన తర్వాత ఆమె కూతురు అన్న జార్విస్ తన తల్లి చేసిన సేవలకి గుర్తుగా మాతృదినోత్సవాన్ని సెలవు రోజుగా ప్రకటించమని 1905 నుంచి క్యాంపెయిన్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 1908లో తన తల్లిని గుర్తు చేసుకుంటూ మెమోరియలల్ సెయింటల్ యాండ్రోస్ మెథడ్రా లాజికల్ చర్చిలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవాన్ని జరిపారు. కానీ అధికారికంగా మాతృదినోత్సవం కోసం 1908లో పెట్టిన ప్రపోజల్‌ని రిజెక్ట్ చేసింది. యూఎస్ గవర్నమెంట్ ఆ తర్వాత 1911లో అధికారికంగా మాతృదినోత్సవాన్ని ప్రభుత్వం వారే ప్రకటించారు.



అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే రెండువ ఆదివారం రోజున మనమంతా మాతృదినోత్సవాన్ని జరుపుకుంటు న్నాము. మన సంస్కృతిలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని చెప్పారు. అంటే తల్లి తండ్రి, గురువు దైవంతో సమానం. మనం తల్లిని పూజిస్తాము దైవంతో సమానంగా చూస్తాం. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మని సృష్టించాడు. ఈ సృష్టిలోని జీవరాశులన్నింటి పుట్టకకు అమేనమూల కారణం. ప్రతి మనిషికి తొలి గురువు అమ్మ. మనం వేసే ప్రతి అడుగును నడిపించే మార్గదర్శి. దేవతా మూర్తులంతా కూడా అమ్మ ఆలనా పాలనలోనే అంతటివారయ్యారు. అందుకే స్వర్గం ఎక్కడుంది అంటే తల్లి పాదాల చెంతనే ఉంది అంటారు పెద్దలు. మనం ఈ భూమాత పొత్తిళ్లలోకి రావడానికి 9 నెలల ముందు నుంచే అమ్మ తన కడుపులో దాచుకొని కంటికి రెప్పలా కాపాడుతుంది మనల్ని. తాను పురటి నొప్పుల్ని పంటి బిగుపున భరిస్తూ మనకి అద్భుతమైన, అందమైన మాన జన్మనిస్తుంది. మనం ఆకలి అని అడగకముందే పాలిచ్చి లాలిస్తుంది. మనకి మాటలురాకపోయినా అర్థం చేసుకొని మన అవసరాలకు తెలుసుకొని అన్ని ప్రేమతో అందిస్తుంది. తీరుస్తుంది. మనం పాఠశాలకు వెళ్లకముందే ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. మనకి స్నేహతులంటే ఎవరో తెలియక ముందు మనతో స్నేహం చేసి ఆడిస్తుంది. లాలిస్తుంది. ప్రాణప్రదంగా చూసుకుంటుంది. ఇలా అమ్మ గురించి ఎంత చెప్పినా తరగని కావనయంగానే ఉంటుంది. దేవతలకు అమృతాన్ని పంచిన దేవుడు అంతకంటే కమ్మనైన ప్రేమామృతాన్ని అమ్మ ద్వారా మనకు అందించాడు. ఇంతకంటే అదృష్టం ఉంటుందా? ఈ జన్మకు అందుకే లోకమంతా ఓ వైపు ఉంటే/ అమ్మవైపు నేనుంటానంటాడు' ఓ కవి అమ్మ ఉంటే అన్ని ఉన్నట్టే. అందరూ ఉన్నట్టే. ఓదార్చిన, ఓ దారి చూపిన, బాధను తరిమిన, బాధ్యతను తెలిపిన బంగారు భవిష్యత్తును అందించిన అది అమ్మ దీవినే కొలిస్తేనే పలికేది ఆ దేవుడు కానీ పిలవకుండా పలికేదీ అమ్మ మనసు మాత్రమే అని ఓ కవి అన్నాడు. అమ్మ వంటిది అంత మంచిది అమ్మ ఒక్కటే అని మనసుని తట్టేలా మనసు కవి అన్నారు. అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అని మరో కవి వివరణ ఇస్తే, నేల మీద ఉదయించిన దేవతరా అమ్మ/ కన్నీళ్లు, చనుబాలు కలబోస్తే ఆజన్మ/ అంటూ తల్లికి వందనాలు చెప్పిన వారు ఒకరు. ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడగలరు అమ్మ అనే పాట కన్నా తీయని రాగం అని సరివెన్నల వారు కవితాత్మకంగా విరభూయించారు. పెదవే పలికిన తీయన మాటే అమ్మ/ కదిలే దేవత అమ్మ' అనే పాట మనందరి చెవుల్లో ఇప్పటికీ మారుమ్రెగుతూనే ఉంది. సినారె గారు సృష్టిలో అన్నింటికంటే ముందుండేది. ప్రథమ ప్రాధాన్యత పొందేది అమ్మే నని అద్భుతంగా వర్ణించారు. మరో సిని మహాకవిగారు అంటారు అమ్మంటే అంతులేని సొమ్మురా/ అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా/ అమ్మ మనసు అమృతమే చూడరా/ అమ్మ ఒడిలో స్వర్గమే ఉందిరా. అన్నారు. మరి నిజమే కదండీ అమ్మంటే అంతులేని సొమ్ము తరగని భాగ్యం. అమ్మ మనసు అమృత బాండం. ఇంకా స్వర్గ సౌఖ్యాలు అని అమ్మ బడిలోనే ఉంటాయని ఎంతో అద్భుతంగా చెప్పారు. అందుకే ఈ ప్రపంచంలో పూజించాల్సి న వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఆమె కన్న తల్లి. అమ్మను నమ్మినవాడు నేలను నమ్మినవాడు ఈభూమి మీదే స్వర్గన్ని చవి చూస్తాడని పెద్దల మాట. మాతృదేవోభవ అంటూ అమ్మని పూజిద్దాం, అమ్మ మనసు గెలుచుకుందాం. మాతృదినో త్సవ సందర్భంగా మాతృమూర్తులందరికీ శాల్యూట్.

\- పింగళి భాగ్యలక్ష్మి

# అపరాధ భావం లేకుండా..

**పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు.**



★ పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది.

★ పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

★ వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది.

★. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు. □

# సాయం చేద్దాం



'కాబట్టి నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా నీవు త్రాగుము నీ ఒంటెలకును నీళ్లు పెట్టెదనని యే చిన్నది చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకుకొరకు నీవు నియమించినదై యుండునుగాక..' (ఆది 24:14), 'త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్ల నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను' (1 రాజులు 17:10), 'యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను' (యోహాను 4:7). ఇక్కడ మూడు సన్నివేశాలు మనకు కనిపిస్తున్నాయి. మొదటిది అబ్రాహాము దాసుడైన ఎలీయెజెరు రిబ్కాను తాగేందుకు నీళ్లు ఇవ్వమని అడిగాడు. అలా అడిగినప్పుడు ఎవరైనా నీవు తాగుము, నీ ఒంటెలకు నీటిని పెట్టెదని చెబుతుందో ఆమె తన యజమానుడైన ఇస్సాకు భార్యగా ఉంటుందని దేవుడి సన్నిధిలో ప్రార్థన చేశాడు. ఆవిధంగా రబ్కా ఎలీయెజెరుకు, అతని ఒంటెలకు నీటిని ఇచ్చి, ఇస్సాకు భార్యగా అయ్యింది. రెండవ సన్నివేశం ఏలీయా సారెపతు విధవరాలిని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఆమె అతనికి నీటితోపాటు తినేందుకు రొట్టెను కూడా ఇచ్చింది. ఇలా ఇచ్చిన ఆ విధవరాలు కరవురోజులన్ని ఆమె, ఆమె కుమారుడు, ఏలీయా పోషించబడ్డారు. మూడవసన్నివేశం కొత్తనిబంధనలో యేసుప్రభువు సమరయనే సుఖారను ఊరికి వచ్చి, సమయర స్త్రీని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఈ సన్నివేశంలో యేసుప్రభువు సమరయ స్త్రీకి తాను ఎవరో బయలుపరచుకోవడం మాత్రమే కాక, ఆ ఊరిలోని వారందరినీ రక్షణలోకి నడిపించింది. దాహం తీర్చేందుకు నీటిని ఇచ్చిన రిబ్కా, సారెపతు విధవరాలు, సమరయస్త్రీ ఈ ముగ్గురు స్త్రీలు దీవించబడ్డారు. చరిత్రలో గొప్ప మహిళలుగా నిలబడ్డారు. అవును మనం చేసేసాయం చిన్నదే కావచ్చు. కానీ దానివల్ల గొప్ప మేలు, ఆశీర్వాదాలను మనం పొందగలం. 'బీదలను వెక్కిరించువాడు వారి సృష్టికర్తను నిందించువాడు' (సామెతలు: 17: 5). 'మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ల మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను' (మత్తయి 10: 42). ఈమాటను యేసుప్రభువే స్వయంగా చెప్పాడు. కాబట్టి చిన్నచిన్న సాయం గొప్ప దీవెనల్ని తీసుకొస్తుంది. మనం వేలు, లక్షల రూపాయల సాయం చేయలేకపోవచ్చు. కానీ మనతోటి సహోదరుడు ఇబ్బందుల్లో ఉంటే వారిని ఆదుకోవడం మన ధర్మం. భౌతికంగానే మనం సాయం చేయలేకపోవచ్చు. కానీ వారు కొన్నిసార్లు చెప్పుకోలేని సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉండొచ్చు. ఆరోగ్యసమస్యలు ఉండొచ్చు. ఒక్క ఫోన్‌కాల్‌తో వారిని ఓదార్చవచ్చు. వారి సమస్యలపై మనమూ భారం కలిగి, సాయం చేయాలి. అది మాటసాయం కావచ్చు, ప్రోత్సహించడం కావచ్చు, వారిగురించి ప్రార్థన చేయడం కావచ్చు. ఏదైనా మనకు చేతనైనంతమట్టుకు సాయం చేద్దాం. మేలైనది చేద్దాం. మనం చెడ్డవారమైనా దేవుడు మనల్ని ప్రేమిస్తూనే ఉన్నాడు. మనకు సాయం చేయకుండా ఆయన మౌనంగా వుండడం లేదు. మనల్ని ఆదుకుంటున్న దేవుడు, మనల్ని ప్రేమి స్తున్న ప్రభువులాగా మనం ఇతరులను ప్రేమిద్దాం, సాయం చేద్దాం.

\-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# సమోస రుచులు

**సమోస ఎప్పుడూ ఒకేతీరేనా? అంటే ఇలా వెరైటీగా ప్రయత్నించొచ్చు. పుట్టగొడుగులతో చేస్తే.. పొట్ట నిండాల్సిందే! చికెన్‌తో కలిపితే చిటికెలో ప్లేట్ ఖాళీ.. కూరగాయలు కూరితే మనం ఆవురావురుమన్నాల్సిందే.. రాగిపిండితో చేశారా? ఆ రుచికి సాగిలపడాల్సిందే.**

## ఆలూతో...



**కావాల్సినవి:** తగిన ఉల్లిపాయ-ఒకటి, తరిగిన పచ్చిమర్చి-మూడు, అల్లం తరుగు-చెంచా, ఆలూ-ఆరు, బఠాణీలు-పావు కప్పు, జీలకర్ర-అర చెంచా, కాజూ-గుప్పెడు, కిస్‌మిస్-ఏడెనిమిది, గరంమసాలా, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** ఆలుగడ్డలను శుభ్రంగా కడిగి కుక్కర్‌లో వేయాలి. ఇందులోనే బఠానీలను వేసి నాలుగైదు కూతలు వచ్చేవరకు ఉడికించాలి. ఇప్పుడు వీటిని చల్లార్చి పొట్టుతీసి మెదిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె పోయాలి. అది వేడయ్యాక జీలకర్ర, కాజూ కిస్‌మిస్ వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ, పచినచమర్చి ముక్కలు, అల్లం తరుగు కూడా కలిపి మరికాసేపు వేయిస్తేసరి. ఉల్లిపాయలు కాస్త గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత ఉడికించిన ఆలూ, బఠాణీలు కూడా వేసి కలపాలి. దీంట్లో గరంమసాలా, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. అంతే సమోసాలకు మసాలా కూర సిద్ధమైనట్లే. ఈ కూరను త్రికోణాకారంలో చుట్టుకున్న చపాతీలో పెట్టి అంచులు మూసే యాలి. వీటిని కాగే నూనెలో వేసి బాగా వేయించు కోవాలి. నరగీన్ చట్నీ టొమాటో సాస్‌తో తీసుకుంటే బాగుంటాయి.

## చికెన్‌తో...

**కావాల్సినవి :** చికెన్ ముద్ద-200గ్రా, నూనె-మూడు చెంచాలు, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చొప్పున, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, కారం-చెంచాన్నర, గరంమసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి-అరచెంచా చొప్పున, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కాస్తంత, నిమ్మ రసం-రెండు చెంచాలు.



**తయారీ:** పాన్‌లో నూనె పోసి వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. అల్లం వెల్లుల్లి ముద్ద జత చేయాలి. ఆ తర్వాత చికెన్ వేసి కలపాలి. దీంట్లో కారం, పసుపు, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర పొడి, తగినంత ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. చికెన్ ఉడికిన తర్వాత చివరగా కొత్తిమీర తరుగు వేసి కలిపేయాలి. ఈ మిశ్రమాన్ని వేరొక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఇప్పుడు చపాతీ పిండిని తీసుకుని కోడిగుడ్డు ఆకారంలో కాస్త మందంగా పూరీలా చేసుకోవాలి. దీంట్లో చికెన్ మిశ్రమాన్ని కూర్చి సమోసాలా చేయాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న సమోసాలను వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వీటిని టొమాటో కెచప్‌తో తీసుకుంటే చాలా రుచిగ ఉంటాయి.

## చీజ్‌తో ..



**కావాల్సినవి :** ఉడికించిన బంగాళాదుంపలు-రెండు, ఉడికించిన స్వీట్‌కార్న్-కప్పు, చీజ్ తురుము-100 గ్రా, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిర్చి-మూడు, కారం, జీలకర్రపొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నిమ్మరసం-రెండు చెంచాలు కొత్తిమీర తరుగు-కొద్దిగా.

**తయారీ :** పెద్ద గిన్నె తీసుకుని పై పదార్థాలనినంటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసుకుంటూ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సమోసా ఆకారంలోచేసిన చపాతీలో పెట్టి అంచుటు మూసేయాలి. దీన్ని వేడి వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి లోపలి పదార్థాలనీ ఉడికేలా చేయించుకోవాలి.

## పుట్ట గొడుగులతో..



**కావల్సినవి :** మష్రూమ్ తరుగు-కప్పు, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిరపకాయలు-మూడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కొద్దిగా, జీలకర్ర పొడి, చాట్ మసాలా, నిమ్మరసం-చెంచా చొప్పున, నూనె వేయించడానికి సరిపడా, ఉడికించిన బంగాళాదుంపలు-రెండు

**తయారీ :** పొయ్యి మీద పాన్‌పెట్టి నూనె వేసి పచ్చిమిర్చి, అల్లం తరుగును వేయించుకోవాలి. దీంట్లోనే సన్నగా తరిగిన మష్రూమ్‌ను వేసి కాసేపు వేయించాలి. దీనికి ఉడికించిన ఆలూ, ఉప్పు, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొద్దిగా నిమ్మరసం జత చేయాలి. చివరగా కొత్తిమీరను కూడా వేసి చక్కగా కలపాలి. దీన్ని చల్లార్చుకోవాలి. పొడి పిండి చల్లుకుంటూ పూరీలా చేసుకోవాలి. దీన్ని రెండు భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో ముక్కను తీసుకుని మష్రూమ్ ముద్దను పెట్టి సమోసాలా చేసుకోవాలి. దీన్ని కాగే నూనెలో వేస్తూ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించాలి.

## రాగిపిండితో..



**కావాల్సినవి :** రాగిపిండి-కప్పు, ఉల్లిపాయ ముక్కలు-అర కప్పు, ఉప్పు-తగినంత, జీలకర్ర-పావు చెంచా, అల్లం తరుగు, చింతపండు గుజ్జు-పెద్ద చెంచా చొప్పున, తరిగిన పచ్చిమిర్చి-రెండు, జీడిపప్పు, కిస్‌మిస్-ఏడెనిమిది చొప్పున, కీర ముక్కలు, బఠాణీ-అర కప్పు చొప్పున, పసుపు- చిటికెడు, బంగాళాదుంప-ఒకటి, నూనె-తగినంత వాము-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో రాగిపిండి, ఉప్పు, వాము, నూనె వేసిచపాతీ పిండిలా కలపాలి. దీన్ని పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో మరికాస్త నూనె వేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు, పసుపు, ఉప్పు, వాము, జీలకర్ర వేసి వేయించు కోవాలి. ఇందులోనే ఉడికించిన బఠాణీ, ఆలూ ముక్కలు, కీర ముక్కలు చింతపండు గుజ్జు వేసి మరికాసేపు వేయించాలి. చివరగా డ్రైఫ్రైట్స్ వేసి కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు రాగిపిండిని చపాతీలా చేసి డ్రైఫ్రూట్, ఆలూ మసాలా మిశ్రమాన్ని ఇందులో వేసి చివర్లు మూసేయాలి. ఇలా చేసుకున్న సమోసాలను డీప్ ఫ్రై చేసుకుంటే సరి. అవెన్‌లోనూ బేక్ చేసుకోవచ్చు. □

## చెలి చిట్కా

బెల్లంతో వేరుగ శగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలా చేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబవు □




# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)
లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీఅభ్యర్థి డికె అరుణకు మద్దతుగా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, భువనగిరి, చేవెళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యంపై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపుసగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మిడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శిలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించారు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శనివారం సాయంత్రం ముగించుకున్నారు. ఆగస్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్టు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీయాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాలసందర్భంగా వాడినభాషలపై అటు కేసిఆర్‌కు, ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

### సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవుతూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చేందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెస్సేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌ను బయల్దేరిన మోడీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణంఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దుకావని సాక్షాత్తూ ప్రధాని మోడీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయడంతో పాటు ఏకగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పతాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను ప్రచారానికి వినియోగించుకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి, బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజస్కందాలపై వేసుకొని ప్రచారాలు నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీన తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్దాటిని ప్రజలలో ఆయనకున్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపించింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడ పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంటర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టించాయి.



# కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతున్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కడుపు నింపడానికి చాలడం లేదు. వర్షాధారంగా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించడమే నిలిపివేసారు. కాస్త ఆర్థికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోట, కర్భూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చీ, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా డిల్లీ మార్కెట్‌లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోట పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైనే పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎపుడో పదేళ్లకొకసారి గిట్టుబాబుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే అశతో టమోట సాగు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీయంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణ దుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మిదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి అవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి టి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి బి.టి.ఫక్కీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మిదేవి 4,742 ఓట్లతో విజయం సాధించారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాంబ 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు. 2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు. 2009లో జనరల్ క్యాటగిరీగా మారడంతో తొలిసారిగా జరగిన ఎన్నకల్లో కాంగ్రెస్అభ్యర్థి నీలకంఠాపురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంతరాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిపి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



### హోరాహోరీగా పోటీ :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగించిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పోటీ చేస్తుండగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికేతరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించనున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో బిసిలు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బిసికి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె)
దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది. 2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియో జక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కా ంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగి నప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్ధన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయిన్పటికి బీసీ జనార్ధన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 2014లో తలపడిన బీసీ, కాటసాని లు మరోమారు అదే పార్టీ లో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాటసాని ప్రజలకు అందుబాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తూ గతానికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతున్నారు. అలాగే బీసీ





# ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు)
ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశాలోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవరాయలు 18నెలల పాటు కొనసాగించి దుర్భేధ్యమైన కోటను వశపరచుకున్నాడు. గజపతులు, విజయనగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటిలో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించబడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తిగా కనుమరుగై పోయాయి. 1955లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్‌పార్టీ తరపున, 1962లో కాసం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎం.ధనేకుల నర్సింహం, 1972లో పొన్నుబోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుష్పవరపు వెంకయ్యనాయుడు, 1985లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగు దేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షంగా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స ంతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుందో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.







# పుంగనూరులో త్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు)
రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియోజక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందోళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకోవడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందోబస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసులను కాదని, తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టుకుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసుల వంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నికయిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాథరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నికయ్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నికయ్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గరిమధ్యన పుంగనూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానంగా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం, ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన రాళ్ళదాడుల ఘటనలు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ, సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గరు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రారెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్దంగా ఉన్నానని, దౌర్జన్యాలు, అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరఫున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను, మనశ్శాంతిని కొల్లగొడుతున్నాయని, సుస్థిర అభివృద్దికి తనకు మద్దతివ్వాలని కోరుతూ, దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్దపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.










తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com  WWW.VAARTHA.COM



విజయవాడ  : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00



# తెలుగు జాతి లక్ష్యం... నినాదం
# వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి



అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో
ప్రగతి వెలుగులు నింపేందుకు... రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లేందుకు మోదీ గ్యారెంటీ -
బాబు ష్యూరిటీ - పవన్ సిన్సియారిటీతో కూడిన డబుల్ ఇంజన్ సర్కార్‌ను తెచ్చుకుందాం

## బాబు ష్యూరిటీ

- యువతకు **20 లక్షల ఉద్యోగాలు** / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి **రూ.15,000**
- ప్రతి రైతుకు ఏటా **రూ.20,000** ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు **రూ.1500** (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి **ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు**
- మహిళలకు **ఉచిత బస్సు ప్రయాణం**
- నెలనెలా ఇంటివద్దకే **రూ.4000 పింఛన్**
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు **50 ఏళ్లకే పింఛన్**
- జూలై 2024లో ఇంటివద్దకే **రూ.7000 పింఛన్**

## మోదీ గ్యారెంటీ

- ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను బలమైన ఆర్థికశక్తిగా అభివృద్ధి చేస్తాం
- **ఏపీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు** చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పారదర్శకంగా ప్రభుత్వ నియామకాలు. రాష్ట్రంలో **ఉన్నత విద్యాకేంద్రాల ఏర్పాటు**
- అణగారిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- **ముద్ర యోజన :** మహిళల స్వయం ఉపాధికి, వ్యాపారాలకు 20 లక్షల వరకు రుణాలు
- **విశ్వకర్మ యోజన :** చేతి వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, పూచీకత్తులేని రుణాలు, మార్కెటింగ్ సాయం
- విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు **సూర్య ఘర్ పథకం**
- మధ్యతరగతి వారి **సొంతింటి కల నెరవేరుస్తాం**

LAND TITLING ACT
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
ప్రజల ఆస్తులకు రక్షణ

No. 1712/Elec.A/A2/2024-75

# ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం

12-5pg-II-2exHMNWJQE.qxd:12-5pg-II-2exHMNWJQE.qxd 01/01/01 8:20 AM Page 1





శనివారం తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు జ్ఞాపికను అందజేస్తున్న నారా లోకేష్

## దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

>> రోడ్డుషో, బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలో కటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనం పలికారు. రోడ్డుషో కొనసాగిన ప్రాంతాల్లో ఇరువైపులా జనం వేచివుండి భారీ స్వాగతం పలికారు. వైఎస్ జగన్ చేతినుండి రాష్ట్రాన్ని, రాష్ట్రప్రజలను కాపాడుకోవడానికి కూటమి పార్టీ ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ళుగా కొనసాగుతున్న ఆటవిక రాజ్యానికి చెక్‌పెట్టాలని నడ్డా జనానికి పిలుపునిచ్చారు. తిరుపతిలో భూమన కుటుంబానికి ఓటేస్తే తిరుపతిని అమ్మేస్తారని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా తీసుకురాలేని పరిస్థితిలో గత వైసిపి ప్రభుత్వం సాగిందన్నారు. అంతటా అక్రమాలు, అవినీతిగా మారిందని, ప్రజలు చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. తిరుపతి అభివృద్ధిని ఎన్‌డిఎ అన్ని విధాలా చేసి చూపిస్తుందన్నారు. మోదీ గత పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని, నేరుగా రైతుల ఖాతాలకు మోదీ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు కూటమికే ఉన్నాయని నడ్డా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సభలో బిజెపి తరపున తిరుపతి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న వరప్రసాద్, తిరుపతి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా జనసేన తరపున కూటమి నుండి పోటీచేస్తున్న ఆరణి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

>> లారీ ఢీకొట్టింది. బోల్తాపడిన టాటా ఏస్ వాహనంలో 7 అట్టపెట్టెల్లో నగదును స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. కెమికల్ పౌడర్ బస్తాల మధ్య నగదు తరలిస్తున్న ఈ వాహనం హైదరాబాద్ నుంచి ద్వారపూడి వెళ్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో వ్యాను డ్రైవర్ వీరభద్రరావుకు స్వల్పంగా గాయాలయ్యాయి. పోలీసులు నగదును వీరవల్లిల టోల్ ప్లాజా వద్దకు తరలించగా టోల్ ప్లాజా వద్దకు ఫ్లయింగ్ స్క్వాడ్ వెళ్లి నగదును లెక్కించారు. 7 అట్టపెట్టెల్లో మొత్తం 7 కోట్ల రూపాయలు ఉన్నట్లు డీఎస్పీ రామారావు తెలిపారు. హైదరాబాద్‌లోని నాచారం రసాయన పరిశ్రమ నుంచి మండపేటలోని మాధవి నూనె మిల్లుకు నగదు తరలిస్తున్నారని చెప్పారు. నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించామన్నారు.

# ఇది కురుక్షేత్ర సమరమే

>> విసిరారు. రాయలసీమకు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందనే విషంపై ఎన్నికల అనంతరం సైతం తాను చర్చకు సిద్దమని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరుగా నిలిస్తే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్‌ను ఏర్పాటు చేసి పలు పరిశ్రమలు తీసుకువచ్చారని, అలాగే ప్రధానిగా వాజ్‌పేయి వున్న సమయంలో మలేషియాలో తాను చూసిన రోడ్ల తరహాలో రోడ్లు వేయాలని నిర్ణయించి నేషనల్ హైవేను ఆధునీకరించడానికి ఆయన చేత ఒప్పించి మొదటి నేషనల్ హైవేను రాయలసీమ జిల్లాకు తీసుకువచ్చిన ఘనత తనదన్నారు. అలాగే అప్పటి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి టెలికమ్యునికేషన్‌లో డీరెగ్యులైజేషన్ తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చానన్నారు. అలాగే టెక్నాలజీ ఒక్కటే వుంటే సరిపోదని భావించి 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పలు ప్రాజెక్టులు నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ ఐదేళ్ళ పాటు తాను ముఖ్య మంత్రిగా వుంటే చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజర్వాయర్ నుండి నీటిని తీసుకువచ్చి సస్యశ్యామలం చేసివుంటానన్నారు. ఈ ఐదేళ్ళుగా చిత్తూరు జిల్లాకు ఒక్క చుక్క నీటిని సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకురాలేదని విమర్శించారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ తరహాలో వేసి తన నియోజకవర్గం కుప్పంలో కృష్ణా నదీ జలాలు తీసుకురావడానికి గేట్లు తీశారని సిఎం వైఎస్ జగన్ విమానం ఎక్కగానే నీళ్ళు ఆగిపోయాయని ఎద్దేవా చేశారు. చిత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి తాను వస్తే తనను విమానాశ్రయం నుండి వెనక్కి పంపారని దీనికి మొత్తం రానున్న రోజుల్లో వడ్డీ చెల్లించాల్సివుంటుందని ప్రతిపక్ష నేత వైకాపా నాయకులకు ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లాలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పదవులు అన్ని తనకే వుండాలని కొడుకు ఎంపీ, సోదరుడు ఎమ్మెల్యే, కాంట్రాక్టు పనులు మొత్తం తానే చెయ్యాలని భావించి దోపిడి చేశారని ఆరోపించారు. వైకాపా నాయకులు చేసిన దోపిడిని తిరిగి కక్కించే వరకు తాను నిద్రపోనని ఆయన శపథం చేశారు. మహిళలు, యువత, చిరుద్యోగులు, వ్యాపారులు రోడ్డెక్కారని వీరందరి లక్ష్యం సిఎం వైఎస్ జగన్‌ను గద్దె దింపడం ఒక్కటే అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంపై కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే ఒక్క స్థానం అయినా బలిజ సామాజిక వర్గానికి వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. అలాగే చిత్తూరు జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి ఒక్క స్థానం అయితే వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లాలో రెడ్డి సమాజిక వర్గానికి నాలుగు స్థానాలు కేటాయించిందని దీనిని చూసి ఏ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందనే విషయంను ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్ట తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, సిట్టింగ్ ఎమ్మెల్యే, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ మేయర్ కఠారి హేమలత, దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు తనయుడు డిఎ శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు డికె బద్రీనాథ్, తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం నంద్యాల ప్రజాగళం సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

# సైకో పాలనకు చరమగీతం పాడుదాం

### తొలి సంతకం మెగా డిఎస్సీపైనే
### వికలాంగులకు ప్రతినెలా రూ.6వేలు పెన్షన్
### సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
### నంద్యాల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కూటమిని అధికారంలోకి ప్రజలు తెచ్చి సైకో పాలనను తరమికొట్టాలని అధికారంలోకి వచ్చిన తరువాత తొలి సంతకం మెగా డిఎస్సీపైనే పెడతానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9 గుర్తు వస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితో హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను, రాత్రి అరెస్టు చేసి జైలు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అగుతే ఎల్లుండి సైకో జగన్‌ను ఇంటిపంపే రోజు అని సైకోని వదిలించుకోవడానికి మీరందరు సిద్దమా అని ప్రజలచే పలికించారు. నామీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా..? జైలులో నన్ను చంపుతామా బెదించారు. అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వారు ఏవరి మేడకు వారు ఊరివేసుకోవాల్సి వస్తుందన్నారు. నేను ఎప్పుడు ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ అర్డర్ సక్రమంగా నడిపించాను. తిరుపతి వద్ద 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వరస్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచి గెలిచి వచ్చిన నేను ఈసైకోకి భయపడతానా అన్నారు. హైదరాబాద్ అంతా అభివృద్ధి జరగడానికి కారణం ఏవరు? ఇప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే అన్నారు. మీరు వాడుతున్న సెల్‌ఫోన్లు తీసుకువచ్చాను. సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని చెబుతున్నారని విమర్శించారు. అమరావతిని ప్లాన్ చేశాను హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకొని అమరావతిని రాజధానిగా చేయాలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటకాలు అడుతున్నారని జగన్ విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టిడిపి పార్టీ అని పేర్కొన్నారు. నంద్యాలకు బై ఎలక్షన్‌కు వచ్చి రోడ్లు వెడెల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను ఐదు సంవత్సరాలు అయిన నేను కట్టిన ఇళ్ళకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకు ఇవ్వలేదు. కరెంటు స్థంబాలు, స్మశానాలను కూడ వదలిపెట్టకుండా ఈ రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకొని నేను మొత్తం మార్చేశానని చెపుతున్నాడన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చారు. బుగ్గలు నిమిరాడు, తలపై ముద్దులు పెట్టాడు, అధికారంలోకి వచ్చిన తరువాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకేనేమో ఇదేం ఖర్మ అని కార్యక్రమంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డానన్నారు. వీరికి కూల్చడం తెలుసు కానీ, కట్టడం తెలియదన్నారు. విధ్వంసం మొదలైంది మా ఇంటిపక్కనున్న ప్రజావేదిక కూల్చివేతతోనే అప్పటి నుండి ఈ సైకో జగన్‌రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చివేస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మీకు విధ్వంసం పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి డ్రగ్స్ కావాలా. నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? గతంలో రూ.40 వుండే క్వాటర్ బాటిల్ ఈరోజు రూ.200 అయింది ఆది కూడ జె ట్యాక్స్‌తో జె బ్రాండ్ మద్యం చిన్న చిన్న కోట్లులో కూడ అన్‌లైన్ పే మెంట్ విధానం ఉంది. మరి మందు షాపుల్లో ఎందుకు లేదన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత జె బ్రాండ్ రద్దుచేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతా, ధరలు కూడ నియంత్రిస్తా, కరెంటు బిల్లు నియంత్రణ చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. మళ్లి ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లి కష్టాలే అన్నారు. గతంలో బాబాయ్ శవంతో శవ రాజకీయం చేశారన్నారు. కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ప్రజలకు వద్దు మీకు సంక్షేమం కావాలన్నారు. మీ కోసం నేను ఒక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చారు. చిలకలూరు పేట సభలో జగన్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ వల్ల ఏవరికి అభివృద్ధి లేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడ మీ అకౌంట్‌లకు డబ్బు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్నిగంటలు పడుతుందో అన్నారు. 99 శాతం హామిలు పూర్తిశాడంటా, అక్కలకు, చెల్లెలకు ఇళ్లు కట్టించారటా, టిడిపి వచ్చిన తరువాత సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి పేదవారికి పంచుతానని హామి ఇస్తున్నానన్నారు. నామిత్రుడు పవన్‌కళ్యాణ్ సీని రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ నిజమైన హీరో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని ప్రజల హార్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఈరోజు మీకోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చామని ఈవన్ని అమలు చేసి తీరుతామన్నారు. మీ భూమి మీది కాదంటా జగన్ భూ హక్కు చట్టం కింద మీకిచ్చారంటా మీ భూమి పాస్‌పుస్తకం రాజముద్ర ఉండాలి. లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫోటో కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బకొడితే జగన్‌రెడ్డి గూబ గుయ్యి అనాలి. అన్నక్యాంటిన్లు, దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ కూడ తీసుకువస్తున్నామన్నారు. పార్లమెంటులో దొంగ ఓట్లు వేసి ఏవరు పాస్‌చేశారు. మాదిగలకు కూడ ఏబిసిడి క్యాటగిరి పెట్టి న్యాయం చేస్తా బీసీ డిక్లరేషన్ ఇస్తానని హామి ఇచ్చారు. రేపు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కుటుంబ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టిడిపి అభ్యర్థిఫరూక్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వైఎస్ఆర్‌బిడ్డ షర్మిలను ఆదరించండి: విజయమ్మ

**పులివెందుల, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిళారెడ్డిని ఓటర్లను ఆదరించాలని వైఎస్ విజయమ్మ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ వీడియో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కుమార్తె వైఎస్ షర్మిళారెడ్డిలు ఇరువురు వేర్వేరు పార్టీలలో ఉండి ఎన్నికల బరిలో ఉండడంతో ఎవరికీ ప్రచారం చేయలేని పరిస్థితుల్లో వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిన విషయం తెలిసిందే. ప్రచారాలలో వైఎస్ఆర్ నిజమైన వారసురాలు తానేనని షర్మిళ చెప్పుకుంటున్న నేపథ్యంలో వైఎస్ విజయమ్మ



వీడియో విడుదల చేయడం సంచలనం రేకెత్తిస్తోంది. వీడియోలో కడప ప్రజలు, దివంగత నేత వైఎస్ఆర్‌ను ఎంత గానో ఆదరించారని, అదే విధంగా వైఎస్ఆర్ బిడ్డ షర్మిళను కూడా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 319852
2nd Prize Rs.7000/- 03938
3rd Prize Rs.3500/-
10213 14013 22628 25658 54140
61924 69073 70321 80740 81771
4th Prize Rs.200/-
0295 0891 1403 2307 2574 5008 7770
8200 8211 9390
5th Prize Rs.100/-
1265 4479 6966 7372 7686 8044 8159
9365 9663 9705
6th Prize Rs.50/-
0220 1585 2673 4009 5941 7976 9473
0221 1595 2884 4041 6183 8092 9489
0293 1645 2946 4148 6380 8180 9490
0376 1672 3105 4296 6624 8419 9514
0385 1837 3270 4389 6793 8445 9522
0558 1934 3287 4579 6905 8476 9537
0597 1955 3290 4812 6976 8545 9652
0708 2018 3304 4943 7049 8819 9734
0714 2108 3340 5081 7106 8836 9750
0754 2215 3391 5152 7414 9022 9817
0921 2286 3451 5539 7423 9119
1115 2302 3517 5583 7451 9157
1159 2339 3647 5625 7476 9274
1168 2374 3709 5637 7850 9376
1328 2443 3778 5774 7895 9463

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 488499
2nd Prize Rs.7000/- 67849
3rd Prize Rs.3500/-
16985 20679 31941 33555 41877
43554 59507 61072 65580 76778
4th Prize Rs.200/-
1034 1091 1475 4339 4752 6350 6759
7706 8911 9074
5th Prize Rs.100/-
0456 1671 3443 3714 5957 6993 8152
8268 9318 9659
6th Prize Rs.50/-
0076 2557 4327 5722 6478 7646 8889
0110 2578 4390 5735 6524 7685 9066
0272 2642 4503 5874 6609 7761 9178
0532 2808 4546 5891 6663 7793 9280
0869 2827 4560 5894 6769 7873 9295
1065 2991 4704 5946 6795 7905 9502
1102 3020 4826 6022 6819 8040 9526
1243 3655 5031 6114 6822 8059 9640
1262 3657 5238 6122 6824 8062 9765
1682 3797 5296 6154 6837 8135 9901
1741 3804 5357 6179 6870 8142
2029 3840 5430 6188 6923 8421
2108 4017 5524 6197 7202 8522
2361 4207 5545 6254 7248 8627
2436 4280 5583 6373 7457 8729

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 169593
2nd Prize Rs.7000/- 62452
3rd Prize Rs.3500/-
07129 16310 27975 38436 49412
55776 73008 83044 95492 96971
4th Prize Rs.200/-
0938 1923 1969 2693 2748 5091 5125
5874 6726 7286
5th Prize Rs.100/-
0071 1482 2494 4917 4930 5334 5442
6288 7904 9003
6th Prize Rs.50/-
0013 1842 3075 5030 6306 7866 9013
0112 2380 3131 5239 6493 7977 9025
0181 2574 3282 5243 6556 8063 9218
0226 2644 3359 5389 6610 8173 9311
0504 2690 3365 5401 6846 8236 9479
0800 2697 3455 5580 6967 8269 9481
1009 2708 3501 5913 7031 8341 9569
1016 2724 3903 5918 7163 8468 9656
1044 2753 4035 5960 7384 8552 9731
1362 2766 4048 5973 7493 8628 9778
1437 2848 4157 6019 7534 8740
1481 2898 4603 6144 7569 8785
1606 2943 4687 6206 7631 8813
1633 2951 4929 6238 7636 8819
1657 3054 4961 6262 7726 9006

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 972518
2nd Prize Rs.7000/- 93094
3rd Prize Rs.3500/-
48402 49640 52284 55971 63247
64670 72116 83232 85667 90186
4th Prize Rs.200/-
0463 1358 2367 4034 4631 6225 7621
7841 8479 8572
5th Prize Rs.100/-
0532 0836 1654 2103 2401 3677 5260
6721 6919 8279
6th Prize Rs.50/-
0016 1526 3041 4734 6201 7187 9258
0029 1653 3155 4740 6236 7508 9333
0290 1656 3249 4747 6327 7633 9366
0311 1702 3519 4775 6355 8059 9370
0439 1723 3652 4814 6487 8114 9440
0661 1796 3806 4912 6529 8165 9441
0833 1805 3862 5060 6547 8344 9529
0834 2080 3867 5061 6715 8412 9801
0860 2287 3879 5145 6824 8481 9917
1127 2467 4005 5228 6933 8793 9926
1256 2583 4008 5281 6971 8865
1298 2597 4020 5904 7074 8914
1365 2804 4151 5972 7079 9000
1404 2815 4302 5974 7080 9012
1475 2889 4628 6141 7130 9180

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 541627
2nd Prize Rs.7000/- 27971
3rd Prize Rs.3500/-
05513 33714 36641 38358 44842
45987 55357 59240 95816 99334
4th Prize Rs.200/-
1196 1230 1298 2852 3162 3481 4668
7309 7614 8803
5th Prize Rs.100/-
2985 5655 6148 7771 8387 8909 9232
9448 9733 9916
6th Prize Rs.50/-
0388 1985 3113 4028 5339 7223 9119
0564 1989 3321 4116 5364 7226 9161
0575 2130 3337 4435 5485 7316 9253
0601 2246 3380 4446 5623 7735 9338
0744 2267 3390 4495 5873 7972 9570
0775 2411 3400 4592 5947 8129 9586
1034 2432 3429 4646 6038 8189 9616
1217 2482 3464 4651 6058 8210 9691
1329 2657 3474 4671 6301 8214 9749
1356 2691 3609 4745 6529 8241 9775
1392 2725 3865 4867 6576 8381
1590 2736 3907 4877 6659 8820
1608 2858 3976 4890 6680 8938
1615 3012 4016 4956 6893 9002
1798 3087 4025 5126 6957 9073

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 768296
2nd Prize Rs.7000/- 27037
3rd Prize Rs.3500/-
10049 22311 23160 23764 36716
36808 38790 39804 41545 60234
4th Prize Rs.200/-
0752 3532 4945 5300 5357 6193 7155
8223 9255 9691
5th Prize Rs.100/-
0692 1047 1145 2302 4516 4672 6564
7680 8594 9795
6th Prize Rs.50/-
0156 2133 3211 4513 6241 7243 9025
0360 2157 3260 4604 6297 7284 9173
0447 2194 3332 4678 6306 7796 9238
0572 2255 3336 4733 6339 7806 9282
0862 2326 3434 4890 6644 8049 9305
0874 2332 3454 5063 6672 8095 9519
0981 2412 3481 5544 6732 8099 9635
0987 2484 3518 5579 6768 8144 9859
1160 2496 3535 5665 6788 8492 9922
1174 2600 3697 5708 6813 8506 9934
1470 2873 3872 5727 6829 8519
1486 2889 4035 5739 6853 8532
1490 2935 4307 5797 6891 8562
1726 2945 4344 5883 7168 8668
1979 3037 4427 5943 7198 8687

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 131741
2nd Prize Rs.7000/- 12114
3rd Prize Rs.3500/-
32361 37320 37703 42915 62042
65319 78226 89510 95285 97928
4th Prize Rs.200/-
0119 3203 3587 3836 4908 7207 8735
8770 9045 9141
5th Prize Rs.100/-
0267 1691 3500 5266 5296 5385 6996
7381 8174 8531
6th Prize Rs.50/-
0046 1806 3163 4643 6357 7467 8955
0200 1828 3228 4685 6367 7475 9048
0208 2047 3252 4689 6388 7784 9102
0253 2143 3363 4743 6426 7964 9317
0659 2324 3395 4899 6533 8005 9381
0758 2538 3420 4914 6590 8069 9504
0911 2567 3909 5246 6615 8121 9512
1044 2586 3913 5404 6806 8167 9749
1073 2591 3933 5498 6925 8230 9828
1086 2624 3983 5539 6929 8346 9871
1106 2741 4130 5714 6967 8417
1188 2888 4150 5968 6990 8478
1323 2948 4417 6106 7156 8526
1474 3012 4512 6222 7263 8827
1780 3087 4530 6347 7418 8950

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 843994
2nd Prize Rs.7000/- 87086
3rd Prize Rs.3500/-
00403 11367 16327 20322 30961
55522 56867 60380 61784 97303
4th Prize Rs.200/-
0909 3009 4156 5072 5117 5217 7282
7347 8757 9338
5th Prize Rs.100/-
0394 0519 0865 1090 2680 2983 4942
7179 7295 8605
6th Prize Rs.50/-
0051 1380 2996 4336 5651 7365 8959
0175 1430 3049 4431 5694 7386 9017
0205 1534 3068 4571 5997 7610 9058
0225 1557 3130 4626 6152 7706 9088
0442 1680 3135 4843 6196 7724 9189
0535 2026 3138 5059 6290 7830 9197
0550 2136 3208 5076 6361 7904 9319
0553 2174 3216 5237 6378 8025 9559
0608 2237 3306 5240 6549 8094 9805
0822 2350 3322 5281 6807 8114 9907
0830 2420 3441 5399 6953 8179
0943 2699 3809 5449 7169 8379
0991 2810 4065 5461 7265 8454
1017 2859 4110 5485 7294 8609
1168 2919 4164 5554 7338 8946

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 223435
2nd Prize Rs.7000/- 49835
3rd Prize Rs.3500/-
02373 07058 11710 13500 21742
28393 32065 47557 64368 95430
4th Prize Rs.200/-
1252 1804 2495 2745 3088 5529 5797
6375 7860 9238
5th Prize Rs.100/-
0128 2490 4842 5134 7345 7748 8178
8195 8841 9315
6th Prize Rs.50/-
0205 1775 2942 4210 5676 7785 9130
0375 1821 3052 4223 6187 7818 9175
0391 1840 3268 4247 6390 8052 9369
0470 1951 3290 4331 6490 8135 9414
0519 2055 3383 4357 6711 8223 9429
0583 2162 3411 4388 6816 8318 9501
0589 2193 3512 4404 6846 8332 9652
0644 2255 3670 4737 6974 8473 9725
0902 2438 3791 4862 7104 8478 9751
1098 2497 3892 5146 7215 8618 9805
1260 2762 3958 5299 7316 8660
1294 2778 4011 5320 7434 8862
1485 2782 4085 5404 7524 8880
1609 2800 4115 5452 7570 8885
1677 2843 4165 5520 7642 9007

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 658826
2nd Prize Rs.7000/- 89338
3rd Prize Rs.3500/-
25589 26428 50402 56505 71965
72654 84760 85483 86974 89604
4th Prize Rs.200/-
0232 1187 1291 1514 3717 3996 4095
6927 7432 8670
5th Prize Rs.100/-
0870 1306 3503 5114 5581 6198 7299
7333 7888 9912
6th Prize Rs.50/-
0105 1822 2747 4494 6139 8315 9362
0157 1876 2845 4803 6164 8341 9370
0249 1948 2983 4931 6205 8437 9465
0274 1952 3091 4949 6539 8631 9481
0410 1996 3137 4969 6657 8678 9485
0442 2113 3207 5004 6882 8727 9504
0691 2161 3334 5084 6949 8819 9649
0738 2331 3365 5403 7205 8843 9658
0770 2363 3702 5429 7598 8965 9705
0952 2378 3748 5459 7616 9029 9876
1406 2416 3769 5642 7736 9071
1553 2434 3771 5803 8042 9143
1561 2599 4371 5828 8161 9163
1629 2741 4383 5931 8243 9176
1761 2746 4489 6097 8250 9301

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 436571
2nd Prize Rs.7000/- 23467
3rd Prize Rs.3500/-
16371 27687 32989 43468 53219
56755 62346 74559 84612 96703
4th Prize Rs.200/-
0608 1632 2952 2961 4726 5789 6490
6804 8028 8581
5th Prize Rs.100/-
2182 2187 3916 4404 5847 7004 7841
8280 8659 9290
6th Prize Rs.50/-
0045 1451 3140 4432 5554 7195 8389
0098 1498 3182 4538 5658 7272 8548
0108 1514 3233 4568 5731 7288 8930
0287 1635 3241 4580 5909 7408 9115
0298 1647 3481 4601 5943 7452 9251
0389 1716 3727 4784 6032 7506 9410
0414 1794 3756 4858 6040 7553 9432
0415 2053 3856 5065 6114 7629 9471
0692 2100 3884 5086 6115 7632 9527
0920 2257 3903 5146 6130 7909 9994
1018 2512 3929 5215 6148 7981
1065 2533 3948 5222 6213 7992
1111 2575 4146 5326 6308 8059
1160 2906 4221 5332 6317 8204
1227 2915 4393 5510 6335 8354

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 681468
2nd Prize Rs.7000/- 98236
3rd Prize Rs.3500/-
13994 25812 35831 49762 51254
58873 67945 72378 87439 93605
4th Prize Rs.200/-
0637 1103 1981 3650 3941 4332 5821
7375 8350 8770
5th Prize Rs.100/-
1366 3083 3201 4378 5207 6269 7186
7602 8079 8774
6th Prize Rs.50/-
0046 1170 2872 4412 6447 7519 9132
0235 1238 2876 4589 6503 7549 9244
0255 1270 3191 4730 6514 7552 9436
0391 1382 3204 4748 6592 7566 9544
0456 1481 3281 4824 6782 7572 9550
0694 1524 3422 4956 6798 7679 9574
0822 1598 3453 4990 6914 7870 9623
0824 1755 3508 5027 7020 8064 9650
0871 1840 3728 5051 7034 8095 9768
0989 2294 3772 5080 7115 8198 9822
1024 2374 3789 5222 7117 8268
1102 2451 3844 5366 7305 8269
1135 2505 3870 5673 7416 8354
1139 2718 4215 6008 7452 8406
1162 2819 4246 6214 7501 8475

## 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

>> ముందు బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులను మారుస్తున్నారని, వారి రెక్కలనుకత్తిరించేచర్యలుచేస్తున్నారన్నారు. మనదేశం చాలా పాతదని ఎప్పుడైతే ఒక నియంత దేశాన్ని అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించారో ప్రజలు వారినినిర్మూలించారని తెలిపారు. ఈరోజు మళ్లీ ఒక నియంత ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అంతంచేయాలనుకుంటున్నారని, నేను ఒక్కడినే పోరాడలేను అందుకే 140 కోట్లమందిప్రజలను అడిగేందుకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

## మూగబోయిన మైకులు

>> శ్రీనివాసరెడ్డి శనివారం నగరంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. సాయంత్రం కనివిని ఎరుగని రీతిలో 33,37 వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే దామచర్ల జనార్ధన్ ఈ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కూడా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. ప్రచారం సమాప్తం కావడంతో మైకులు మూగబోయాయి.

# ముగిసిన ప్రచారం:పోలింగ్‌కు సిద్ధం

>> సందర్భంగా సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన, అక్కడక్కడ అధికార, విపక్ష సభ్యుల నడుమ వాగ్వాదం. పరస్పర దాడులు ఇద్దరు మృతి చెందిన ఘటనలు తప్పించి పెద్దగా గుర్తింపదగిన ఘటనలు చోటు చేసుకోలేదు. ఇక రాష్ట్రంలో తాజాగా చేరిన వారితో కలిపి 4.14కోట్లు మంది ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.. ఈసీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు. రాష్ట్రంలో 65,707మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషనులో 1500 మంది ఓటర్లుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఓటర్ల సంఖ్య1500లు దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఇక మరో 48గంటల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రిటర్నింగ్ అధికారులను, పోలీసులను అప్రమత్తం చేసింది. మరో పక్క ఎన్నికల సందర్భంగా అందిన ఫిర్యాదులను ఇసి కీలకంగానే పరిగణించింది. డిజిపితో సహా పలువురు ఐపిఎస్. కింది స్థాయి పోలీసులను బదిలీ చేసి, ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది. గ్రామ వాలంటీర్లుతో సహా వివిధ స్థాయిల్లో పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేసింది. ఐఏఎస్ అధికారులకు ఎన్నికల విధులలేని పోస్టులకు బదిలీ చేసింది. ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార పర్వానికి ఫుల్ స్టాప్ పడుతుంది. మైకులు బంద్ కాబోతున్నాయి. సుధీర్ఘంగా సాగిన ప్రచారానికి తెరపడబోతోంది. పార్టీలకు మిగిలింది కొన్ని గంటలే. ఆ సమయాన్ని పక్కాగా ఉపయోగించుకుని ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహ రచన చేస్తున్నాయి. చివరిరోజు అగ్రనేతల ప్రచారాలతో హోరెత్తించనున్నాయి. సరికొత్త అస్త్రాన్ని బయటకు తీయబోతున్నాయి. ప్రచార తుది అంకం వేడిపుట్టిస్తుంది. చివరి గంటల్నే పార్టీలు కీలకంగా భావిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11న సాయంత్రం ఆరు గంటల నుంచి 13 సాయంత్రం వరకు వైన్ షాపులు మూసివేయనున్నారు. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఎప్పుడైతే ఈసీ ఆదేశాలిచ్చిందో మందుబాబులు అలర్టయ్యారు. ముందుగానే బాటిల్స్ బల్క్ బుకింగ్ చేసుకుంటున్నారు. లిక్కర్ బాటిల్స్ తెచ్చి పెట్టుకుంటున్నారు. ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరుకుంది మరోవైపు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ సాయంత్రం నుంచి రెండు రోజులపాటు మందు బంద్ కానుంది. దీంతో ముందుస్తుగా అప్రమత్తమైన మందుబాబులు.. వైన్ షాపుల మందు బారులు తీరుతున్నారు. కడుతున్నారు. ఇన్నిరోజులు చేసిన ప్రచారం ఒక ఎత్తు. ఈ రెండు రోజుల ఇంకోఎత్తు. దీంతో ఆయా పార్టీల నేతలు ఓటర్లపైకి తాయిలాలు వదులుతున్నాయి. కచ్చితంగా తమకే ఓటేస్తారని భావిస్తున్న వర్గాలకు భారీగా మందు పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా భారీగా కాటన్లు తెప్పించి స్టోర్ చేశారు. ఓటర్లే కాదు. తమ వెంటే తిరిగే కార్యకర్తలను సైతం మందులో ఓలలాడించాల్సిందే. లేదంటే వారికీ కోపం వస్తుంది. అందుకే భారీగా కాటన్లు తెప్పించి నేతలు. సిద్ధంగా ఉంచారు ఇంకేముంది తాగినోడికి తాగినంత తిన్నోడికి తిన్నంత అన్నట్లుగా మారనుంది పరిస్థితి.

## దేశంలో కరోనాతాజా కేసులు- 118

>> సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461 మంది కోలుకున్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది. అందులో 40,55,493 మంది కోలుకున్నారు. 40,398మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.

ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


విజయవాడ
: fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00

## దేశంలో కరోనా తాజా కేసులు- 118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ >>2



## ముగిసిన ప్రచారం

# పోలింగ్‌కు సిద్ధం

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది.రాష్ట్రంలో మొత్తం 175 అసెంబ్లీ స్ధానాలకు,25 పార్లమెంటరీ స్ధానాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది.ఈ ఎన్నికల్లో కీలకంగా అధికార వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల పొత్తుతో ఎన్‌డిఏకూటమి, కాంగ్రెస్,సీపీఐ,సీపీఎంలతో కూడిన ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఈ రాజకీయ పక్షాలతో పాటు,పలు రాజకీయ పార్టీలు గెలుపు కోసం విస్తృతంగా పోటీ చేస్తున్నాయి.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో సిద్దం పేరిట ప్రాంతీయ సభల్లోను, మేమంతా సిద్దం పేరిట బస్సు యాత్ర,ఇప్పుడు ఎన్నికల జిల్లాలు,నియోజకవర్గాల వారికి ఎన్నికల ప్రచారాన్ని సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఆయన సభలకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజాగళం పేరిట ఎన్‌డిఏ పక్షాల తరపున మాజీ సీఎం చంద్రబాబు,పవన్ కల్యాణ్ మాజీ మంత్రి లోకేష్ కొన్ని సభల్లో కలిసి,కొన్ని ప్రాంతాల్లో వేర్వేరుగా ప్రచారాన్ని సాగించారు.కాంగ్రెస్ తరపున పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాణిక్యం ఠాగూర్,గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీ ,సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి.పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ,రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ,ఏఐసిసి పూర్వాధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రచారం చేసారు.తదితరులు ప్రచారాన్ని సాగించారు.కూటమికి అనుకూలరీతిలో ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో మూడు సార్లు పర్యటించి,బహిరంగ సభల్లో పాల్గొన్నారు.అమిత్‌షా.జెపి నడ్డా వంటి బిజెపి అతిరథ,మహారథ నాయకులు రాష్ట్రంలో పర్యటించారు.పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పిఠాపురంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్,ఇతర నటులు,నంద్యాల్లో వైకాంగ్రెస్ అభ్యర్ది శిల్పారెడ్డికి మద్దతుగా జాతీయ ఉత్తమనటుడు అల్లు అర్జున్ తదితరులు పర్యటించారు.జైభారత్ నేషనల్ పార్టీ తరపున సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ,జైబీమ్ భారత్ పార్టీ తరపున హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ప్రచారం సాగించారు.ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి జెఎస్పీ నేత పవన్ కల్యాణ్,మంగళగిరి నుంచి టీడీపీ నేత నారా లోకేష్,పులివెందుల నుంచి సీఎం జగన్, కుప్పం నుంచి మాజీ సీఎం చంద్రబాబు,నగిరి నుంచి మంత్రి ఆర్కే రోజాలు. కడప పార్లమెంటు నుంచి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,నెల్లూరు నుంచి వైకాంగ్రెస్ కీలక నేత విజయసాయిరెడ్డి పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తిపడింది. ఇప్పటి వరకు మేమంతా బస్సు యాత్ర >>2

# ఇది కురుక్షేత్ర సమరమే



శనివారం చిత్తూరు ప్రచారసభలో మాట్లాడుతున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, హాజరైన అశేష జనవాహిని

### కౌరవవధకు అంతా సిద్ధం
### సీమకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?
### దోచుకొన్న అవినీతి సొమ్మును వారితోనే కక్కిస్తా
### చిత్తూరు ప్రచారసభలో చంద్రబాబు

**చిత్తూరు, మే 11 ప్రభాతవార్త:** కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ యుద్ధంకు సర్వం సిద్ధమైందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు యుద్ధంలో వీరోచితంగా పోరాడి అరాచక పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు మురకంబట్టు సర్కిల్‌లో శనివారం సాయంత్రం ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థులు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ఈసభలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తుందని, ఇది తుఫానుగా మారుతుందని, దీనికి వైకాపా అడ్డువస్తే దానికి బంగాళఖాతంలోకి కలిపివేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. చిత్తూరు జిల్లా తనకు జన్మ ఇచ్చిన జిల్లా అని, రాష్ట్రం మొత్తం తిరిగి ఎన్నికల చివరి సమావేశం ఇక్కడ నిర్వహించి రాష్ట్ర ప్రజలకు చెప్పాలనుకొన్నది చిత్తూరు నుండి చెప్పాలని ఇక్కడికి వచ్చానన్నారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే గత ఎన్నికల్లో వైకాపాకు 49 స్థానాలను ప్రజలు కట్టబెట్టారని ఈ ఐదేళ్ళలో రాయలసీమ జిల్లాకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏం చేశారని చెప్పాలని డిమాండ్‌చేశారు. రాయలసీమకు ఏవరేం చేశారనే విషయంపై తాను చర్చిండానికి సిద్ధంగా వున్నారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి చర్చకు సిద్ధమా! అని చంద్రబాబు సవాల్ >>2

# 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

### ఎన్నికల ర్యాలీల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 11:** బెయిల్‌పై విడుదలయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భారతీయ జనతాపార్టీ, ప్రధానిమోడీపై విమర్శలతో ధ్వజమెత్తారు. వచ్చే ఏడాదికిమోడీకి 75 ఏళ్లు నిండుతాయని అప్పుడు పదవీవిరమణ చేస్తారా?ప్రధానిగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఇండియా బ్లాక్‌ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపి అడుగుతోందని, మరి వారిప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపిని నేను అడుగుతున్నానని ఆయన ప్రశ్నించారు. 2025 సెప్టెంబరు 17న మోడీకి 75 ఏళ్ళ నిండుతాయని కేజ్రీవాల్‌అన్నారు. 75 ఏళ్ల తర్వాత బిజెపిలోని నేతలు రిటైర్‌కావాలన్న నిబంధన మోడీ పెట్టారని ఎల్‌కే అధ్వాని, ఎంఎంజోషి, సుమిత్రా మహాజన్,యశ్వంత్‌సిన్హాలు రిటైర్ అయ్యారని, అలాగే వచ్చే ఏడాది సెప్టెంబరు 17న మోడీ రిటైర్ కాబోతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకివస్తే మొదట యుపి సీఎంయోగి ఆదిత్యనాథ్‌ను తొలగిస్తారని ఆ తర్వాత అమిత్‌షాను దేశానికి ప్రధానమంత్రిని చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు.అమిత్‌షా కోసంప్రధానిమోడీ ఓ ట్లు అడుగుతున్నారు. మోడీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా మోడీకి గ్యారంటీ ఎవరు అందిస్తారని మీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా అని ప్రశ్నలు గుప్పించారు. బిజెపి ఓటర్లుమోడీకి వేయబోరని, అమిత్‌షాకు ఓటువేయబోతున్నారన్నది వారుఅర్థంచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు. అధికారం తమ గుప్పిట్లో ఉంచుకోవాలని మోడీ, అమిత్‌షాలు కుట్రలుచేస్తున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలకు >>2

## మూగబోయిన మైకులు

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు హోరాహోరీగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం శనివారం పోలింగ్‌కు 48 గంటల ముందు ముగిసింది. దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏపీలో 25 లోకసభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాల్గో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుండి నామినేషన్లు, 26 స్క్రూట్నీ, 29 విత్‌డ్రా కార్యక్రమం జరిగింది. దాదాపు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో ప్రతిపక్ష టీడీపీతో కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ప్రచార ఘట్టం ముగియడంతో అధికారులు పోలింగ్‌కు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఆదివారం పోలింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 4 లక్షల 44 వేల 216 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయని తెలిపారు. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాలకు 4 లక్షల 44వేల 216 ఓట్లు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 4 లక్షల 44 వేల 218 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయినట్లు వివరించారు. ఈనెల 4 నుంచి 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ కొనసాగిందని వివరించారు. రీపోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగాఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ ముగిసే వరకు అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. చివరి రోజు ప్రచారాలతో అభ్యర్థులు హోరెత్తించారు. ఒంగోలులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. ఒంగోలు వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బాలినేని >>2



శనివారం తిరుపతిలో జరిగిన సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

### రాష్ట్రంలో నడుస్తున్న భూ మాఫియాకు స్వస్తి పలకాలి
### తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళుగా మాఫియా పాలన సాగిందని, బటన్‌నొక్కుడు పేరుతో వైఎస్ జగన్ జనాన్ని వంచించాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘాటు విమర్శలు చేశారు. ఇసుక,మద్యం, భూమాఫియాలు నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని తెలుస్తోందన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరమని, ప్రధాని మోదీ తిరుపతిని ఐటి నగరంగా అభివృద్ధి చేస్తారని ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి మోదీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. వైసిపి అరాచకాలకు చరమగీతం పాడి రాష్ట్రంలో వైఎస్ జగన్‌ను,తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని ఓడించాలని నడ్డా పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిర ,సురక్ష పాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని అన్నారు. పదిసంవత్సరాలు ప్రధానిగా మోదీ దేశంలో సుస్థిరపాలన అందించారన్నారు. తిరిగి ప్రధానిగామోదీని ఎన్నుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి చివరిరోజు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు తిరుపతిలో >>2

# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం అందుకే తిప్పికొట్టాం: పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.

# ఓటుకు పోటెత్తిన జనం

### తెలంగాణ నుంచి తరలి వచ్చిన ఎపి వాసులు
### జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**విజయవాడ.మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు తెలంగాణా ప్రాంతం నుంచి సెటిలర్స్ ఓట్లు వేసేందుకు ఏపీలోని తమ నగరాలు,పట్టణాలు, గ్రామాలకు బయలు దేరారు.దీంతో హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఏర్పడింది.ఫాస్ట్‌ట్యాగ్ సదుపాయం ఉన్నా టోల్‌ప్లాజాల దగ్గర వాహనాలు ముందుకు సాగడానికి సమయం పడుతుంది. హైదరాబాద్‌తో సహా ఆ నగర పరిధిలోని శివారు ప్రాంతాల్లో నివసించే ఏపీ వాసులంతా తమ సొంత గ్రామాలకు ప్రజా స్వామ్యంలో ఓటు కీలకమైంది. ప్రతి ఓటు విలువైనది. ఒక్క ఓటుతో తలరాతలు సైతం మారుతుంటాయి. అలాంటి వజ్రాయుధం లాంటి ఓటు వేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్ళు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొందరు సొంత వాహనాల్లో వెళ్తుండగా. కొందరు స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. దీంతో ఒక్కసారిగా నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సుమారు 2వే ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మరిన్ని బస్సులు ఇప్పటికే రిజర్వేషన్లు పేర్తయ్యాయి. మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉంది.



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ



## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న 7 కోట్ల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ వైపు నుంచి విశాఖ వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని >>2

# యధేచ్ఛగా నోట్ల పంపిణీ
## అభ్యర్థులకు గెలుపుపై ధీమా

**జగ్గయ్యపేట, మే 11, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యవహారశైలి, విజయం సాధించేందుకు అనుసరించే విధానాల్లో కీలకపాత్ర పోషిస్తుంది కరెన్సీ నోట్లే. ప్యాకేజ్‌స్టార్స్‌ను తమ పార్టీవైపు తిప్పుకుంటూ, వారికి పార్టీ కండువాలు కప్పుతూ ఓట్లను తమ ఖాతాల్లో వేసుకుంటున్నట్లు ధీమా వ్యక్తంచేస్తున్న పరిస్థితులు గత పది రోజులుగా కొనసాగాయి. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరగనుండగా ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు రోజుల ముందుగానే వార్డుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఓటర్ల స్లిప్స్‌ను జాబితాలను సరిచూసుకుంటూ ఓటుకు రూ.2 వేలు, రూ.3 వేలు వంతున పంపిణీ చేయటం ప్రారంభించారు. ఓటర్లు ఎవరైనా హైదరాబాద్, బెంగ్లూర్ అలాగే ఇతర పట్టణాల్లో ఉంటే వారు వచ్చి ఓట్లు వేసేందుకు ఫోన్లు చేసిమరీ అవసరమైన పెట్రోల్ ఖర్చులు, ప్రయాణ ఖర్చులకు కూడా కొందరు అభ్యర్థులు ఈదఫా ప్రత్యేక ప్యాకేజీని అందివ్వటం మొదలుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఓటుకు పట్టణాల్లో రూ.2 వేలు. పల్లెల్లో రూ.1 వెయ్యివంతున పంపిణీచేసిన కొన్ని పార్టీలు నేడు ప్రథమ విడతగా అదే పద్ధతిని అనుసరించాయి. ప్రస్తుతం కూటమి అభ్యర్థికి సంబంధించి తొలివిడతగా ఓటుకు రూ.2 వేలు వంతున పంపిణీచేశారు. అధికార పార్టీ వారు మరొక అడుగు ముందుకు వేసి ఓటుకు రూ.3 వేలు వంతున పలు వార్డుల్లో కరెన్సీ పంపిణీచేశారు. పోలింగ్ రోజు కుటుంబానికి రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు పంపిణీ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రెండు వేల మద్యం సీసాలు పట్టివేత...

**వీరులపాడు మే 11 ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న మూడు లక్షల రూపాయల మద్యాన్ని పట్టుకున్నట్లు స్పెషల్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీఐ తెలిపారు. వీర్లపాడు మండల పరిధిలోని గ్రామ శివారు ఎర్రగుంట వద్ద స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బీరు అధికారులు నిర్వహించారు .ఈ దాడుల్లో భాగంగా 50 బాక్సుల్లో తెలంగాణ రాష్ట్రం నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్స్ వాటి విలువ మూడు లక్షల రూపాయలు విలివ కలిగిన 2000 మద్యం సీసాలను పట్టుకున్నట్లు వారు తెలియజేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

### రాష్ట్రాన్ని కదిలిన ఓటర్లు..పలు వాహనాలతో కిక్కిరిస్తున్న కీసర టోల్ ప్లాజా...

**నందిగామ మే 11 ప్రభాతవార్త**

ఏపీ అసెంబ్లీ పోలింగ్ కి మరొక రోజు సమయం ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి భారీగా వారి వాహనాల రద్దీ పెరిగింది. సార్వత్రిక ఎన్నికలు వస్తే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఓట్లు వేసేందుకు ఆంధ్ర ప్రాంతానికి భారీగా ఓటర్లు తరలి రావడంతో జగ్గయ్యపేట కీసర టోల్ ప్లాజా ల వద్ద భారీగా వాహన ల రద్దీ పెరిగినది. నేడు రేపు సెలవు దినాలు కావడంతో అధికంగా వాహనాలు రద్దీ ఉండే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు టోల్ ప్లాజా మేనేజర్ మీడియా తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు.

## సినీపరిశ్రమకు రానున్న మంచిరోజులు

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త' :**

సినీపరిశ్రమకు మంచి రోజులు రానున్నాయని ఆంధ్రప్రదేశ్ ఫిలించాంబర్ డిస్ట్రిబ్యూటర్ వింగ్ ఉపాధ్యక్షులు రాజనాల రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సినీపరిశ్రమకు చెందిన కథానాయకుడు పవన్కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ, బిజెపీ'లతో జతకలసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తున్న విషయం అందరికి విదితమే. ఏ పరిశ్రమ బాగుపడాలన్నా ఆ పరిశ్రమకు చెందిన వారు రాజకీయాల్లో క్రీయాశీలకంగా ఉంటే ఖచ్చితంగా ఆ పరిశ్రమ ఉన్నతికి దోహదపడుతుందన్నారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## అపోలో టైర్స్ కొత్త టివిసి ఆవిష్కరణ

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త' :**

అపోలో విరాట్ టైరును నేటి ప్రగతిశీల రైతులకు నమ్మకమైన తోడుగా ప్రదర్శించే రీతిలో ఆకర్షనీయమైన టెలివిజన్ వాణిజ్య ప్రకటనను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక వ్యవసాయం యొక్క మార్గదర్శక సారాంశానికి ప్రతీకగా నిలిచిన విరాట్ వెనుక వున్న రహస్యాన్ని వెలికితీసేందుకు ఒక ఉత్సాహభరితమైన జర్నలిస్టు అన్వేషణను ప్రారంభించడాన్ని కథనం అనుసరిస్తుందన్నారు. అపోలో విరాట్ టైర్ల ద్వారా పురోగతి, మార్పు యొక్క స్వరూపం, వ్యవసాయంలో పరివర్తనాత్మక మార్పును అందిస్తున్నాయన్నారు.

## బి2బి ఈ కామర్స్ ఆఫర్లు

**గుంటూరు, మే 11, ప్రభాత'వార్త' :**

ఆధునిక డిజిటల్ యుగంలో భారతీయ రిటైల్కు మూలస్తంభమైన కిరాణా స్టోర్లు స్థిరమైన అడ్డంకులను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్కనుగుణంగా, వ్యక్తిగతీకరించిన కస్టమర్సేవలు, సౌకర్యాలతో బి2బి ఈ కామర్స్ ఆఫర్లనందిస్తోందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కిరాణా యాజమానులు రాణిస్తున్నప్పటికి సంప్రదాయ వ్యాపార పద్ధతుల వల్ల కొన్నిసార్లు పురోగతిలో ఎదుర్కొంటున్న ఆటంకాలకు ఈ ఆఫర్లు పరిష్కారాన్ని అందిస్తాయన్నారు.

## వైకాపా మళ్లీ కనిపించని రీతిలో ఓటర్ల తీర్పు ఉండాలి

**: ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి కుమార్తె డాక్టర్ స్వాతి**

**చిలకలూరిపేట,మే11,ప్రభాతవార్త**



రాష్ట్రంలో మళ్లీ వైకాపా కనిపించని రీతిలో ఓటర్ల తీర్పు ఉండాలని మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి కుమార్తె డాక్టర్ స్వాతి అన్నారు. పట్టణంలోని 38వ వార్డు పరిధిలో ఉన్న మదర్థెరిస్సా కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు వార్డు పరిధిలోని మహిళలు, నాయకులు, యువకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ నమ్మి అధికారం ఇచ్చారు కదా అని ఏమైనా చేయొచ్చు అని విర్రవీగిన ముఖ్యమంత్రి జగన్రెడ్డి, స్థానిక అవినీతి మొక్కకు కళ్లు తెరుచుకునే రీతిలో ప్రత్తిపాటి పుల్లారావు ఆధిక్యం అందించాలని ఆమె కోరారు. సూపర్సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీచేశారు. ఈనెల 13వతేదిన జరగనున్న ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనతండ్రి ప్రత్తిపాటిని, యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా డాక్టర్ స్వాతి అభ్యర్ధించారు.

## ఎగ్గొట్టాలని ముందే డిసైడైన జగన్ను ఇంకా నమ్మాలా

**: పురుషోత్తమపట్నం ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి శరత్**

**చిలకలూరిపేట, మే 11, ప్రభాతవార్త**



రాష్ట్రంలో సంక్షేమ పథకాల లబ్దిదారులకు వేల కోట్ల రూపాయిలు ఎగ్గొట్టాలని ముందు డిసైడ్ అయిన ఒక పథకం ప్రకారం ఇంతకాలం నాటకమాడిన ముఖ్యమంత్రిని జగన్రెడ్డిని ఇంకా నమ్మాలా అని మాజీమంత్రి, కూటమి నియోజకవర్గ అభ్యర్థి ప్రత్తిపాటి కుమారుడు ప్రత్తిపాటి శరత్ ప్రశ్నించారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని పురుషోత్తమపట్నంలో శరత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కోడ్ వస్తుందని తెలిసి ఇంతకాలం ప్రజలకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకుండా ఇప్పుడు కోర్టులు, ఈసి, విపక్షాలపై నెపాలు వేసి తప్పించుకోవాలని ముఖ్యమంత్రి చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి మోసగాళ్లకు మే 13వతేదిన జరిగే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చేతీర్పుతో కళ్లు బైర్లుగమ్మి నేలమీదకు రావాలని పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి శరత్తో పాటు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్నాయుడు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు శరత్కు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా శరత్ గ్రామంలో తిరుగుతూ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు. మే 13వతేదిన జరగనున్న ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా తనతండ్రి ప్రత్తిపాటిని,యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రత్తిపాటి తనయుడు శరత్ అభ్యర్ధించారు.

## ఓటు వేయడం ప్రజల బాధ్యత

**తెనాలి, మే 11 (ప్రభాతవార్త)**



ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును విధిగా వినియోగించుకోడం ప్రజల బాధ్యత అని మే 13న ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా యుతంగా వినియోగించుకోవాలని పార్కు వాకర్స్ టీమ్ పట్టణంలో శనివారం ప్రచారం చేపట్టింది. చినరావూరు పార్కు నుండి ఓటు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్ మీదుగా ఐతానగర్, లింగారావు సెంటర్, లక్ష్మీడీలక్స్ సెంటర్, తిరుపతమ్మ గుడి, గంగామ్మపేట, వహబ్చౌక్ మీదుగా పార్కు వరకు ఓటు అవగాహన ప్రచార ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో ఎలైట్ పార్కుటీమ్కు చెందిన 21మంది వాకర్స్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

**తెనాలి, మే 11 (ప్రభాతవార్త)**



సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వానికి శనివారం సాయంత్రం 5గంటలతో బ్రేక్ పడింది. ఎన్నికల నియమావళి ప్రకారం అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని మైక్ ఆటోలు, మైక్ రిక్షాలు, టాటా ఏసి వాహనాల్లో బారీ సౌండ్తో చేపట్టిన ప్రచారాలకు తెరపడింది. మరోవైపు ఎన్నికల అధికారులు సమన్వయంతో పోలింగ్ను నిర్వహించే కార్యచరణకు ప్రకర్జైన్, బి.శేషన్నలుస్థానిక జెంఎజె కళాలలో ఎన్నికల సిబ్బంది సూచనలు చేశారు. ఆదవారం సాయంత్రానికి నిర్ధేశించిన పోలింగ్ బూత్లకు తమ పోలింగ్ సరంజామాతో సిబ్బంది చేరుకునే విధంగా ఏర్పాటు ౣ చేస్తున్నామన్నారు.

# విజయవాడ వార్త



## సరికొత్త జడ్ సిరీస్ ఇంజన్తో మారుతి సుజుకి

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త' :**

ఉత్సాహవంతమైన యువతకోసం ఎపిక్ న్యూస్విఫ్ట్ కొత్త ప్రమాణాలను సృష్టించి, తమ పూర్వీకుల వలే తమ గౌరవప్రదమైన వారసత్వంపై సిద్ధమైందని మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ఎండి అండ్ సిఇఒ హిసాషి టకెయుచ మరియు మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్కెటింగ్ పార్ధ బెనర్జీ లు ఒక ప్రకటనలో తెలిపారు. 2005లో ప్రారంభమైన నాటి నుండి స్విఫ్ట్బ్రాండ్ ఇండియన్ ఆటోమోటివ్ దృశ్యంలో శ్రేష్టతకు చిహ్నంగా నిలిచిందన్నారు. ప్రీమియం హ్యాచ్బాక్ విభాగంలో మార్పుకు మార్గదర్శకంగా నిలిచిన రియు లక్షలాది కస్టమర్స్ హృదయాలను దోచుకుందన్నారు. అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్బెల్ట్, ఈఎస్పీ మరియు ఈబిడితో ఎబిఎస్, హీల్ హోల్డ్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్స్ సమూహంతో, కొత్త స్విఫ్ట్ వాహనంలో వున్న వారి భద్రతను నిరంతరంగా పెంపొందించడానికి మా నిబద్ధతను అంచనా వేస్తోందన్నారు.

# జిల్లాలో ప్రశాంత పోలింగ్కు సర్వం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు...పోలీస్ కమిషనర్ రామకృష్ణ..**
**- హింసాత్మక సంఘటనలకు, రీపోలింగ్కు ఆస్కారం లేకుండా భద్రతా ఏర్పాట్లు**
**- ఈ నెల 13న ఉదయం 5:30 గంటకు మాక్ పోలింగ్, ఏడు గంటలకు ప్రారంభం**
**- డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్రూమ్లకు పటిష్ట ఏర్పాట్లు**
**- పోలింగ్ రోజున సేవలందించేందుకు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు బెల్ ఇంజనీర్లు అందుబాటు**
**- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి**
**- అర్బన్లో 78-80 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 88-90 శాతం ఓటింగ్ శాతం లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు**
**- పోలింగ్ కేంద్రాలకు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దు**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**నందిగామ మే 11 ప్రభాతవార్త**

ఈ నెల 13న జరిగే పోలింగ్ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి హింసాత్యక సంఘటనలకు తావులేకుండా, రీపోలింగ్ ఆస్కారం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. నగరంలోని స్టేట్ గెస్ట్హౌస్లోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఎన్నికల మీడియా కేంద్రంలో డిల్లీరావు, పోలీస్ కమిషనరట్ పీహెచ్డీ రామకృష్ణ పోలింగ్కు చేసిన ఏర్పాట్లను వివరించారు. శనివారం నిర్వహించిన పోలింగ్ స్టేషన్లకు సిబ్బందిని అనుసంధానించే ర్యాండమైజేషన్కు అనుగుణంగా ఆదివారం 1,792 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పోలింగ్ పార్టీల ఏర్పాటుతో పాటు నియోజకర్గాల వారీ డిస్ట్రీబ్యూషన్ కేంద్రాల ద్వారా ఈవీఎం, ఇతర పోలింగ్ మెటీరియల్కు పంపిణీ జరుగుతుందన్నారు. పోలింగ్ మెటిరియల్ను పంపిణీ జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్కు సిబ్బందికి ఎలాంటి కొరత లేదని 13 వేల మందికి పైగా సిబ్బందిని, మెటీరియల్ను తరలించేందుకు జీపీఎస్ అనుసంధానం చేసిన 459 వాహనాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. 176 సెక్టార్ల పరిధిలోని 186 రూట్లను ఏర్పాటు చేశామని ఆదివారం, మధ్యాహ్నం 3:30 గంటల కల్లా పోలింగ్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ప్రతి పోలింగ్ ప్రాంతంలో తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, కుర్చీలు, చక్రాల కుర్చీలు, ప్రాథమిక చికిత్స తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 1,200మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగే అవకాశమన్నందున లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. పోలింగ్ స్టేషన్లో మొదట పార్లమెంటు నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్మెంట్ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్మెంట్ ఉంటాయన్నారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో 17మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 20 మంది పోటీలో నిలవడంతో ఈ నియోజకవర్గాల్లో రెండు బ్యాలెట్ యూనిట్ల ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు సహాయ కేంద్రం సేవలందిస్తుందన్నారు. జిల్లాలో దాదాపు 17 లక్షల 4వేల వరకు ఓటర్లు ఉండగా..16 లక్షల 86వేల వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్)లను పంపిణీ చేసినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల వీఐఎస్ పంపిణీ జరగని వారి సమాచారంతో ఏఎస్డీ(ఆబ్సెంటా, షిఫ్టెడ్, ఎక్స్పైర్డ్, డూప్లికేట్) జాబితాలను పోలింగ్ స్టేషన్ల వారీగా తయారు చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో మీడియా సహకారమందించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు.

**రీపోలింగ్కు ఆస్కారం లేకుండా పటిష్ట ఏర్పాట్లు:**

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, రీపోలింగ్ ఆస్కారం లేకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. గుర్తించిన పోలింగ్ స్టేషన్లలో వెబ్క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 65-70 శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్క్యాస్టింగ్కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్క్యాస్టింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్లలో సీఏపీఎఫ్ ఇతర వీడియోగ్రఫీ వంటి ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈవీఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల సమయంలో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామని..సెక్టార్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ)లతో పాటు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు చొప్పున బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ జరిగిన చోటే రిసెప్షన్ కేంద్రాలు ఉంటాయని అక్కడి ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్రూమ్ల్లో ఈవీఎంలను భద్రపరచడం జరుగుతుందన్నారు. అదే విధంగా విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, మైలవరం నియోజకర్గాలకు సంబంధించి నోవా, నిమ్రా కళాశాలల్లో స్ట్రాంగ్ రూమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నోవా, నిమ్రా కళాశాలల్లో 27 స్ట్రాంగ్ రూమ్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. ఓటర్లను జాగృతం చేసేందుకు ఇప్పటికే వివిధ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అర్బన్లో 78-90 శాతం వరకు పోలింగ్ జరుగుతుందని ఆశిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకృష్ణ**

జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ..వివిధ శాఖలతో సమన్వయంతో పనిచేస్తోందని, జిల్లా కలెక్టర్ సహకారంతో పకడ్బందీ కార్యాచరణను అమలుచేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకృష్ణ తెలిపారు. సైలెన్స్ పీరియడ్లో 144 సెక్షన్ అమలుతో పాటు అన్ని లిక్కర్ దుకాణాలు మూసివేసి ఉంటాయన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 332 లొకేషన్స్ను క్రిటికల్గా గుర్తించడం జరిగిందని అదే విధంగా 267 లొకేషన్లను శాంతిభద్రతల పరంగా క్రిటికల్గా గుర్తించామని ఈ ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, నాగాలాండ్ స్పెషల్ పోలీస్ తదితర సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. 400 వరకు స్ట్రైకింగ్ ఫోర్స పనిచేయనున్నట్లు తెలిపారు. 5వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది, 13 కంపెనీల ఆర్మ్ఫోర్స్తో పాటు 1300 మంది ఎన్ఎస్ఎస్, 100మంది ఎన్సీసీ వాలంటీర్లు కూడా సేవలందించనున్నట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయండంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీస్ కమిషనర్ రామకృష్ణ పేర్కొన్నారు.

## ప్రజల ఆస్తులు, వారి భవితను నిర్దేశించేది ఓటు ఒక్కటే

**: 34,35 వార్డుల ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, మే 11, ప్రభాతవార్త**



నియోజకవర్గంలో రాష్ట్రం మొత్తం మీద కూడా వారి ఆస్తులు భద్రంగా ఉండాలా, వద్దా, వారి భవిష్యత్కు భరోసా కావాలా వద్దా అన్నది నిర్ణయించేది ఒక్క ఓటు మాత్రమేనని చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కూటమికి ఓటు వేస్తే జులై 1వతేదిన రూ7వేల ఫించన్, సూపర్సిక్స్ పథకాలతోపాటు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలంతా నిశ్చింతగా ఉండవచ్చునని ప్రత్తిపాటి తెలిపారు. అదే వైకాపాకు ఓటు వేస్తే ఎవరి భూమి ఎవరు ఎప్పుడు కొట్టేస్తారో అన్నభయం, నిరుద్యోగం, కోతల సంక్షేమానికి తోడు మరో 5ఏళ్లు రౌడీయిజం, దాడులు, అరాచకాలను భరించాల్సి వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలని ప్రత్తిపాటి తెలిపారు. శనివారం పట్టణంలోని 34,35 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల పరిధిలోని నాయకులు, మహిళలు, యువత ప్రత్తిపాటికి ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో ఉన్న ప్రత్తిపాటిని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం కలిసి తన మద్దతును ప్రకటించారు. గతంలోనూ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేశారని, అటువంటి మంచిమనిషి ప్రత్తిపాటి గెలుపుకు కృషిచేస్తామని సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా తెలిపారు. చిలకలూరిపేటలో తన గెలుపు ఎప్పుడో ఖాయమైపోయిందన్న ప్రత్తిపాటి సాధించే మెజారిటీపైనే అందరూ చర్చించుకుంటున్నారని తెలిపారు. అదే సమయంలో ప్రచారం చివరిరోజు కావడంతో నియోజకవర్గం మొత్తంమీద ప్రత్తిపాటితో పాటు అయన కుటుంబసభ్యులు ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా సతీమణి వెంకట కుమారి, కుమార్తె డాక్టర్ స్వాతి, కుమారుడు శరత్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్ధించారు. నియోజకవర్గ పరిధిలోని పట్టణం, 3 మండలాలలో వారు నిర్వహించిన ప్రచారానికి ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. మే 13వతేదిన జరగనున్న ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా తనను,యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా ప్రత్తిపాటి అభ్యర్ధించారు.

## జగన్ స్వంత చెల్లెళ్లకు ఏ గతి పట్టించారో ప్రజలు గమనించాలి

**: అప్పాపురం ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి**

**నాదెండ్ల,మే11,ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్రెడ్డి స్వంత చెల్లెళ్లకు ఏ గతి పట్టించాడో ప్రజలంతా గమనించాలని, ఇలాంటి వ్యక్తుల చేతుల్లో మరొక్కసారి రాష్ట్రాన్ని పెట్టే సాహసం ఏవరైనా చేస్తారా అని మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి ప్రశ్నించారు. మహిళలన్న కనీస గౌరవం కూడా ఇవ్వకుండా స్వార్ధ రాజకీయాల కోసం పేగు పంచుకొని పుట్టిన చెల్లినే అనరాని మాటలు అనిపిస్తున్న, తానే తిడుతున్నా జగన్ దృష్టిలో మహిళల స్థానం ఏమిటో కూడా ఇవన్నీ చెపుతున్నాయని కుమారి వివరించారు. శుక్రవారం రాత్రి మండలంలోని అప్పాపురం గ్రామంలో ప్రత్తిపాటి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తీరుగుతూ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు. మే 13వతేదిన జరగనున్న ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా ప్రత్తిపాటిని, యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా వెంకటకుమారి కోరారు.

## వైకాపా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...వేలాదిగా హాజరైన పార్టీ శ్రేణులు

**- ప్రత్యేక ఆకర్షణగా ట్రాక్టర్ల ర్యాలీ**

**నరసరావుపేట, మే 11 ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో శనివారం పట్టణంలో నిర్వహించిన ప్రచార ముగింపు భారీ ర్యాలీ విజయవంతమైంది. పట్టణ వీధులన్నీ జలసంద్రంగా మారాయి. ఎం.పి. అభ్యర్థి అనీల్కుమార్ యాదవ్తో పాటు నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు భారీ ర్యాలీలో పాల్గొన్నారు. రెడ్డినగర్లోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలోని వివిధ వార్డుల నుండి ట్రాక్టర్లు, ఫోర్ వీలర్స్, ద్విచక్ర వాహనాలతో వేలాదిగా పార్టీ శ్రేణులు కార్యక్రమానికి హాజరయ్యారు. భారీగా వాహనాలకు పార్టీ జెండాలు, ఫ్యాన్ గుర్తుతో ఉన్న బెలూన్లు, ప్లకార్డులు, పార్టీ జెండాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కొద్దిసేపు ట్రాక్టర్ను, మరికొద్ది సేపు బుల్లెట్ను నడిపి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. పల్నాడురోడ్డు, ఎస్ఎస్ఎన్ కళాశాల, రెడ్డి కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, గడియారస్తంభం సెంటర్, శివునిబొమ్మ సెంటర్, మల్లమ్మసెంటర్, ఓవర్ బ్రిడ్జి మీదుగా ఆర్టీసీ బస్టాండ్, వినుకొండ రోడ్డు ప్రధాన వీధుల్లో ర్యాలీ సాగింది. పార్టీ కార్యాలయంలో ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. ఎన్నికలను ప్రకటించిన నాటి నుండి పార్టీ గెలుపు వరకు కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలిపారు. అధికారంలోకి రాగానే ఖచ్చితంగా వారిని గుర్తించి వారికి మంచి అవకాశాలను కల్పిస్తామన్నారు. పార్టీపరంగా వారి కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామన్నారు. నూటికి నూరుశాతం వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రాబోతుందని, ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## పోలింగ్కు ఏర్పాట్లు పూర్తి - రిటర్నింగ్ అధికారి అనంత లక్ష్మీకుమారి

**పొన్నూరు, మే 11,ప్రభాతవార్త**



సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి అనంత లక్ష్మీకుమారి చెప్పారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో పొన్నూరురూరల్ మండలం, అర్బన్, చేబ్రోలు, పెదకాకాని మండలాలు ఉన్నాయన్నారు. వీటిలో 264పోలింగ్ కేంద్రాలున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో మొత్తం 2,27,135మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో 1,09,008మంది పురుషులు కాగా, 1,18,116మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఇతరులు మరో పదకొండు మంది ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పెదకాకాని మండల పరిధిలోని కొప్పురావూరులోని ఒకటో పోలింగ్ కేంద్రం, అక్కడే రెండవ పోలింగ్ కేంద్రాన్ని ఉమెన్ మేనేజర్ పోలింగ్ స్టేషన్గా ఏర్పాటు చేశామన్నారు. ఈ పోలింగ్ స్టేషన్లో పోలింగ్ నిర్వహించే సిబ్బంది మొత్తం మహిళలే ఉంటారన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలు 141వ పోలింగ్ కేంద్రాన్ని, పొన్నూరు రూరల్ పరిధిలోని మునిపల్లె 163వ పోలింగ్ కేంద్రాన్ని, అర్బన్లో 177వ పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ స్టేషన్లుగా రూపొందించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి పిఒ, ఎపిఓతోపాటు ముగ్గురు ఇతర పోలింగ్ అధికారులుంటారన్నారు. నియోజకవర్గంలో 52 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తించామన్నారు. వీటిలో మైక్రో అబ్జర్వర్లు ఉంటారన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలైన మంచినీరు, ఎండ వేడిమిని తట్టుకునేందుకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేశామన్నారు. ఇకపోతే వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన వీల్ చైర్లను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో 2,209మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు. వీరిలో పిఒలు-242, ఎపిఒలు-260, ఓపిఒలు-1249, పోలీసులు-197,ఎన్సిసి, ఎన్ఎస్ఎస్-2, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు-46మంది, సెక్టార్ ఆఫీసర్లు-20మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు.

## కాపుల రిజర్వేషన్లు అమలుకాకుండా చేసిన ద్రోహి జగన్‌రెడ్డి

**: కాపుల ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రి,కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట, మే 11, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాపుల రిజర్వేషన్లు అమలు కాకుండా చేసి వారిని అన్నివిధాల అణగద్రొక్కిన ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని మాజీమంత్రి, నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశానికి ప్రత్తిపాటి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్‌నాయుడు, యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి లావు రుద్రమదేవిలు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూకేంద్రం ఇచ్చిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లలో 5శాతం కాపులకు ఇస్తే వారు ఎక్కడ ఎదిగిపోతారో అన్న అసూయ, ద్వేషంతో జగన్‌రెడ్డి దానిని తుంగలో తొక్కారని, ఇప్పుడు అతడి ప్రభుత్వాన్ని పార్టీని భూమిలోకి తొక్కడానికి కాపులంతా సిద్దంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలు పవన్‌కళ్యాణ్ పిలుపుతో ఈసారి ఏకమొత్తంగా కూటమికి ఓటేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో కాపులంతా నలిగిపోయారన్నారు. జగన్ వారికి ఇచ్చిన రిజర్వేషన్లు రద్దుచేయడమే కాక అధికారాన్ని కక్షసాధింపులకు ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం కాపులకు ఇచ్చిన పథకాలను తొక్కి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు కార్పోరేషన్ ద్వారా చంద్రబాబు ఏటా



వెయ్యికోట్లు విదేశీ విద్య అమలుకు ఒకొక్క విద్యార్థికి రూ 10లక్షలు మంజూరు కాపులకు 500 సామాజిక భవనాలు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని ఈ సందర్బంగా గుర్తుచేశారు. కాపు కులాలకు రూ లక్ష రాయితీతో 2లక్షల రుణసదుపాయాన్ని రుణ సదుపాయాన్ని కల్పించారన్నారు. ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు అమలుచేకపోవడం వలన ఐదేళ్లలో కాపు యువత 30వేల ఉద్యోగాలు కోల్పోయారిన ఆవేదన వ్యక్తం చేశారు. పవన్‌కళ్యాణ్‌పై 5ఏళ్లుగా వైకాపా చేస్తున్న హీనమైన దాడిని కూడా ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. ఎంత కష్టం వచ్చినా జగన్‌రెడ్డి పాలనను అంతమొందించాలంటే ఓట్లు చీలకూడదనే ఏకైక లక్ష్యంతో పవన్‌కళ్యాణ్ పనిచేశారని కొనియాడారు. ఇప్పుడు పిఠాపురంలో పవన్‌కళ్యాణ్ గెలుపును అడ్డుకోవడం జగన్‌రెడ్డి వల్లకాదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. రాష్ట్రంలో టాప్‌టెన్ మెజార్టిల్లో చిలకలూరిపేట ఉండటం ఖాయమని, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్ మెజార్టీ కూడా టాప్‌టెన్‌లోఉంటుందని తెలిపారు. పిఠాపురంలో వైసిపి అభ్యర్థికి డిపాజిట్ వచ్చే అవకాశం కూడా లేదన్నారు. స్థానికంగా అందరూ కోరుకుంటున్నట్లు నియోజకవర్గంలోని కాపు సోదరులు గర్వపడేలా కాపు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే కాపులకు 5శాతం రిజర్వేషన్ అమలవుతుయని అన్నారు. కాపు సామాజిక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కాపు కార్పోరేషన్‌కు రూ15వేల కోట్లు కేటాయిస్తానని మేనిఫెస్టోలో పెట్టించారన్నారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వంలో కాపులకు ప్రాధాన్యత లభించబోతుందని వివరించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ది ఒకేమాట, ఒకేబాట, అభివృద్ధి, సంక్షేమం ఉండబోతుందని పేర్కొన్నారు. ఈ సందర్బంగా వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈనెల 13వతేదిన జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటిని, యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కాపు నాయకులు విజ్ఞప్తి చేశారు.

## 10అంశాల ప్రణాళికతో తెనాలిని అభివృద్ధి చేస్తాం - నాదెండ్ల

**తెనాలి, మే 11 (ప్రభాతవార్త)**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అదే తరహాలో తెనాలి నియోజకవర్గంలో గత నాలుగు వారాలుగా చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి తనకు అనూహ్య స్పందన లభించిందని, ప్రజలు కోరుకున్న మార్పును సహకారం చేసుకునేందుకు రానున్న రోజుల్లో అధికారం చేపట్టగానే 10అంశాల ప్రణాళికతో తెనాలిని అభివృద్ధి చేస్తామని నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో నాదెండ్ల మనోహర్ తెనాలి అభివృద్ధికి రూపొందించిన 10అంశాల ప్రణాళిక బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధికారం అప్పగించిన తక్షణమే మొట్టమొదటగా తెనాలిలో గంజాయి విక్రయాలపై కొరడా ఝులిపిస్తామన్నారు. ప్రజలపై బలవంతంగా మోపిన చెత్త పన్నును రద్దు చేస్తామని, శానిటేషన్ విధానాన్ని మరింత మెరుగు పరుస్తామన్నారు. తెనాలి-విజయవాడ రహదారిని మంగళగిరి వరకు 4వే రోడ్డుగా, తెనాలి-గుంటూరు రోడ్డును నారా కోడూరు వరకు 4వేగా అభివృద్ధి చేస్తామన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలు జనసేన అజెండాలోని షణ్ముక వ్యూహం ద్వారా ప్రజల ప్రయోజనాలకు పెద్ద పీఠ వేస్తామన్నారు. యువత ఉపాధిని, ఉద్యోగ అవకాశాలను మెరుగు పర్చుకునే విధంగా స్కిల్ డవలప్‌మెంట్ శిక్షణా తరగతులకు తగు ప్రాధాన్యం కలి ్పస్తామని, కళలకు ముడిపడిన తెనాలిలో కళాకారులను ప్రోత్సహిస్తూ సంగీత అకాడమీని ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా డిజిటల్ లైబ్రరీ తీసుకువస్తామన్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల పరీక్షలు నిర్వహించుకునే విధంగా వైద్య సదుపాయాలను మిషనరీ ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లింల ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పిసూత షాదీఖానా, కమ్యూనిటీ హాలు, దళిత సామాజిక వర్గానికి స్మశాన వాటికల అవసరాన్ని గుర్తించి స్థలసేకరణ చేస్తామన్నారు. రాష్ట్రంలో కూటమి పార్టీల అభ్యర్థుల విజయం కోసం మార్పు కోరుకున్న ప్రజలు తమ వంతుగా కూటమి అభ్యర్థుల ఎన్నికల గుర్తుకు ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కుప్పస్వామి చౌదరి ఖ్యాతిని పెంచుతున్న జెకెసి కళాశాల

**- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్**

గుంటూరు కల్చరల్, మే 11,ప్రభాతవార్త

మనిషి సమగ్ర వికాసానికి విద్యమాత్రమే దోహదం చేస్తుందన్న స్ఫుహాతో 56సంవత్సరాల క్రితం జాగర్లమూడి కుప్పసా ్వమి స్ఫూర్తితో నెలకొల్పిన జేకెసి కళాశాల ఖ్యాతి ఖండాంతరాలకు విస్తరించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ పేర్కొన్నారు. జేకేసీ కళాశాల 56వ వారి ్షకోత్సవం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల మూల స్థంభాలైన కీర్తిశేషులు జాగర్లమూడి చంద్రమౌళి, జాగర్లమూడి నరేంద్రనాథ్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యఅతిధిగా పాల్గొన్న న్యాయమూర్తి కృపాసాగర్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యాజ్ఞానం అనంతంగా విస్తరించిందని దాన్ని అందుకుంటూ విద్యార్థులు సమగ్ర వికాసంతో వారు అనుకున ్న లక్ష్యాలను చేరుకోవాలని ఉద్బోదించారు. కేవలం ర్యాంకులు మార్కులతో కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, పర ్సనాలిటి డెవలప్‌మెంట్, కరెంట్ అఫైయిర్స్, కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలు, పోటీ పరీక్షల పట్ల ఆసక్తి కనపర్చాలని కోరారు. కళాశాల కార్యదర్శి, కార్యనిర్వాహణాధికారి జాగర్లమూడి మురళీమోహన్ మాట్లాడుతూ కళాశాల ఆడిటోరియంను తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల పాలక మండలి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా యుజిసి ఏ గ్రేడ్ గుర్తింపు పొందుతూ విద్యాప్రమాణాల స్థాయిని నిలబెడుతుందని వివరించారు. కార్యక్రమంలో సా ్వతకోత్సవ స్థాయి సంచాలకులు శరణు రామకృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంటూరి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పరుచూరి గోపిచంద్, పాలకమండలి సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు, నగర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




## సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, మే 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ప్రజా నాయకుడు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 4వ వార్డు పనసతోట ప్రాంతంలో డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ జహీర్ అహ్మద్, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ మేకల చంద్రకిరణ్‌రెడ్డి, డాక్టర్ వసంతరాయ, డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా మండలంలోని పెదరెడ్డిపాలెం గ్రామంలో వైకాపాలోకి 20 కుటుంబాల వారు చేరారు. వారికి ఎమ్మెల్యే గోపిరెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కేతముక్కల అగ్రహారంలో రెడ్‌షో నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు సిఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై ఆధారపడి ఉందన్నారు. ఆయనకు మద్దతు తెలపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ఐదేళ్ళుగా ప్రతి ఇంటికి చేరిన సంక్షేమాన్ని అందరూ గుర్తించాలన్నారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. తెలుగుదేశంపార్టీ, చంద్రబాబు, జనసేన, బిజెపిలను నమ్మవద్దన్నారు. వారి మాయమాటలకు మోసపోతే ఐదు సంవత్సరాలు సంక్షేమాన్ని మార్చిపోవడమేనని, రాష్ట్ర ప్రగతి కుంటుపడుతుందన్నారు. అలివికాని హామీలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న టిడిపి కూటమి అభ్యర్థులను ఓడించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

## నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, మే 11 ప్రభాతవార్త



నరసరావుపేట నియోజకవర్గంలో శనివారం టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విస్తృతంగా పర్యటించారు. రొంపిచర్ల, నరసరావుపేట మండలాల్లోని గ్రామాలలో ఆయన పర్యటించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా అధికారపార్టీ నుండి టిడిపిలోకి చేరినవారికి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ సామాన్య ప్రజలతో పాటు అధికార వైకాపాకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అవినీతి కారణంగా సొంత పార్టీ నుండే బెదిరింపులు ఎదుర్కొవాల్సి వచ్చిందన్నారు. ఎన్నికలు కావడంతో ధైర్యంగా బెదిరింపులను ఎదిరించి టిడిపిలోకి వారు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వార్ వన్‌సైడ్‌గా జరుగుతుందన్నారు. ప్రజలు అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని ఓడించేందుకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. టిడిపి పాలనలో రాష్ట్ర ప్రజలకు మేలు జరిగే అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆశీర్వదించండి వినుకొండ అభివృద్ధే శ్వాసగా పని చేస్తా..... కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ

**- గత ప్రభుత్వంలో వేల కోట్లతో అభివృద్ధి పనులు**

**- ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వల్ల కుంటుపడిన అభివృద్ధి**

వినుకొండ, మే 11, ప్రభాతవార్త



వినుకొండ నియోజకవర్గ ప్రజలతో జీ.వీ ఆంజనేయులుకు వీడదీయలేని సంబంధాలు ఉన్నాయి. పార్టీలతో సంబంధం లేకుండా తన వద్దకు సాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి పని చేస్తారనే పేరు సంపాదించుకున్నారు. వినుకొండ నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఎమె ్మల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారు. 2019లో మూడోసారి వినుకొండ నుంచి పోటీ చేసి ఓటమిపాలైనా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడారు. ఎన్నికల సమరం తుది దశకు చేరుకున్న తరుణంలో జీ.వీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు మండలాలతో పాటు, వినుకొండ పట్టణంలోని 32 వార్డుల్లో జీ.వీ, ఆయన కుటుంబసభ్యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పని చేశాను. వినుకొండ ప్రజలకు అన్ని వసతులు కల్పించి నియోజక వర్గాన్ని ఆదర్శంగా నిలపాలని తపించాను. గెలిచినా, ఓడినా ప్రజల ప్రయోజనాల కోసం శ్రమించాను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి వినుకొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని ప్రజలకు వివరిస్తున్నారు.



జీ.వీ, లావు గెలుపు పక్కా అంటున్న మక్కెన...వినుకొండలో కూటమి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు జీ.వీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలుకు పెద్ద ఎత్తున ప్రజల మద్దతు ఉందని వారి విజయం తథ్యమని తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ముమ్మర ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న మక్కెన మంచి వ్యక్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి చేయగల సత్తా గల నేత చంద్రబాబునాయుడు మాత్రమే అని ప్రజలు నమ్ముతున్నారని ఎన్నికల్లో ్ల ప్రజా కూటమిదే విజయం అంటున్నారు. బూతుల ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అబద్ధాలు, అభూత కల్పనతో వినుకొండ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు గ్రహించి బుద్ధి చెప్పాలన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా అనేక మంది వైకాపాకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తెదేపాలోకి చేరారు.

## ఈసి ప్రశ్నలకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి

**: లింగంగుంట్ల కావూరు ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి**

చిలకలూరిపేట,మే11,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఏమాత్రం విజ్ఞత ఉన్నా పథకాల విషయంలో ఎన్నికల సంఘం సంధించిన ప్రశ్నలన్నింటికి సమాదానం చెప్పాలని కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఎప్పుడో జనవరిలో బటన్ నొక్కిన వాటికి కూడా ఈ రోజువరకు ఎందుకు ఖాతాలలో నిదులు వేయకుండా నిలుపుదల చేశారో, ఆ వేలకోట్ల రూపాయిలు ఎటు మళ్లించారో, ఎవరికి దోచిపెట్టారో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. మండలంలోని కావూరు, లింగంగుంట్ల గ్రామాలలో ప్రత్తిపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామాలకు చెందిన మహిళలు, యువత, కార్యకర్తలు, ఘనస్వాగతం పలికారు. మే 13వతేదిన జరగనున్న ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా తనను, యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రత్తిపాటి అభ్యర్ధించారు.

## దళిత నాయుడుపై చేయి చేసుకున్న కోనా వెంకట్

**- భద్రత కల్పించాల్సిన ఎస్ఐ అధికారపార్టీకి తొత్తుగా మారిన వైనం**

**- పార్టీ మారతావా అంటూ దళితుడిపై దాడి - పోలిస్ స్టేషన్‌వద్ద ఉద్రిక్త వాతావరణం**

బాపట్లరూరల్ (కర్లపాలెం) మే 11, ప్రభాతవార్త:



దళిత నాయకులు, కార్యకర్తలపై అధికార పార్టీ దాడులకు పాల్పడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా, ఎన్నికలు జరుగుతున్నా అధికార పార్టీ అగడాలు మాత్రం అడ్డు అదుపులేకుండా పోయింది. ముఖ్యంగా దళితులపై అధికార మదంతో దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏరా పార్టీ మారతావా అంటూ...ఎస్ఐ సాక్షిగా దళిత నాయకుడుపై వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనా రఘుపతి సోదరుడి కుమారుడు ప్రముఖ సిని రచయిత, నిర్మాత కోనా వెంకట్ దాడి చేయడం జిల్లాలో శనివారం సంచలంగా మారింది. కోనా వెంకట్ తన బాబాయి కోనా రఘుపతి కి మద్దతుగా బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలానికి ఇన్‌చార్జ్‌గా వ్యవహారిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో గత పది రోజుల క్రితం దిండువారిపాలెంకు చెందిన యాదవ సమాజిక వర్గానికి చెందిన నేతపై ఇష్టానుసారంగా వ్యవహారించి దుర్భాషలాడం జరిగింది, అదే క్రమంలో గణపవరం గ్రామానికి చెందిన దళిత నాయకుడు వైసిపి వీడి తెలుగుదేశంలో చేరాడు, ఈ విషయాన్ని తెలుసుకున్న కోనా వెంకట్ తన పలుకుబడితో కర్లపాలెం పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. దళిత యువకుడు పార్టీ మారాడనే కోపంతో సాక్షాత్తు ఎస్ ఎదుటే పోలీస్‌స్టేషన్‌లో ఏరా పార్టీ మారతావా... అంటూ దుర్భాషలాడటమే కాకుండా దళిత యువకుడిపై చేయి చేసుకున్నాడు, దీంతో బాదితుడు, బందువులు వంటి మీద ఉన్న ఖాకీ న్యాయం చేయడానికేకాని దళితునిపై దాడి చేయించడానికి కాదంటూ వాదనకు దిగారు. మొదటి నుంచే అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతి పక్ష పార్టీల నేతలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే అరోపణలు సదరు ఎస్ఐ పై ఉన్నాయి. అధికారంలోకి రాకముందే దళితులపై దాడులా అంటూ బాదితులు పోలీసులపై అగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై దాడి చేసిన కోనా వెంకట్‌పై కేసు నమోదు చేసి బాదితులకు న్యాయం చేయాలంటూ స్టేషన్ ఎదుట ధర్నా కు దిగారు.

## ప్రజల కోసం,ప్రజల సంక్షేమం కోసం కూటమి ఏర్పడింది

**- బాపట్లలో అరాచకాలు పోవాలంటే కోనాను ఇంటికి పంపాలి**

బాపట్ల,మే11,ప్రభాతవార్త:



రాజకీయాలంటే ప్రజా సేవఅని నమ్మి తాను రాజకీయాల్లోకి రావడం జరగిందని బిజేపి, తెలుగుదేశం, జనసేన కూటమి ఉమ్మడి ఏమ్మేల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో శనివారం మాజి ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో గత ఐదేళ్ళ వైసీపి పాలనలో అరాచకం రాజ్యమేలిందన్నారు. ఇనుకమాఫియా, గంజాయి, ల్యాండ్ కన్వర్షన్ కోసం భారీగా లంచాలతో అవినీతి అనకొండగా ఎమ్మేల్యే మారాడన్నారు. ధర్మాన్ని కాపాడే వ్యక్తిగా, పది మందికి మంచి చేయాలి పేద వారికి అండగాఉండాలన్నదే నా ధ్యేయం అని అన్నారు. ఐదేళ్ళలో కోనా రఘుపతి చేసినఅ భివృద్ధి ఏమి లేదన్నారు. ఐదేళ్ళలో 5 రోడ్లు మినహా, అభివృద్ధి లేదన్నారు., మెడికల్ కళాశాల పునాదులు పడ్డాయని, ఇంకేమైనా అభివృద్ధి ఉందా అనిప్రశ్నించారు. అభివృద్ధి పలాలు అందరికి అందకపోయినా అవినీతి మాత్రం అందరికి సమానంగా పంచే వ్యక్తిగా అభివృద్ధి చేశారన్నారు. ఈ అరాచకాలు అంతం అవ్వాలంటే సైకిల్ గుర్తుపై ఓ టు వేయాలని ఆయన కోరారు. మాజి ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మనకి జరిగిన అన్యాయానికి అంతిమ గీతం పాడటానికి మన హాక్కులను ,మన అధికారాలను కాపాడుకునే అవకాశంఓటుకు మాత్రమే ఉందన్నారు. అందువలన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో ఓటు వేయాలని ఆయన కోరారు. నరేంద్ర వర్మ నిజాయితీ పరుడని, ఎవ్వరి అస్తులు లాక్కునే అలోచన లేని వ్యక్తి అని అన్నారు. దుర్మార్గ పాలనను అంతం చేయాలి, ఇసుక మాపియాకు అడ్డు కట్ట వేయాలన్నా సైకిల్ గుర్తు పై ఓటు వేయాలన్నారు. బాపట్లలో గంజాయిని ప్రోత్సహించి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తుంది వైసిపి నాయకులేనన్నారు. వైసిపికి దీనిలో భాగస్వామ్యం లేకుంటే దీనిని ఖండించి ఉక్కుపాదం మోపేవారన్నారు. తన తండ్రి విగ్రహంకోసం దేవాలయానినన కూల్చే అహంకారి అని అన్నారు. ఈ నెల13వ తేదిన జరుగనున్న ఏన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మ, ఎంపి అభ్యర్థిగా తన్నెటి కృష్ణప్రసాద్‌లను గెలిపించాలని ఆయన కోరారు.

## 100శాతం ఓటింగ్ ద్వారానే ప్రజాస్వామ్యం పరిపుష్టం

**--"లెట్స్ ఓట్" ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ మాలకొండయ్య**

గుంటూరు కల్చరల్,మే 11,ప్రభాతవార్త



ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఓటింగ్ 100శాతం పెరిగేందుకు యువత, విద్యారు ్థలు ఉత్సాహంగా పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని "లెట్స్ ఓట్" ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ పేర్కొన్నారు. గత 40రోజులుగా గుంటూరు నగరంలో ఓటర్లలో ప్రజాస్వామ్య విలువల పట్ల, ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ వేలాది మందిని ప్రభావితం చేసిన లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సంయుక్తాధ్వర్యంలో చివరి కార్యక్రమంగా శనివారం ఉదయం స్థానిక బ్రాడీపేటలోని అంబేడ్కర్ కూడలి వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఫస్ట్ ఓటర్స్ విద్యార్థులు, యువతీ యువకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఓటు ప్రాధాన్యత తెలియజేసే టి షర్ట్ ్స క్యాప్ ్స జాతీయ లెట్స్ ఓట్ పతకాలు చేపట్టి పాదాచారులకు అవగాహన కల్పించారు. లెట్స్ ఓట్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ టి.బాలాజి శ్రీనివాస్ ప్రతిజ్ఞ గావించి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే గత నెల రోజులుగా నగరంలోని ప్రధాన స్టేడియం, వివిధ పార్కులు, వాకింగ్ ట్రాక్స్, అపార్ట్‌మెంట్ ్స, రైతు బజారుల్లో ప్రజలను జాగృతం చేయడంతోపాటు, రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, నగర కమీషనర్‌ల సహకారంతో వేలాదిమంది ఫస్ట్ ఓటర్స్‌తో త్రీకె వాక్ నిర్వహించి వారిలో ఓటు ప్రాధాన్యత పట్ల చైతన్యం కలగజేసినట్లు తెలిపారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జాతీయస్థాయి గుర్తింపు పొందిన లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ బలోపేతానికి విద్యార్థులు యువకులు ముందుండి నడిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.వి.భాస్కర్, సీతారమేష్, వల్లూరి సదాశివరావు, పలువురు రోటేరియన్స్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హలో ఏపి...బైబై వైసీపీ అనే నినాదాన్నే ప్రజలందరూ ఏకపక్షంగా గెలిపించాలి

గుంటూరు క్రైమ్,మే 11,ప్రభాతవార్త



హలో ఏపి...బైబై వైసీపీ అనే నినాదాన్నే ప్రజలందరూ ఏకపక్షంగా గెలిపిస్తారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి జనసేన బిజేపి కూటమి ఎమ్మెల్యే అభ ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటువేసి కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసి సుపరిపాలనకు శ్రీకారం చుట్టాలన్నారు. అవినీతి పాలనను ఓటు అనే ఆయుధంతో అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన మన పిల్లల భవిష్యత్తును రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విజన్ ఉన్న చంద్రబాబుకు ప్రజలు పట్టం కట్టాలన్నారు. అవినీతి రహిత పాలనతో రాష్ట్ర ప్రగతిని పరుగులు తీయించే శక్తి ఎన్డీఏ కూటమికే ఉందని గుర్తు చేశారు. ఇప్పటికే మనం మోసపోయింది చాలని...ఇకనైనా మంచి పాలన సముచిత నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇక కొన్ని గంటలు మాత్రమే సమయం ఉంది...మనం బాగుందాం...రాష్ట్రాని ్న బాగుచేద్దాం...పేదరికం లేని నవ సమాజాన్ని నిర్మించేందుకు టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులమైన పెమ్మసాని చంద్రశేఖర్, గళ్లా మాధవిలను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే ,ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**మార్కాపురం,మే 11,ప్రభాతవార్త**

వైసీపి మైనార్టి నాయకులు ఎస్.కె.నజీర్అహ మ్మద్,డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాషాలతో కలిసి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ ఆలీబేగ్ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా ,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి వైసీపి మైనార్టీల సంక్షేమ జగన్ ధ్యేయం .4 ఎమ్మెల్సీ ,ఈ ఎన్నికలల్లో 7 ఎమ్మెల్యే సీట్లు మైనార్టీలకు కేటాయించిన ఘనత జగన్కే దక్కిందని ప్రభుత్వ నామిటెడ్ పోస్టుల్లో 50 శాతం అట్టడగు వర్గాలకు అందులో మైనార్టీలకు అగ్రతాంబూలం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘన స్వర్గీయ రాజశేఖర్ రెడ్డికి దక్కింది. మైనార్టీలను ఓటు అడిగే నైతిక హక్కు టీడీపి,జనసేన,బిజెపికి ఏ మాత్రం లేదు ,ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మైనార్టీల విద్యాభివృద్ధికి వైసీపి కృషి చేసిందని వైసీపి తిరిగి అధికారంలోకి రావడం తథ్యమని సంక్షేమం ,అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన జగన్ ప్రభుత్వం సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట్లో 526కు పైగా ప్రభుత్వ సేవలు పట్టణంలో 2 కోట్లతో షాదీఖానాను నిర్మించడం జరిగింది. రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు ,పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాజ్యోతి అయిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్కే దక్కింది. ప్రాంతాలకు ,కులాలకు ,మతాలకు అతీతంగా వైసీపి అభివృద్ధి చేసింది.

## మీ బిడ్డగా ఆదరించండి అభివృద్ధి చేస్తా



**ముండ్లమూరు, మే 11, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలో ఉల్లగల్లు గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ సినీ నటుడు శివాజీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రముఖ సినీ నటుడు శివాజీ మీ అందరికి తెలుసు మాకు సుపరిచితుడు శివాజీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం తెలుగు వారి ఖ్యాతి కోసం ఏపీకి ప్రత్యేక హోదా కోసం అమరావతి సాధన కోసం అనేక పోరాటాలు చేసిన పోరాట యోధుడు సామాజిక స్పృహకలిగిన నిజమైన హీరో శివాజీ అయితే మీ అందరికి తెలిసిన శివాజీ సినిమా నటుడితో పాటు బిగ్ బాస్లో అందర్ని ఆకట్టుకున్న మహానటుడు మన శివాజీ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మన భవిత కోసం కూటమి ప్రభుత్వం రావానలి పోలవరం సాధించాలని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం నా గెలుపు కోసం ఎన్నికల ప్రచారానికి వచ్చిన శివాజీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆడ బిడ్డగా మీ ఇంటి బిడ్డగా ఆదరించండి, అభిమానించండి, ఆశీర్వదించండి సైకిల్ గుర్తుపై ఓటేసి నన్ను, పెద్దలు మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరు పేరున విన్నవించుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## ఓటల్లారా ఆలోచించండి..

### - మీ భవిష్యత్తుకు నేను భరోసాగా నిలుస్తా

### - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మే 11, ప్రభాతవార్త**

ఓటల్లారా ఆలోచించండి.. మీ అమూల్యమైన ఓటు మీ భవిష్యత్తు కోసం వేస్తే ఐదేళ్లు మీకు నేను భరోసాగా నిలుస్తానని తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఎన్నికల చివరి ఘట్టంలో ఉన్నాం ప్రతి ఒక్కరూ మీ కోసం మీ భవిష్యత్తు కోసం భవిష్యత్తు తరాల కోసం ఆలోచించి ఓటేయండి, ఇప్పుడు వేసే ఓటు ఐదేళ్లు ప్రభుత్వం చేసే ప్రజా నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని, ప్రజారంజక పాలన కోసం ప్రతి ఒక్కరూ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని గడిచిన ఐదేళ్లు మనకు అనేక కష్టాలు నష్టాలు బెదిరింపులు, బతకడమే కష్టంగా మారిన దుర్భర పరిస్థితులు కనీస వసతులకు దూరంగా దుర్భర స్థితులు తాగునీరు లేక, సాగునీరు లేక అల్లాడిన రైతన్న వేదన మహిళలకు రక్షణ లేదు పన్నులు టాక్స్ల రూపంలో బాదుడు, విద్యుత్ ఛార్జీలు పెంపు పెట్రోల్ డీజిల్ పెంపు, ఇలా ఐదేళ్ల కష్టాలకు విముక్తి లభించే రోజు ఇక కొద్ది గంటలు మాత్రమే ఉందని ఆలోచించి ఓటెయ్యండని, నా కుటుంబ సభ్యుల్లారా నా సోదరులారా పెద్దల్లారా మీ అందరికి ముఖ్యంగా ఒక మాట చెబుతున్నాను నన్ను మీ బిడ్డగా ఆదరించారు అభిమానించారు నేను దర్శి నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగాను, ప్రతి పల్లెకు వెళ్లాను ప్రతి కాలనీకి వెళ్లాను ప్రతి సందుకు వెళ్లాను ప్రతి మహిళను పలకరించాను ప్రతి తాతను అవ్వను పలకరించాను వారి బాధలు విన్నాను, వారి సమస్యలు తెలుసుకున్నాను, మిమ్మల్ని లాభాలలో నడిపిస్తా తాళ్లూరు ప్రాంతంలో పాడి పరిశ్రమను ఆదుకుంటానని తెలియజేస్తున్నాను అదే విధంగా దర్శి ప్రాంతంలో తాగునీటికి ప్రతి ఇంటికి కుళాయి ఇచ్చి శాశ్వితంగా తాగునీటి అవసరాలు తీరుస్తానని మాట ఇస్తున్నానని తెలిపారు. దర్శి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని, కాబోయే ముఖ్యమంత్రి మన కూటమి ప్రభుత్వం అధిపతి నారా చంద్రబాబునాయుడు కూడా దర్శి సభలో మాట ఇచ్చారని మహాలక్ష్మికి భరోసా ఇస్తున్న దర్శి అభివృద్ధికి అండగా ఉంటామని అభివృద్ధి చేస్తామని దర్శిని మార్గదర్శికంగా మార్చేందుకు నేను కట్టుబడి ఉన్నానని, మీరు కూడా మీ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకుని మీ భవిష్యత్తు కోసం దుష్టపాలనను అవినీతి పాలనను అరాచక పాలనను కష్టాల పాలనను అంతమొందించేందుకు సిద్ధం కావాలన్నారు.

## పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లకు చర్యలు

**దర్శి, మే 11, ప్రభాతవార్త**

ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్తో పాటు మొత్తం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్కుమార్ చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన దర్శి నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంగా ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్ను సందర్శించారు. ఆదివారం ఇక్కడి నుంచి పోలింగ్ సామాగ్రిని నియోజకవర్గంలోని 282 పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ చేసేందుకు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాంగణంలో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ దిశగా ఈ ప్రాంగణంలోకి వచ్చే సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన ఉండేలా సైన్ బోర్డులు, బారికేడ్లు, సిటింగ్, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం, ఈ ప్రక్రియ మొత్తం పూర్తి స్థాయిలో వీడియో గ్రఫీ, సిబ్బందికి భోజన సదుపాయాలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ఆయన పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా పరంగా కేంద్ర బలగాలతో పాటు ట్రైనీ ఐపీఎస్లను కూడా ఇక్కడ విధుల్లో కేటాయిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. పోలింగ్ సామాగ్రిని సిబ్బంది తీసుకెళ్లేటప్పుడు ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన చెక్ లిస్టును అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు, ఏఆర్ఓలు, ఇతర అధికారులు ఉన్నారు.



## ముగిసిన ప్రచార పర్వం

**కురిచేడు, మే 11, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ముమ్మరంగా సాగిన ప్రచార పర్వం శనివారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో మండల కేంద్రమైన కురిచేడులో శనివారం రాత్రి మూగబోయినట్లు ఉంది. గత 20 రోజుల నుంచి మండల కేంద్రమైన కురిచేడులో హడావుడిగా తిరగాడుతున్న వైకాపా, టీడీపీ కార్యకర్తల కోలాహాలం తగ్గింది. గ్రామాల్లో ఎవరికి వారు ఓటర్లను సైలెంట్గా ప్రసన్నం చేసుకుంటున్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

### - ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి కందుల



**కొనకనమిట్ల, మే11, ప్రభాతవార్త**

టీడీపీతోనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని మార్కాపురం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం కొనకనమిట్లలో చివరి రోజైన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొనకనమిట్ల, ఎస్సీ కాలనీ, స్టేషన్పల్లిలో ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, ఆరు గ్యారంటీల పథకాలతో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి తాగు, సాగు నీరు అందించడం జరుగుతుందని, మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన బాబురావు, మాజీ కన్వీనర్లు చప్పిడి రామలింగయ్య, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కే.నరసింహారెడ్డి, నాయకులు కాటంరాజు, శ్రీకాంత్రెడ్డి, ముక్కాల శ్రీనివాసరెడ్డి, డేవిడ్, అంకాల రోశయ్య, భీమాంజనేయరెడ్డి, పెరికే సుఖదేవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. కొనకనమిట్ల స్టేషన్ పల్లిలో వైకాపాకు చెందిన కడెం ఆంజనేయులు టీడీపీలో మార్కాపురం టీడీపీ అభ్యర్థి నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరితో పాటు పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## జేవీవీ ఆధ్వర్యంలో పీపుల్స్ మేనిఫెస్టో కరదీపిక ఆవిష్కరణ



**కొనకనమిట్ల, మే 11, ప్రభాతవార్త**

జనవిజ్ఞాన వేదిక పొదిలి డివిజన్ ఆధ్వర్యంలో పీపుల్స్ మేనిఫెస్టో కరదీపికను జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జేవీవీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎస్పీ బాలయ్య, రిటైర్డ్ ఎంఈఓ యలమందరెడ్డి, జేవీవీ రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యంలు ఈ కరదీపికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయమైన విద్యను అందించాలని, ప్రజాస్వామ్యం, సెక్యూరిజం, శాస్త్రియ దృక్పథం రక్షణలపై చర్యలు చేపట్టాలని కోరారు. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని వారు సూచించారు. కరదీపికలతో పాటు ఓటు హక్కు అవగాహనపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా కార్యదర్శి దేవప్రసాద్, పెన్షనర్ల సంఘం నాయకులు బాదుల్లా, యూటీఎఫ్ నాయకులు పి.శ్రీనివాసరెడ్డి, జేవీవీ నాయకులు పీవీ కొండయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మద్యం షాపు వద్ద బారులు తీరిన మద్యం ప్రియులు

**కొనకనమిట్ల, మే 11, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మధ్యాహ్నానికే మద్యం షాపులు మూతపడటంతో ఉదయం నుంచే మద్యం కొనుగోలు కోసం షాపుల వద్ద అధిక సంఖ్యలో బారులు తీరి నిల్చున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా మద్యం బాబులు మద్యం కోసం క్యూలో నిల్చున్నారు. ఒక్కొక్కరికి ఒక క్వాటర్ బాటిల్ మంచి ఇవ్వకపోవడంతో మద్యం దుకాణదారుల అమ్మకందారులపై నిరసనకు దిగారు. గొట్లగట్టు, కొనకనమిట్ల, పెద్దారికట్ల ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద షాపులు తెరవకముందే క్యూ నిల్చొని మద్యం కోసం వేచి ఉండటం గమనార్హం. మధ్యాహ్నాం 1గంటలకే మూతపడటంతో మద్యం ప్రియులు నానా అగచాట్లకు గురయ్యారు. ప్రభుత్వంపై చివాట్లు పెట్టుకుంటూ వెళ్తున్నారు. కనీసం 4గంటల వరకు కూడా షాపులు ఉంచకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. బయట అధిక రేట్లకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదని, బెల్టు షాపులకు మద్యం చేరతుందోనని వారు ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్, స్థానిక పోలీసుల పర్యవేక్షణ లోపించడం వలనే బెల్టు షాపులకు మద్యం చేరుతుందని మద్యం ప్రియులు విమర్శిస్తున్నారు.

## అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా



**పొన్నలూరు, మే 11, ప్రభాతవార్త**

ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కొండపి నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ అన్నారు. చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోటపాడు, కల్లూరివారిపాలెం, బాలిరెడ్డిపాలెం, గ్రామాల్లో ఆదిమూలపు సురేష్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గ ఇన్ఛార్జిగా నియమించిన తక్కువ సమయంలోనే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి కోటి 15 లక్షలు, నియోజకవర్గంలో 27 రోడ్డు మరమ్మత్తుల కోసం రెండు కోట్లు 38 లక్షలు మంజూరు చేయించారని, అలాగే సొంత నిధులతో నియోజకవర్గంలో బోర్లు రిపేరు గ్రావెల్ రోడ్లు వంటివి అనేక కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. కొండపి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే రానున్న కాలంలో నియోజకవర్గానికి అతి ముఖ్యమైన సాగు, తాగునీటి ప్రాజెక్టు సంగమేశ్వరం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సహకారంతో పూర్తి చేస్తానని అన్నారు. 13వ తేదీ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్రెడ్డికి ఇద్దరికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండబత్తిన మాధవరావు, మండల జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కోటపాడు సర్పంచ్ కొండారెడ్డి, మండల మాజీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, స్థానిక నాయకులు నారపరెడ్డి మహేష్రెడ్డి, కల్లూరు వెంకటేశ్వరరెడ్డి, బాలు ఈశ్వర్రెడ్డి, అల్లూరి రెడ్డి, దానియేలు, నాగిరెడ్డి సుబ్బారెడ్డి, ప్రతాప్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### - ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి



**పొన్నలూరు, మే 11, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని టీడీపీ జనసేన, బీజేపీ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారం చివరి రోజు మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు వంటివని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తులకు ఇబ్బందులు కలిగించే విధంగా జగన్మోహన్రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని బలవంతంగా తెస్తున్నారని స్వామి విమర్శించారు. భూ యాజమాన్య హక్కు చట్టం ద్వారా ప్రజలు తమ ఆస్తులు కాపాడుకోవడానికి నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ యజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకం చేస్తారని స్వామి అన్నారు. జగన్మోహన్రెడ్డికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకుందని, కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు ఆమోదించారని స్వామి అన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా తొలి సంతకం మెగా డీఎస్సీ మీద చేస్తూ నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్రానికి పరిశ్రమలు, పెద్ద ఎత్తున ప్రోత్సహించి 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. అప్పటి వరకు నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందన్నారు. మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మహిళలకు అండగా నిలుస్తుందని, గతంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం ఉద్యోగాలు, రాజకీయాల్లో హక్కులు కల్పించి మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారన్నారు. చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను నెలకొల్పి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడుగా నిలవడంతో పాటు మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారన్నారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తూ మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వరకు అర్హత ఉన్న ప్రతి మహిళకు ప్రతి నెల రూ.1500 లు అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది చదువుకునే బిడ్డలు ఉంటే అంత మందికి ఏటా 15 వేలు అందించడంతో పాటు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. రైతులకు అండగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు రూపాయలు పంట సహాయం అందించడం జరుగుతుందన్నారు. కొండపి నియోజకవర్గం ప్రజల జీవనాడి అయిన సంగమేశ్వరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగునీటికి తాగునీటికి శాశ్విత పరిష్కారం చూపిస్తామన్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడిక వలస వచ్చారని, స్థానికంగా గత 20 ఏళ్లుగా మీ మధ్య ఉంటూ మీ కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన స్వామిని ఆదరించి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాస్రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాఘవరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణరెడ్డి, గుమ్మల వెంకటరావు, మండవ మురళి, జనసేన నాయకులు కనపర్తి మనోజ్కుమార్, పల్లపోతు ప్రసాద్, పల్లపోతు రమేష్, పల్లపోతు కోటేశ్వరరావుతో పాటుటీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 925 పొగాకు బేళ్ళకు విక్రయాలు

**సంతనూతలపాడు, మే 11, ప్రభాతవార్త**

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు ఒకటో పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో 925 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగాయి. చీమకుర్తి మండలం కేవీపాలెంకు చెందిన 1091 పొగాకు బేళ్ళను వేలానికి అనుమతించారు. వీటిలో వివిధ కారణాలచే 156 పొగాకు బేళ్ళను తిరస్కరించారు. పొగాకు కిలో ఒక్కంటికి అత్యధిక ధర రూ.299, అత్యల్ప దర రూ.205, సరసరా ధర రూ.271.35 పైసలు లభించాయి. వేలంలో 18 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణాధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

## 29 మద్యం సీసాలు పట్టివేత




**సంతనూతలపాడు, మే 11, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ వెంకట శేషయ్య అనే వ్యక్తి వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 29 మద్యం సీసాలను స్వాధీన చేసుకున్నట్లు మద్దిపాడు ఎస్సై మహేష్ తెలిపారు. దీనిపై సదరు వ్యక్తి శేషయ్యపై కేసు నమోదు చేసి ఈ మేరకు అతనను అరెస్టు చేసినట్లు ఎస్సై మహేష్ పేర్కొన్నారు.

## నియోజకవర్గాల్లో పలు మండలాల్లో 850 మంది టీడీపీ నుండి వైసీపీలోకి చేరిక



**సంతనూతలపాడు, మే 11, ప్రభాతవార్త**

సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని చీమకుర్తి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల పరిధిలో గడిచిన ఐదు రోజుల్లో జరిగిన గడపగడపకు మన నాగార్జున అన్న కార్యక్రమంలో 580 మంది టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో వీరికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గంలో వైసీపీ గెలుపు తథ్యమని నాగార్జున వెల్లడించారు. నియోజకవర్గంలో ముమ్మరంగా టీడీపీ వర్గీయులు వైసీపీ చేరుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తనను, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్లను గెలిపించాలని కోరారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి - ఆర్వో

**కొండపి, మే 11, ప్రభాతవార్త**

ఈ నెల 13వ తేదీన కొండపి నియోజకవరంలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి 283 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ.కుమార్ తెలియజేశారు. 11వ తేదీ ప్రచారం ముగిసిన తరువాత నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులు నియోజకవర్గంలో ఉండరాదని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పార్టీల వారు పోలింగ్ బూత్కి 200 మీటర్ల దూరంలో శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 100 మీటర్ల లోపల ఎటువంటి వాహనాలు అనుమతించబడవన్నారు. సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ఓటు వినియోగించుకోవడానికి వచ్చే సమయంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన 12 రకాల గుర్తింపు కార్డును వెంట తీసుకురావాల్సి ఉందని అన్నారు. కావున ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

# బూచేపల్లి సుబ్బారెడ్డికి నివాళి

## – నివాళులర్పించిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



**దర్శి, మే 11, ప్రభాతవార్త**

దర్శి మాజీ ఎమ్మెల్యే అన్నదాత పేదల పాలిట పెన్నిది బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బూచేపల్లి సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా చీమకుర్తిలోని ఆయన సమాధి దగ్గర పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కుటుంబ సభ్యులు బూచేపల్లి నందినిలు. ఈ సందర్భంగా అభిమానులు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దాయన లేని లోటును స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.



# ఓటుతో వైసీపీకి విముక్తాంధ్రాన్ని సాధిద్దాం

## – ఏలూరి



**చిన్నగంజాం(మార్టూరు), మే 11, ప్రభాతవార్త**

మార్టూరు మండలం ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజా కూటమి పర్చూరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఏలూరి తన నియోజకవర్గ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలోని ప్రజల స్పందనని చూస్తే ఎప్పుడెప్పుడు ఎన్నికల తేదీ వస్తుందా ఓటు వేసి ఎంత తొందరగా ఈ అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని వదిలించుకుందామా అని ఓటర్లలో ఉత్సాహాన్ని చూస్తే అనిపిస్తుందని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ ఓటుతో అవినీతి అహంకార వైకాపాను తరిమికొట్టాలని కోరారు. గత ఐదు సంవత్సరాలలో ఈ వైసీపీ ప్రభుత్వం మన బ్రతుకుల్ని బీడువారిచ్చిందని ఇలాంటి భ్రుత్వాన్ని త్వరగా ఇంటికి పంపించాలని ఆత్రుతతో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. ఓటర్లందరూ మీ అమూల్యమై ఓటు హక్కుతో వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్‌ని సాధించాలని కోరారు. ఓటర్లను అవతల వారు ప్రలోభాలకు గురి చేశారని భయపెడతారని ఆయన అన్నారు. అట్టి ప్రలోభాలకు గురి కావద్దని ఓటర్లందరిని కోరారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు పోలింగ్ బూత్‌ల వద్ద ఎండ తీవ్రత కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. పర్చూరు నియోజకవర్గంలోని ఓటర్లందరూ బీజేపీ, జనసేన, టీడీపీ ప్రజా కూటమి బలపరిచిన శాసనసభ అభ్యర్థిని నేను మీ ఏలూరి సాంబశివరావుకి అలాగే బాపట్ల పార్లమెంటు లోకసభ అభ్యర్థి అయిన కృష్ణప్రసాద్‌కి బ్యాలెట్ బాక్స్ పైన ఉండే ఒకటో నెంబరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ప్రజా కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైఎస్సార్‌సీపీలో చేరిన 30 టీడీపీ కుటుంబాలు




**తాళ్లూరు, మే 11, ప్రభాతవార్త**

వైఎస్సార్ సీపీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని దర్శి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదురెడ్డి పేర్కొన్నారు. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తూర్పుగంగవరం చెందిన 30 కుటుంబాలు దర్శిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాదురెడ్డి సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. వారికి శివప్రసాదురెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు షేక్ అబ్దుల్ రహమాన్ కుమారులు అస్రాఫ్, హాసన్ భాషా, అర్షాద్, కలాంతో పాటు తదితర కుటుంబాలు వారు ఉన్నారు. ఈ సందర్భంగా శివప్రసాదురెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడ శ్రీధర్‌రెడ్డి(ఎన్ఆర్ఐ), జిల్లా యూత్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగమల్లేశ్వర్‌రెడ్డి, మన్నేపల్లి సొసైటీ ఛైర్‌పర్సన్ కుమ్మిత జయరామిరెడ్డి, నాయకులు గుజ్జల యోగిరెడ్డి, సయ్యద్ లతీఫ్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే వైసీపీకి అండగా నిలవండి

## – కుట్రలు పన్నే కూటమిని తరమండి – వైసీపీ అభ్యర్థి రామకృష్ణారెడ్డి

**మాచర్ల, మే 11,ప్రభాతవార్త**



రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించే వైసీపీకి అందరూ అండగా నిలవాలని, అధికారం కోసం కుట్రలు పన్నే కూటమిని తరమాలని వైసీపీ మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కంభంపాడు, కొత్తూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారరథంపై ప్రతి వీధికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసీపీతోనే సాధ్యమన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఐదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. మరోమారు అవకాశం ఇస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరినీ అందలం ఎక్కించిన జగనన్నకు మనమంతా అండగా నిలవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని నిత్యం కాంక్షించే తనను మరోమారు ఆదరించి ఆశీర్వదించాలన్నారు. వరికపూడిశెల పూర్తి వైసీపీతోనే సాధ్యమన్నారు. వరికపూడిశెల అసాధ్యమని చేతులెత్తేసిన టీడీపీ నేతలు ఇప్పుడు వరికపూడిశెల తెస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోనైనా, నియోజకవర్గంలోనైనాసాగు, తాగునీరుపుష్కలంగాఅందాలంటే వైసీపీ గెలుపుతోనే సాధ్యపడుతుందన్నారు. మనమంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. కూటమి నేతలు కుట్రలు పన్నుతున్నారని, ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్త వహించాలని, ఆదరించిన పార్టీని ఎన్నటికీ మరువవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

### పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ

ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముగించుకున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణానికి చేరుకున్నారు. అప్పటికే వేలాదిగా పార్టీ శ్రేణులు ఆయన కోసం వేచి ఉన్నారు. పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి పార్కు సెంటరు వరకు భారీ ర్యాలీ జరిపారు. తమ అభిమాన నేత వెంట నేతలు, కార్యకర్తలు ఎక్కడా కూడా అలసట చూపకుండా ఒక్కో అడుగు కదిపారు. వేలాది మంది నేతలు రోడ్డుకు ఇరువైపులా కదిలి వస్తుంటే పండుగలా అనిపించింది. అడుగడుగునా పూలవర్షం కురిసింది. మహిళలు హారతులు పట్టారు. తన వెంట నడిచిన నేతలు, కార్యకర్తలు, అభిమానులకు పీఆర్కే కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# వందశాతం హామీలు అమలు చేసిన నాయకుడు జగన్

## – ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల, మే 11 ప్రభాతవార్త**

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసుకొని చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. వేల కోట్ల రూపాయలను రాష్ట్రంలోని అక్కాచెల్లెమ్మలకు పంపారన్నారు. వైఎస్ఆర్ పెన్షన్, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం ద్వారా ఆదుకున్నారన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. నియోజకవర్గానికి సంక్షేమ పథకాల రూపేణా రూ. 3 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. 1.20 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చామన్నారు. కరోనా వంటి సమస్యలు వచ్చినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. బ్రహ్మారెడ్డి నియోజకవర్గంలోకి వచ్చాక రెండు ఫ్యాక్షన్ హత్యలు జరిగాయన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ప్రజలను రెచ్చగొడుతూ ఘర్షణలకు దారితీస్తున్నారన్నారు. అభివృద్ధి చేశాం అని ఓట్లు అడగాలి గానీ.. దద్దమ్మల్లా మహిళలపై దాడులు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 పడకలుగా ఉన్న ప్రభుత్వాసుపత్రికి 50 పడకలు చేసి నూతన బిల్డింగ్‌లు నిర్మించామని గుర్తు చేశారు. నాగార్జున సాగర్‌లో రూ. 5 కోట్లతో ఆసుపత్రిని అభివృద్ధి చేశామన్నారు. కేంద్రీయ విశ్వ విద్యాలయాన్ని రూ. 70 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తాను నాలుగుసార్లు గెలిచినప్పటికీ మూడు సార్లు ప్రతిపక్షంలో ఉన్నానని, 2019లో గెలిచినప్పటికీ రెండేళ్లపాటు కరోనా విపత్తు వచ్చిందని చెప్పారు. మిగిలిన మూడేళ్లలో నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. నా ద్వారా మీ కుటుంబానికి సాయం అంది ఉంటే తనకు ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి చేసే నాయకుడు కావాలా.. మోసం చేసే నాయకుడు కావాలా అని ప్రశ్నించారు. పల్లెల్లో ప్రశాంతంగా జీవించాలంటే జగనన్నకు ఓటు వేయాలన్నారు. ఏ ప్రభుత్వం మీకు మంచి చేసుంటే వారికి అండగా నిలవాలన్నారు. సోమవారం జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# రౌడీ రాజ్యానికి చరమగీతం పాడుదాం

## – నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి పాటుపడదాం – గురజాల మాజీ శాసనసభ్యుడు యరపతినేని

**పిడుగురాళ్ల, మే 11 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నడుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి రౌడీ రాజ్యానికి చరమగీతం పాడుదాం.. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని సాధించుకుందామని గురజాల మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్ తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాష్ట్రాన్ని రౌడీ రాజ్యంగా చేశారన్నారు. దీనికి కొంత మంది పోలీసు అధికారులు వత్తాసు పలకడంతో రాష్ట్రం హత్యా రాజకీయాలకు నిలయమైందన్నారు. వైసీపీ అరాచకాలతో ప్రతి ఒక్కరినీ అణచివేయడం చాలా బాధాకరమన్నారు. టీడీపీ హయాంలో ప్రతిపక్ష నేతలను ఎవరైనా దూషిస్తే చంద్రబాబు ఖండించే వారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలతో ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే కౌరవసభలో దుర్యోధనుడు, దుశ్శాసనుడిగా వికట అట్టహాసం చేయడం సిగ్గు చేటన్నారు. సొంత చెల్లిని, తల్లిని బయటకు పంపిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. ఇలాంటి దుర్మార్గులు రాష్ట్రాన్ని పాలించడానికి పనికిరారన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పేందుకుసిద్ధంగా ఉన్నారన్నారు. రాజకీయాల్లో పదవులున్నా లేకున్నా ప్రజలపై అభిమానంతో ఉండాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే రూ. 10 లక్షల చంద్రన్న బీమాను తన సొంత డబ్బులతో నియోజకవర్గం లో రూ. 1.50 లక్షలు అందిస్తామన్నారు. అలాగే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండగా, తాను మరో గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తానని చెప్పారు. గతంలో హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ. లక్ష ఇచ్చానని, వేళాంగిని మాత యాత్రకు ఉచిత బస్సు యాత్రను పెట్టామని, వీటిని రానున్న రోజుల్లో కూడా అమలు చేస్తామని అన్నారు. ప్రతి పేదవాడికి సొంతస్థలం ఇచ్చి గృహం నిర్మించుకునే విధంగా ఆర్థికసాయం అందిస్తామన్నారు. ప్రతి పథకంకూడావెంటనే అమలయ్యేలా చేస్తామన్నారు. ఎన్నికల్లో తనను,



ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమం అందాలంటే జగనే రావాలి

## – ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ముఖాముఖి

**మాచర్ల, మే 11 ప్రభాతవార్త**

సుదీర్ఘ ప్రచార కార్యక్రమం ముగింపు దశకు చేరుకున్న క్రమంలో నాలుగుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికై మాచర్లలో చరిత్ర సృష్టించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం వార్తతో ముచ్చటించారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సవివరంగా తెలిపారు.


### విద్యా వ్యవస్థపై ...

చిన్నారి విద్యార్థులకు బడి అనేది ఆసక్తి కలిగించాలి. పాడుబడ్డ ప్రభుత్వ స్కూళ్లకు తమ బిడ్డలను పంపేందుకు తల్లిదండ్రులకు కూడా మనస్కరించక స్థాయికి మించి ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక నాడు-నేడుతో స్కూళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతోపాటు రంగురంగుల బెంచీలు, డిజిటల్ బోర్డులు, కార్పొరేట్ స్థాయిలో బడికి రంగులు, బాత్‌రూంలు అమర్చి చదివితే ప్రభుత్వ బడుల్లోనే చదివే ఆలోచన వచ్చేలా చేసి విద్యావ్యవస్థను మెరుగుపరిచారు. జాతీయస్థాయిలో పరీక్షలకు సిద్ధపడేలా సిలబస్‌లను రూపొందించడంతోపాటు సాంకేతికతను హైస్కూల్ స్థాయిలోనే అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే. మరింత ప్రోత్సాహం కలిగించేందుకు అమ్మఒడి పథకం ద్వారా నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు పంపిన తొలి ముఖ్యమంత్రి కూడా జగనే అవుతారు.

### రైతాంగం బాగుపడేలా ...

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతాంగ ఆర్థిక అభివృద్ధి కోసం చేసిన కార్యక్రమాలు అనేకం ఉన్నాయి. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సీడి, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ల కొనుగోలుపై సబ్సీడి, ఆర్‌బీకే సెంటర్ల ఏర్పాటు వంటి అంశాలు గత ప్రభుత్వాలకు కనీస ఆలోచనే రాలేదు. ఉచిత విద్యుత్ ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగించడం రైతుల పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. వీటితో రైతు సంక్షేమ ప్రభుత్వంగా వైసీపీ ప్రభుత్వానికి ముద్ర పడింది.

### ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ...



ఏ ముఖ్యమంత్రి తీసుకోని ప్రజారోగ్య చర్యలను ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే తీసుకున్నారు. గతంలో రూ. 5 లక్షలకు పరిమితమైన ఆరోగ్యశ్రీని రూ. 25 లక్షలకు పెంచి పేదల ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను చాటుకున్నారు. ఆరోగ్యశ్రీ కింద రాని జబ్బులను ఎంతో ఉదారంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం అందిస్తుంది అందరికీ తెలిసిందే. డాక్టర్లను, నర్సులను వైద్యరంగంలో ఇతర సిబ్బందిని రిక్రూట్ చేసుకొని ప్రజారోగ్య సమస్యలను మరింత మెరుగ్గా వైద్యం అందించే చర్యలను చేపట్టారు. ప్రతి పంచాయతీలో హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి వైద్యాన్ని పేదలకు మరింత దగ్గర చేశారు. ఆసుపత్రులను, అందులోని వసతులను పూర్తి మెరుగ్గా చేశారు.

### సచివాలయ వ్యవస్థతో పెనుమార్పు ...

సచివాలయ వ్యవస్థ అనేది వినూత్న ప్రక్రియ. ఇది దేశానికే ఆదర్శమైన వ్యవస్థ. ఏ ప్రభుత్వానికీ రాని ఆలోచన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రావడం ముదావహం. వైద్యం, విద్య, ఇంజనీరింగ్, సర్వే, రెవెన్యూ, మహిళా పోలీస్ వంటి అనేక శాఖలను గ్రామస్థాయిలోకి సచివాలయం ద్వారా పంపి రమారమి ఆ వ్యవస్థ ద్వారా 600 పౌర సేవలను అందించడం జగన్‌కే సాధ్యమైంది. ఇది ఒక విప్లవాత్మకమైన మార్పు. అలాగే వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమం ప్రజల చేతికి అందేలా చేసిన ప్రక్రియ ఇంకెవరి ఆలోచనల్లో కూడా పుట్టి ఉండదు.

ఒక అంశం మీద ఏమిటి... ప్రతి అంశంలోనూ జగన్ అనే వ్యక్తి తన ఆలోచనలన్నింటికీ రూపకల్పన చేసి ప్రభుత్వ పాలనలో తన మార్కును వేశారు. పెన్షన్ రూ. 3 వేలకు పెంపు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణంతోపాటు రుణమాఫీ, చిరువ్యాపారులకు ఆర్థిక అండ, ఆటో డ్రైవర్లకు యేటా రూ. 10 వేలు వంటి స్కీములతో పేదల ఆర్థికాభివృద్ధికి జగన్ సహకరించారు. ఇప్పుడు టిప్పర్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు కూడా యేటా రూ. 10 వేల స్కీమును మరోమారు ఎన్నికయ్యాక అమలు చేస్తారు. పొరపాటునో, గ్రహపాటునో ప్రభుత్వం మారితే కార్పొరేట్ స్కూళ్లను బాగు పరిచేందుకు ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. అలివిగాని హామీలు కూటమి ఇచ్చింది. ప్రజా సంక్షేమం, సంక్షేమ కార్యక్రమాల కన్నా చంద్రబాబుకు సంస్కరణలపైనే మక్కువ ఎక్కువ. ఆయనంటూ వస్తే ఇటువంటి ఉచితాలన్నింటినీ పక్కనపెట్టి సంస్కరణలకే పెద్దపీట వేస్తారు. నాలుగురోడ్లు, ఐదారు భవనాల నిర్మాణం అభివృద్ధి కాదు. ఒక్కో కుటుంబం ఇటువంటి పథకాల వల్ల ఆర్థికాభివృద్ధి సాధిస్తే అదే పెద్ద అభివృద్ధి. అలాగని అభివృద్ధి జరగలేదని చంద్రబాబు చేస్తున్న ప్రచారంలో కూడా వాస్తవం లేదు. పోర్టులు, 17 మెడికల్ కళాశాలలు, 17 వేల పంచాయతీల్లో ఆర్‌బీకే, సచివాలయ, విలేజ్ క్లినిక్ నిర్మాణాలు చంద్రబాబు కళ్లకు కనపడడం లేదు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ పేదలకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచాలన్న ఆలోచన కూడా చేయరు. ఎందుకంటే నాలుగు అబద్ధాలు, పది మంది గుంపు పార్టీలు కలిసి ఎవరైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చనే ఆలోచన రాజకీయ నేతలకు కలుగుతుంది.

# ఆగిన మైకులు – ముగిసిన ప్రచార భేరి

## – నేటి నుండి 144 సెక్షన్ అమలు

**సింగరాయకొండ,మే 11,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎండల సైతం లెక్కచేయకుండా వాడి వీడిగా సాగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారాలకు తెరపడింది. రాష్ట్రంలో జరగనున్న 25 లోక్‌సభ 175 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల ప్రచార గడువు శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఇక పార్టీలన్నీ 13వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియపై దృష్టి సారించాయి. అందుకు తగిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

### నేటి నుండి మండలంలో 144 సెక్షన్ అమలు

మండలంలో శనివారం సాయంత్రం 6 గంటలకు నుండి సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసేంత వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలని ఎస్సై శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా మే 13 వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటలలోపు పోలింగ్‌ను జరుగుతుందని ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని పది గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.



# ముగిసిన ప్రచారపర్వం – అమలులోకి 144 సెక్షన్

**మాచర్ల, మే 11, ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారపర్వం శుక్రవార సాయంత్రంతో ముగిసింది. సోమవారం పోలింగ్ జరగనుంది. నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. ఇకపై ఎటువంటి ప్రచారాలు నిర్వహించేందుకు అనుమతి లేదు. నియోజకవర్గంలోని 299 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ జరగనుంది. 64 కేంద్రాల్లో వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన చర్యలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ సెక్టార్ పరిధిలోని అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై వారితో చర్చించారు.



12-5pg-II-8exHMNWJQEL.qxd:12-5pg-II-8exHMNWJQEL.qxd 01/01/01 6:33 AM Page 1



# టి20లో పసికూన చేతిలో పాక్ చిత్తు

## వరల్డ్ కప్ ముందు బిగ్ షాక్



**న్యూ ఢిల్లీ:** బాబర్ అజామ్, మహ్మద్ రిజవాన్ లాంటి టీ 20 స్పెషలిస్టులతో పాటు, షహీన్ అఫ్రిది, నజీమ్ షా లాంటి ప్రపంచ స్థాయి పేసర్లు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో ఉన్నా పసికూన చేతిలో ఊహించని ఘోర పరాజయం ఎదురైంది. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి టీ 20 టోర్నీలో ఐర్లాండ్, పాకిస్థాన్ మధ్య జరిగినమ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బ్యాటింగ్‌లో పర్వా లేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. మరోవైపు సమిష్టిగా రాణించిన ఐర్లాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో మట్టి కరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ బాబర్ అజం 57 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఆయూబ్ 45 పరుగులు, ఇఫ్తికర్ అహ్మద్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలకంగా వ్యవహరించారు. ఐర్లాండ్ బౌలింగ్‌లో యంగ్ రెండు వికెట్లు పడగొట్టగా, ఏడెర్, వైట్ తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ జట్టు ఓటమి ఖాయమనుకున్న సమయంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందించారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో 5 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ జట్టు 19.5 ఓవర్లలో భారీ స్కోరును చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఆండ్రీవ్‌బల్బర్నీ 55 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీటెక్టర్ 36 పరుగులతో అతనికి సహకరించాడు. చివర్లో మ్యాచ్ ఉత్కంఠ నెలకొన్నా కాంప్‌హర్ 15 పరుగులు, డెలానీ 10 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిచేసి పాకిస్థాన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. కాగా వచ్చే నెలలో ప్రారంభం కాబోతున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ముందు ఈ మ్యాచ్‌లో ఓటమి చెందడం పాకిస్థాన్ జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు.



# డైమండ్ లీగ్‌లో భారత్‌కు రజతం

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో భారత్‌కు తృటిలో స్వర్ణం చేజారింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణాన్ని చేజార్చుకున్నాడు. డైమండ్ లీగ్‌లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జవెలిన్ విసిరిన నీరజ్ రతజాన్ని సాధించాడు.

ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాద్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానానిన కైవలసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84, 93, 86, 18, 82, 228 మీటర్ల దూరానాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసు కున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విరిసిన నీరజ్, వాద్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. ఈ విధంగా నీరజ్ స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తంగా 76.31 మీటర్ల మేర వసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గ్రెనెడాకు చెందిన మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంలో కాంస్య పతాకాన్ని అందుకున్నాడు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు...

# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు గైర్హాజరు



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను ముగింపునకు మరో రెండు వారాల సమయమే మిగిలి ఉంది. వారంలో లీగ్ మ్యాచ్‌ల తర్వాత వారంలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. అయితే ఈ మెగా లీగ్‌కు పలువురు క్రికెటర్లు గైర్హాజరవుతున్నారు. ప్లే ఆఫ్‌కు వెళ్లే జట్ల ఫ్రాంచైజీ లకు ప్రధానంగా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లు బిగ్ షాక్ ఇవ్వనున్నారు. వెస్టిండీస్ స్వదేశంలో టీ 20 సిరీస్‌ను నిర్వహిస్తోంది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ మూడు టీ 20 మ్యాచ్‌లకు ఆతిధ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23న టీ 20 తొలి మ్యాచ్, 25న రెండో మ్యాచ్, 26న సిరీస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లు జమైకాలోని సబీనా పార్క్‌లో జరుగుతాయి. అదే సమయంలో ఈ నెల 21న ఐపీఎల్ క్వాలిఫైయర్ మ్యాచ్, 22న ఎలిమినేటర్ జరుగు తుంది. ఇక 24న క్వాలిఫయర్ 2 జరగనుండగా, 26న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో వీటికి వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ప్లేయర్లు హాజరు కావడం లేదు.

## శుభమన్‌గిల్‌కు

# రూ.24 లక్షల ఫైన్



**న్యూ ఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు 24 లక్షల రూపాయల మేర ఫైన్ పడింది. స్లోగా బౌలింగ్ చేయడం వల్ల ఈ జరిమానా వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం వల్ల ఆ జట్టుకు ఈ ఐపీఎల్ 17వ సీజనులో ఫైన్‌కు గురి కావడం ఇది రెండో సారి. కెప్టెన్‌తో సహా 11 మంది ప్లేయర్లకు కూడా ఫైన్ వేశారు. అంతే కాకుండా వీరితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. జట్టులోని 11 మంది క్రికెటర్లకు 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే దాన్ని ఫైన్‌గా వేస్తారు.

# బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడిన గుకేశ్



**న్యూ ఢిల్లీ:** భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడాడు. ఇటీవలే క్యాండిడేట్స్ చెస్ టోర్నీ విజేతగా నిలిచిన గుకేశ్ సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో భాగంగా ర్యాపిడ్ రౌండ్స్‌లో తడబడ్డాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరుగుతున్న సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో 8వ రౌండ్‌లోని చైనాకు చెందిన వీయితో ఆడిన గేమ్‌లో ఓడిన గుకేశ్ 9వ రౌండ్‌లో పోలండ్‌కు చెందిన జాన్ క్రిస్టోఫ్ చేతిలో పరాభయం పాలయ్యాడు. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసిన అర్జున్ 8వ రౌండ్‌లో ప్రజ్ఞానందతో జరిగిన గేమ్‌ను డ్రా చేసుకుని 9వ రౌండ్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కేమర్ చేతిలో ఓడాడు.

# మసాలా వివాదంపై స్పైసెస్ బోర్డు చర్యలు..

**ముంబై, మే 11:** ప్రపంచంలో స్వాతంత్ర్యానికి ముందునుంచే ఇండియా సుగంధద్రవ్యాలకు పెట్టింది. పేరు. అయితే తాజాగా దేశీయ స్పైస్ ఉత్పత్తి కంపెనీలపై వచ్చిన వరుస ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో స్పందించిన విషయం విదితమే. తాము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనుమతులు అందిస్తున్నట్లు ఆరోపణలను ఖండిస్తూ వివరణ ఇచ్చింది. ఇటీవల కొన్ని దేశాల్లో భారత్ నుంచి ఎగుమతి చేయబడిన మసాలా ఉత్పత్తుల్లో కేన్సర్ కారక రసాయనం ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు వచ్చిన ఆరోపణలతో స్పైస్ బోర్డ్ అప్రమత్తమైంది. రసాయన పూరితమైన ఉత్పత్తుల ఎగుమతిని నివారించేందుకు ఎగుమతిదారులకు సమగ్రమార్గదర్శకాలను విడుదల చేసింది. మార్గదర్శకాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడకాన్ని నివారించడం, కాలుష్యం కోసం పరీక్షించడం, సరఫరా గొలుసు అంతటా నివారణ చర్యలను అమలుచేయడం వంటివి ఉన్నాయి. దీనితోపాటు రవాణా, నిల్వ, గిడ్డంగి, ప్యాకేజింగ్ మెటీరియల్‌లో సరఫరాదారులు ఈ రసాయనాన్ని ఏస్థాయిలోనూ ఉపయోగించకుండా చూసుకోవాలి. సరఫరా గొలుసులోని సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల్లో ఇటిఒ, దాని మెటాబోలైట్ లేకపోవడాన్ని నిర్ధారించడానికి ఎగుమతిదారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ స్టెరిలైజేషన్ పద్ధతులను ఉపయోగించమని ప్రోత్సహించారు. ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తింపు కారణంగా హాంకాంగ్, సింగపూర్ ప్రసిద్ధ మసాలా బ్రాండ్‌లను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు వచ్చాయి. హాంకాంగ్, సింగపూర్‌లోని ఆహార భద్రత సంస్థలు ప్రముఖ మసాలా బ్రాండ్లు ఎండిహెచ్, ఎవరెస్ట్ విక్రయాలను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు జారీచేయబడ్డాయి. కార్సినోజెనిక్ కెమికల్ ఇథిలీన్ ఆక్సైడ్ ఉత్పత్తుల్లో గుర్తించడంతో ఉత్పత్తులనుస్టోర్ల నుంచి రీకాల్‌చేశారు. ఎండిహెచ్ బ్రాండ్‌కు చెందిన మద్రాస్ కర్రీ పౌడర్, సాంబార్ మసాలా మిక్స్‌డ్ మసాలాపౌడర్, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయవద్దని హాంకాంగ్‌లోని సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ వినియోగదారులకు ఇప్పటికే సూచించింది. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారత దేశపు మసాలా ఎగుమతులు మొత్తం 4.25బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఇది ప్రపంచ మసాలా ఎగుమతుల్లో 12శాతంగాఉంది. మసాలా దినుసులపై లేవనెత్తిన ప్రశ్నల మధ్య ఆర్థిక పరిశోధనా సంస్థ ఒకనివేదికలో ఈసమస్యపై తక్షణమే దృష్టిపెట్టాల నిపేర్కొంది. ముఖ్యమైనమార్కెట్లలో 700మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు వాటాలో ఉన్నాయి.



# ఓపెన్‌ఏఐతో ఆపిల్ జట్టు!

**వాషింగ్టన్, మే 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి. అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్‌నసలో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ కూడా కొత్తగా తీసుకు రానున్న ఐఓఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జిపిటి సంస్థ ఓపెన్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ యేడాది చివరికి ఆపిల్ ఆవిష్కరించనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. ఆపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఓఎస్ 18తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ ఒక కథనం వెలువడింది. గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినికి లైసెన్స్ ఇవ్వాలని ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది.



అయితే చర్చలు ఇంకా కొనసాగు తూనే ఉన్నాయి. ఒప్పందానికి దారి తీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్లను ప్రవేశ పెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరారయ్యేందుకు అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఆపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జిపిటిని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విష యం విదితమే. రానున్న రోజుల్లో ఆపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించనున్నట్లు తెలిపారు.

# అక్షయ తృతీయ అదుర్స్..

## రికార్డు స్థాయి ధరలు ఉన్నా తగ్గని పసిడి సేల్స్

**ముంబై, మే 11:** బంగారం ధరలు రికార్డుస్థాయిలో పలుకుతున్నా, అక్షయతృతీయ అమ్మకాలు మాత్రం ప్రభావితం కాలేదు. గత యేడాదితో పోలిస్తే గోల్డ్ రేటు 15-17శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు బాగానే జరిగాయని దేశీయ రిటైల్ నగల వ్యాపారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సారి అక్షయ తృతీయకు గోల్డ్ సేల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని, ముఖ్యంగా తెలంగాణ తదితర దక్షిణాది రాష్ట్రాల్లో పుత్తడి విక్రయాలు పెద్దఎత్తున నమోదైనట్లు అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా తెలిపారు. ఈ సారి తులం పసిడి రూ.71వేలు పలుకగా, గత యేడాది ఇదే సమయంలో రూ.60వేలుగానే ఉన్నది. కాగా గురువారం నుంచి చూస్తే బంగారం ధర 10 గ్రాములు రూ.800 పెరిగిందని, ఇది అమ్మకాలను 5-7 శాతం దెబ్బ తీసిందన్న అభిప్రాయాన్ని మెహ్రా వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఓవరాల్‌గా ఈ సారి సేల్స్ అంచనాలకు మించే జరిగాయని మెజారిటీ వ్యాపారులు చెబుతుండడం విశేషం. అయితే ఉత్తరాది, మిగతా రాష్ట్రాల్లో తేలికపాటి ఆభరణాలకు ఆదరణ ఉన్నదన్నారు. ఈ సారి అమ్మకాలపై ధరల ప్రభావం లేదని అన్నారు. ఇదిలా ఉండగా, శనివారం ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,850గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710కి చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. విజయవాడలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. చెన్నైలో బంగారం ధర రూ.73,860గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710గా ఉంది. ముంబైలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700లుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. ఈ నేపథ్యంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. శనివారం ఏకంగా రూ.2500 పెరిగి రూ.87,800లకు చేరుకున్నాయి. క్రితం ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.85,300లుగా ఉండగా, ఈ పెరుగుదలతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800లుగా ఉంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.91,300లుగా, ముంబైలో రూ.87,800లుగా, బెంగళూరులో రూ.87,100గా, కోల్‌కతాలో రూ.87,800లుగా, చెన్నైలో రూ.91,300లుగా ఉన్నాయి.



# ఈక్విటీ, ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..

**ముంబై, మే 11:** ఏప్రిల్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్‌ఫ్లోలు సుమారు 16శాతం పడిపోయాయి. మార్చిలో రూ.22,633.15కోట్లుగా ఉన్న ఇన్‌ఫ్లో ఏప్రిల్‌లో రూ.18,917.09 కోట్లుకు తగ్గింది. నెలవారీ సిప్ డేటా మొదటిసారిగా రూ.20వేల కోట్ల మార్కును దాటింది. మార్చిలో సిప్ పెట్టుబడులు రూ.19,271 కోట్లుగా ఉన్నాయి. స్మాల్‌క్యాప్ ఫండ్‌లు గత నెలలో రూ.94.17 కోట్ల అవుట్‌ఫ్లో తర్వాత మళ్లీ ఇన్‌ఫ్లోలు మొదలయ్యాయి. ఈక్విటీ కేటగిరీలలో, సిఎల్ఎస్ఎస్, ఫోకస్డ్ ఫండ్‌లు మినహా అన్నింటిలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. సెక్టోరల్, థీమాటిక్ ఫండ్‌లు నెలల తరబడి అత్యధిక ఇన్‌ఫ్లో లను పొందు తూనే ఉన్నాయి. ఏప్రిల్‌లో 7,917.72 కోట్లు, మార్చిలో రూ.5,166.05 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మల్టీక్యాప్ ఫండ్స్ ఇన్‌ఫ్లో చార్ట్‌లో రెండవ స్థానంలో నిలిచాయి. రూ.2,723.87 కోట్ల నిధులను పొందాయి. లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్స్ రూ.2,638.91 కోట్ల ఇన్‌ఫ్లోలను అందుకున్నాయి. ఏప్రిల్‌లో ఫోకస్డ్ ఫండ్ రూ.328.04 కోట్లు, ఇఎల్ఎస్ఎస్‌ఫండ్ల నుంచి రూ.144.04 కోట్లు ఔట్ ఫ్లో వెళ్లాయి. మార్చిలో రూ.1.98 లక్షల అవుట్‌ఫ్లో ఉన్న డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు ఏప్రిల్‌లో రూ.1.89 లక్షల ఇన్‌ఫ్లోను అందుకోగలిగాయి. డెట్ కేటగిరీలలో, మీడియం డ్యూరేషన్ ఫండ్స్, క్రెడిట్ రిస్క్, బ్యాంకింగ్ అండ్ పిఎస్‌యు ఫండ్స్ మినహా అన్ని ఫండ్ల ఇన్‌ఫ్లోలను చూశాయి. లిక్విడ్ ఫండ్స్ ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.1.02 లక్షల కోట్ల ఇన్‌ఫ్లో నమోదు చేయగా, మార్చిలో 1.57 లక్షల కోట్ల ఔట్ ఫ్లో నమోదైంది. ఏప్రిల్‌లో హైబ్రిడ్ ఫండ్ కేటగిరీల ఇన్‌ఫ్లోలు 256శాతం క్షీణించాయి. ఇది మార్చిలో రూ.19.862.94 కోట్లుగా ఉన్నాయి.




# వాణిజ్యం

# రూ.410 డివిడెండ్ ప్రకటించిన అబాట్ ఇండియా

**ముంబై, మే 11:** ప్రముఖ ఫార్మా కంపెనీ అబాట్ ఇండియా షేర్లు ఇన్వెస్టర్లను ధనవంతులను చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చి త్రైమాసికం మధ్య కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. దీనితో పాటు కంపెనీ తన వాటాదారులకు భారీ డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. కంపెనీ ఆర్థిక లాభంలో సంవత్సరానికి 24శాతం పెరుగుదలను నమోదు చేసింది. అటువంటి పరిస్థితిలో కంపెనీ నికర లాభం రూ.287 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 7శాతం పెరిగఇవ రూ.1,439 కోట్లకు చేరుకుందని అబాట్ ఇండియా తన ఫైలింగ్‌లో తెలియచేసింది. గతయేడాది ఇదే కాలంలో ఇది రూ.1,343 కోట్లుగా ఉంది. ఫార్మా కంపెనీ 4,100 శాతం బంపర్ డివిడెండ్‌ను ప్రకటించింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్లపై కంపెనీ రూ.410 మధ్యంతర డివిడెండ్ చెల్లించబోతోంది. కంపెనీ బోర్డు తుది డివిడెండ్‌ను చెల్లించాలని సిఫార్సు చేసింది. వాటాదారులకు డివిడెండ్ చెల్లించాలనే నిర్ణయాన్ని 8 ఆగస్టు 2024న జరిగే కంపెనీ సాధారణ సమావేశంలో ఆమోదించవచ్చు. కంపెనీ డివిడెండ్ రికార్డు తేదీని 19 జులై 2024గా నిర్ణయించింది. డివిడెండ్‌ను కంపెనీ ఆగస్టు 13, 2024న చెల్లిస్తుంది. అంతకుముందు మే 2023లో కంపెనీ 180 రూపాయల డివిడెండ్ ప్రకటించింది.




# బీమా కంపెనీలకు ఐఆర్‌డిఏఐ సర్క్యులర్

**న్యూఢిల్లీ, మే 11:** బీమా కంపెనీలు వాటికి నిర్దేశించిన రంగాల్లో తప్పనిసరిగా కనీసవ్యాపారం చేయాలని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. 2047నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. బీమా కంపెనీలు గ్రామీణ ప్రాంతాల్లో, సామాజిక రంగంలో, మోటారు థర్డ్ పార్టీకి సంబంధించి కనీస లక్ష్యాలు చేరుకోవాలని ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. ఈ ఆదేశాలు జీవిత బీమా సంస్థలతో పాటు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలకు వర్తిస్తాయని పేర్కొంది. ఆయా కంపెనీలు తప్పనిసరిగా వాటికి కేటాయించిన రంగాల్లో కనీస వ్యాపారాన్ని చేయాలని చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖతో సంప్రదించి గ్రామీణ సంస్థ బాధ్యతలను నెరవేర్చడానికి గతంలో బీమా కంపెనీలకు గ్రామ పంచాయతీలను కేటాయించింది. వాటి పరిధిలో బీమా లేని వారికి అవగాహన కల్పించి బీమా తీసుకునేలా చర్యలు చేపట్టాలి. సామాజిక రంగంలో, మోటార్ థర్డ్ పార్టీ బీమా చేసుకునేలా సంస్థలు బాధ్యత వహించి తమకు నిర్దేశించిన కనీస టార్గెట్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేశంలో ఐదు స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీలు, 40 సాధారణ బీమా కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14